నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
నల్లగొండ
బుధవారం సెప్టెంబర్ 18 , 2024 www.navatelangana.com

మున్సిపల్ కార్మికునికి నివాళులు

నవతెలంగాణ- చిట్యాల

మున్సిపల్ కార్యాలయంలో పారిశుద్ధ కార్మికునిగా పనిచేస్తున్న మేడి చంద్రయ్య సోమవారం సాయంత్రం అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మున్సిపల్ చైర్మెన్‌కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి మేడి చంద్రయ్య మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళు లర్పించారు. కుటుంబ సభ్యులకు రూ.పదివేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. నివాళులర్పించిన వారిలో మున్సిపల్ కమిషనర్ పి.వీరేందర్, వైస్ చైర్మెన్ కూరెళ్ళ లింగస్వామి, కౌన్సిలర్లు ,కార్యాలయ సిబ్బంది, తదితరులు ఉన్నారు.



సౌత్ జోన్ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్‌కు నిఖిల్‌కుమార్ ఎంపిక

నవతెలంగాణ-హాలియా

ఈనెల 14వ మేకల అభినయ్ స్టేడియంలో జరిగిన నల్గొండ జిల్లా స్థాయి అండర్ 16 పోటీల్లో పాల్గొని ప్రతిభ కనబరిచి .. 19 20 తేదీల్లో హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీలో జరిగే తెలంగాణ రాష్ట్ర స్థాయి సౌత్ జోన్ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్‌కు విద్యార్థి కే.నిఖిల్ కుమార్ ఎంపికయ్యారు. మంగళవారం నిఖిల్‌ను, పీఈటీ ఆవుల చంద్రశేఖర్‌ను కరస్పాండెంట్ మేడేపల్లి మోహన్ రావు, డైరెక్టర్ ఉన్నాం శ్రీనుబాబు ,ప్రిన్సిపల్ మోదాల రవీందర్ , వైస్ ప్రిన్సిపాల్ కరీం ఉపాధ్యాయులు అభినందించారు.



చరిత్రను వక్రీకరిస్తున్న కాంగ్రెస్, బీజేపీలు



వేములపల్లి

- సాయుధ పోరాటానికి కమ్యూనిస్టులే నిజమైన వారసులు
- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి

నవతెలంగాణ -వేములపల్లి

తెలంగాణ సాయుధ పోరాటాన్ని ఓట్ల కోసం కాంగ్రెస్ , బీజేపీ పార్టీలు చరిత్రను వక్రీకరిస్తున్నాయని, సాయుధ పోరాటానికి కమ్యూనిస్టులే నిజమైన వారసులని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా మంగళవారం స్థానిక సిపిఎం కార్యాలయం నుండి శెట్టి పాలెం పచ్చరిగడ్డ మొల్కపట్నం మీదుగా రావులపెంట వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. రావులపెంటలోని సాయుధ పోరాట అమరవీరుల స్థూపం వద్ద అమరవీరుల చిత్రపటాలకు పూలమాలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం సాయుధ పోరాటంలో అమరులైన పుట్ట మల్లయ్య భార్య లక్ష్మమ్మకు సీనియర్ నాయకులైన చింతకుంట్ల రాములు, గాదే పద్మ, బంగారయ్య లకు శాలువా పూలదండలతో ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా జరిగిన వారోత్సవాల ముగింపు సభలో ఆయన మాట్లాడుతూ ఆనాడు తెలంగాణ విముక్తి కోసం కమ్యూనిస్టులు వీరోచిత పోరాటం చేశారని గుర్తు చేశారు నిజాం నవాబుకు వ్యతిరేకంగా కులమతాలకతీతంగా ప్రాణాలను పణంగా పెట్టి పోరాడారని చెప్పారు ఆనాడు బీజేపీలేదని, అప్పుడు జరిగిన పోరాటం భూస్వామ్యులు నిజాం నవాబులకు వ్యతిరేకంగా పేద ప్రజలు చేసిన పోరాటమని చెప్పారు. కానీ బీజేపీనాయకులు దానిని ముస్లిం, హిందువుల పోరాటంగా చిత్రీకరించి ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు. ఆనాడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం నిజాం నవాబు పాలనలో కీలకంగా ఉన్న నాయకులకు పదవులు ఇచ్చి కమ్యూనిస్టు ఉద్యమాన్ని అణచివేసేందుకు కుట్రలు చేశారని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా నిజాం నవాబుకు మద్దతు తెలిపిందని ఇప్పుడు ప్రజా పాలన పేరిట దినోత్సవం నిర్వహించి ప్రజలను మభ్యపెడుతున్నారని విమర్శించారు.4000 మంది కమ్యూనిస్టు కార్యకర్తలు ,పేదలు ప్రాణాలు పోగొట్టుకున్నారని గుర్తు చేశారు. ఆనాటి పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకొని నేటి యువత ప్రజా సమస్యల పరిష్కారం కోసం బలమైన ఉద్యమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ బిజెపి పార్టీలు చిత్రీకరించే మోసాలను పసిగట్టి చైతన్యవంతులు కావాలని కోరారు. అమరవీరుల ఆశయాలను సాధించేందుకు కమ్యూనిస్టు కార్యకర్తలు ముందుంటారన్నారు. అంతకుముందు సీపీఐ(ఎం) జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మృతి పట్ల రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా కమిటీ సభ్యులు వీరపల్లి వెంకటేశ్వర్లు నూకల జగదీష్ చంద్ర, రవి నాయక్, డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, భవాండ్ల పాండు, రాగిరెడ్డి మంగారెడ్డి, పరశురాములు, పోలె బోయిన వరలక్ష్మి, ఆయూబ్, నాయకులు శ్రీనివాస్, దేశిరం నాయక్, సత్యనారాయణ రావు, వాడపల్లి రమేష్, మాధవ రెడ్డి, కోటి రెడ్డి, కోన్ రెడ్డి వెంకట్ రెడ్డి,కె. రమేష్, అరుణ, గోవర్ధనా, నాగిరెడ్డి, కుర్ర సైదా లక్ష్మి నారాయణపాల్గొన్నారు.



క్లాక్‌టవర్

మతోన్మాదం, కార్పొరేట్ దోపిడీకి వ్యతిరేకంగా పోరాడటమే సాయుధ పోరాట అమరవీరులకు నిజమైన నివాళి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి

క్లాక్‌టవర్ : భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరీ నుండి విముక్తి కోసం సాగిన వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట స్ఫూర్తితో ప్రజా సమస్యలపై పోరాటాలు సాగించాలని, మతోన్మాదం, కార్పొరేట్ సంస్థల కలిసి ప్రజలపై చేసిస్తున్న దాడులను ఎదుర్కోవాలని సీపీఐ(ఎం) జిల్లాకార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి పిలుపునిచ్చారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల ముగింపు బహిరంగ సభ మంగళవారం స్థానిక దొడ్డి కొమరయ్య భవనంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాడు దొరలకు, భూస్వాములకు వ్యతిరేకంగా సాగిన పోరాటాన్ని బీజేపీ ముస్లింలకు, హిందువులకు మధ్య జరిగిన ఘర్షణగా చిత్రీకరించి చరిత్రకు వక్ర భాష్యాలు చెప్తున్నదన్నారు. దీనిని తెలంగాణ ప్రజలు తిప్పి కొట్టాలని కోరారు. తెలంగాణలో కమ్యూనిస్టుల ఆధ్వర్యంలో సాగిన మహోన్నతమైన పోరాటంలో దొడ్డి కొమురయ్య, షేక్ బందగి, ఠాన్ నాయక్, షోయబుల్లాఖాన్ లాంటి ఎందరో వీరులు అశు వులుబాసారన్నారు. వీళ్లంతా కుల, మతాలతో సంబంధం లేకుండా భూస్వాముల అణిచివేతకు, దోపిడీకి, నిజాం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేశారని గుర్తు చేశారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి పిలుపునిచ్చిన వారిలో రావి నారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డితో పాటు మగ్దూం మొహియుద్దీన్, బిమిరెడ్డి నర్సింహ రెడ్డి, బొమ్మగాని ధర్మభిక్షం, మల్లు స్వరాజ్యం ఉన్న విషయాన్ని మర్చిపోకూడదన్నారు. వెట్టి చాకిరి నుండి విముక్తి కోసం, దున్నేవాడికే భూమి కావాలని పోరు చేసిన అమరుల త్యాగాలకు మతం రంగు పులిమే మతోన్మాద చర్యలను ప్రజలు ఖండించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా నాయకులు తుమ్మల వీరారెడ్డి, మహ్మద్ సలీం, పి.నర్సిరెడ్డి, గంజి మురళీధర్, మల్లం మహేశ్, దండంపల్లి సత్తయ్య, తుమ్మల పద్మ, కొండ అనురాధ, వెంకన్న, మన్నెం బిక్షం, సరోజ, నర్సింహ, సైదాచారి, అరుణ, పోలె సత్యనారాయణ, బొల్లు రవీంద్ర కుమార్, మహబూబ్ అలీ, రాములు, నగేష్ , నరేష్, మధు తదితరులు పాల్గొన్నారు.

మునుగోడు : తెలంగాణ సాయుధ రైతంగ పోరాటం లేకపోతే విలీనం గాని , సెప్టెంబర్ 17 కు ప్రత్యేకత గానీ లేవు అని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బండ శ్రీశైలం అన్నారు. మంగళవారం వీర తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా మండలంలోని పలివెల గ్రామంలో స్వతంత్ర సమరయోధుడు మాజీ ఎమ్మెల్యే కొండవీటి గుర్నాథ్ రెడ్డి , జగన్మోహన్ రెడ్డి విగ్రహానికి ఆ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు . కొండవీటి గుర్నాథ్ రెడ్డి చేసిన పోరాటాన్ని స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో అధికారం ఉన్న బీజేపీ ప్రభుత్వం సెప్టెంబర్ 17న విమోచన దినోత్సవం పేరుతో అధికారికంగా ఉత్సవాలు జరుగుతాయి . రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన దినోత్సవం పేరుతో ఉత్సవాలను నిర్వహిస్తుంటే , ప్రత్యేక తెలంగాణ



మునుగోడు

ఉద్యమం కాలంలో వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధులు సాకలి ఐలమ్మ , దొడ్డి కొమురయ్యల పేర్లు విస్తృతంగా వాడుకున్న బీఆర్ఎస్ ప్రభుత్వం , ఎంఐఎంలు ఈ ఏడాది మౌనం దాల్చడం ఏమిటి అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల సహాయ కార్యదర్శి వరుకుప్పల ముత్యాలు , మండల కమిటీ సభ్యులు యాస రాణి శ్రీను , సాగర్ల మల్లేష్ ,వేముల లింగస్వామి, గోసుకొండ రాములు , పూల శ్రీను , కల్వకుంట్ల గ్రామ కార్యదర్శి పగిళ్ల మధు , లింగస్వామి ,పి లింగస్వామి , తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్ : నాటి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి వారసులు కమ్యూనిస్టులని, భవిష్యత్తులో వారి ఆశయాలను



నకిరేకల్

సాధించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల కోరారు. మంగళవారం పట్టణంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలు సందర్భంగా కల్లు రామచంద్రారెడ్డి స్థూపాల వద్ద పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నైజాం రాచరిక పాలనలో ఉన్న తెలంగాణ ప్రాంతాన్ని నైజాం నవాబులు పరిపాలనలోని అరాచకాలను ఎదిరించి సాగిన మహత్తర పోరాటంలో 4500 మంది ప్రాణాలు అర్పించారన్నారు. 3000 గ్రామాలలో బానిసత్వం నుండి విముక్తి కల్పించి పది లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచిన చరిత్ర ఎర్రజెండాకు ఉందన్నారు. సాయుధ పోరాటంలో అమరులైన వారి ఆనవాళ్లు గ్రామాలలో ఎర్రజెండా స్థూపాలుగా మనకు దర్శనమిస్తున్నాయని పేర్కొన్నారు. వారి ఆశలను కొనసాగించాల్సిన బాధ్యత భావితరాలపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల, పట్టణ కార్యదర్శులు రాచకొండ వెంకట్ గౌడ్, వంటిపాక వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీపీ మర్రి వెంకటయ్య, సీనియర్ నాయకుడు బి. ప్రకాష్ రావు, కొప్పుల అంజయ్య, ఒంటపాక కృష్ణ, లగిశెట్టి శ్రీనివాస్, బి. ఇందిర, గింజల లక్ష్మీ, పి పరమేష్, ఏ సుధీర్, బి లక్ష్మణరావు, మర్రి బక్కయ్య, రంగారెడ్డి, జమదగ్ని, స్వరూప, విజయేందర్ పాల్గొన్నారు.

కేతపల్లి : అమరుల ఆశయాలు చిరస్మరణీయమని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల అన్నారు. మంగళవారం మండలంలోని కాసనగోడు గ్రామంలో తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలు ఆపార్టీ మండల కార్యదర్శి చింతపల్లి లూర్దు మారయ్య అధ్యక్షతన నిర్వహించారు .ఈ సందర్భంగా కాసన గోడు గ్రామానికి చెందిన తెలంగాణ సాయుధ పోరాట వీరుడు తెలంగాణ సాయుధ పోరాటంలో ప్రాణాలు అర్పించిన పసునూరు వెంకటరెడ్డి స్థూపం వద్ద పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పసునూరి వెంకట రెడ్డి తెలంగాణ సాయుధ పోరాటంలో విద్యార్థి దశలోనే 17 ఏళ్ల వయసులోనే సాయిధ పోరాట దళ సభ్యుడిగా చేరి రజాకార్ గుండాల చేతిలో అన్నారం గ్రామంలో నోముల గ్రామానికి చెందిన ముసుగు వెంకట్ రెడ్డి, కాసన గోడు. గ్రామానికి చెందిన పసునూరు వెంకటరెడ్డి ఇద్దరినీ చెట్టుకు కట్టేసి రజాకార్ పోలీసులు కాల్చివేశారన్నారు. ఈ పోరాటంతో ఎలాంటి సంబంధం లేని ఈ పోరాట సమయంలో కనీసం పుట్టనటువంటి బీజేపీ తన రాజకీయ లబ్దికోసం చరిత్రను వక్రీకరిస్తుందన్నారు. ఇలాంటి నీతిమాలిన రాజకీయ పార్టీలకు తెలంగాణ చైతన్యమైనటువంటి ప్రజలు తగిన గుణపాఠం తప్పకుండా చెప్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ చిన్న. వెంకులు, సీనియర్ నాయకులు కోట లింగయ్య ,లకపాక రాజు ,గుండ గాని భాగ్యమ్మ ,శ్రీను, చౌగోని నాగయ్య ,నీలం సైదులు ,చెరుకు సత్తయ్య ,చెరుకు రమేష్ ,జడ వెంకన్న ,వంగూరు వెంకన్న, పెరిక మల్లయ్య పాల్గొన్నారు.

త్రిపురారం : వెట్టి చాకిరి నుండి ప్రజలను విముక్తి చేసింది తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటమేనని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్. లక్ష్మీనారాయణ అన్నారు. మంగళ వారం త్రిపురారం మండలం కామా కామారెడ్డి గూడెంలో భూమి ,భుక్తి, విముక్తి కోసం సాగిన మహత్తర సాయుధ రైతాంగ పోరాటంలో అమరవీరులను స్మరిస్తూ సాయిధ పోరాట వీరుడు కామ్రేడ్ చలమారెడ్డి సతీమణి శశిరేఖమ్మను సన్మానించారు శాఖ 14వ మహాసభను జరిపారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్ లక్ష్మీనారాయణ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో అనేకమంది అమరవీరులు నేలకొరిగారు. ఆ అమరవీరుల వారసత్వాన్ని ముందుకు



త్రిపురారం

తీసుక పోవడం కోసం సీపీఐఎం కృషి చేస్తుందని చెప్పారు. ముఖ్యంగా నాటి పోరాటం హిందూ ముస్లింలకు పంచాయతీలను బీజేపీ సృష్టిస్తుందన్నారు. ఆ పోరాటం భూస్వాములకు జాగీర్దార్లకు నైజాం నవాబులకు వ్యతిరేకంగా సాగిందని ఆ పోరాటానికి రావి నారాయణరెడ్డి, బొమ్మగాని ధర్మభిక్షం, ఆరుట్ల రామచంద్రారెడ్డి, కమలాదేవి భీమిరెడ్డి నరసింహారెడ్డి మల్లు వెంకట్ నరసింహ రెడ్డి మల్లు స్వరాజ్యం లాంటి నాయకులు ఎంతోమంది నాయకత్వం వహించి తుపాకీ ఎక్కు పెట్టినా పోరాడారని అన్నారు. మునుగోడు మండలం పలివెల కొంపల్లి గ్రామాల్లో భూస్వాముల అరాచకత్వాలకు అనేక పోరాటాలు చేశారని గుర్తు చేశారు. నాటి పోరాట స్ఫూర్తితో నేడు కూడా భూమి భుక్తి విముక్తి కోసం పోరాటాలు చేయాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి దైద శ్రీను, మండల కమిటీ సభ్యులు కొప్పు వెంకన్న, గోగుల యిద్దయ్య, పల్లపు ఇద్దయ్య, రెమిడాల రాములు, కుంచం బిక్షం,రెమిడాల రామచంద్రు,పల్లపు వెంకమ్మ తదితరులు పాల్గొన్నారు.

నిడమానూరు : భూమికోసం భుక్తి కోసం తెలంగాణ విముక్తి కోసం జరిగిన వీరోచిత తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం చరిత్రను కొన్ని హిందుత్వ మతతత్వ శక్తులు వక్రీకరించి హిందూ ముస్లిం రాజులకు మధ్య జరిగిన పోరాటంగా చిత్రీకరించి వివిధ రకాల మాధ్యమాల ద్వారా ప్రచారం చేస్తూ ప్రజా సమాజాన్ని ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను వక్రీకరిస్తే సహించేది లేదని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండేటి శ్రీను,మండల కార్యదర్శి కందుకూరి కోటేష్ లు హెచ్చరించారు. మంగళవారం మండల కేంద్రం లో తెలంగాణ సాయుధ పోరాట అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకొని అమరవీరుల చిత్రపటాలకు పూలమాలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్రం పూర్వం నుండి తెలంగాణ ప్రాంతంలో దొరలు భూస్వాములు పెతందారులు జాగిర్దారులు సామాన్య ప్రజానీకాన్ని అన్ని రకాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్న సందర్భంలో భూస్వాముల పెత్తందారుల నుండి వెట్టి చాకిరికి వ్యతిరేకంగా ప్రజలను చైతన్యం చేస్తూ ప్రజల పక్షాన కమ్యూనిస్టుల నాయకత్వనా పోరాటం జరిగిందని వారన్నారు. మహోత్తరమైన పోరాట చరిత్రను హిందుత్వ మతతత్వ శక్తులు వక్రీకరిస్తున్నాయని, తెలంగాణ సమాజం అటువంటి వారికి తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కమిటీ సభ్యులు కోమండ్ల గురువయ్య ,మలికంటి చంద్రశేఖర్ కోదండ చరణ్ రాజు ,కుంచెం శేఖర్ ,వింజమూరు శివ ,తోటపల్లి బాల నారాయణ, వింజమూరి పుల్లయ్య ,తదితరులు పాల్గొన్నారు.

నల్గొండ కలెక్టరేట్ : వెట్టిచాకిరిని రద్దు చేయాలని దున్నేవాడికే భూమి దక్కాలని కోరుతూ రజాకారులు భూస్వాములకు వ్యతిరేకంగా జరిగిన పోరాటమే తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటమని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి మన్నెం బిక్షం , సీఐటీయూ మండల కన్వీనర్ భీమగాని గణేష్ అన్నారు.మంగళవారం తిప్పర్తి లో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వార్షికోత్సవ సభల సందర్భంగా ఆ పార్టీం మండల కమిటీ ఆధ్వర్యంలో సాయుధ పోరాట యోధులకు జోహార్లు



నల్గొండ కలెక్టరేట్

అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం జరిగిన మహోత్తమైనా పోరాటంలో ఆయుధాన్ని ధరించి గెరిల్లా దళములో మండలంలోని వారుకూడా పనిచేసిన నాయకులు ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు భీమగాని గణేష్, పోకల శశిధర్, రోట్టెల జానయ్య, సంకోజు శరత్, దారముల యాదయ్య, మస్తాన్, జక్కుల నాగయ్య, లింగయ్య, అంజయ్య, గురుమూర్తి, రాజు, బిక్షం, నాగరాజు, శంకర్, రవీందర్, సంపత్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

దేవరకొండ : కమ్యూనిస్టుల పోరాటాలతోనే తెలంగాణకు స్వాతంత్రం వచ్చిందని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి అన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట 76వ వారోత్సవాల సందర్భంగా మంగళవారం స్థానిక పల్లా పర్వత్ రెడ్డి భవన్ ఆ పార్టీకార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి దేప సుదర్శన్ రెడ్డి, నూనె రామస్వామి, పల్లా రంగారెడ్డి,జూలూరి వెంకట్రాములు,వలమల్ల ఆంజనేయులు,కిన్నెర యాదయ్య,నాగవరం వెంకటేశ్వర్ రావు, నీలా వెంకటయ్య, ఎండి మైనొద్దీన్, పగిల్లా బుచ్చయ్య,కాటం గోవర్ధన్,ఎండి వహాబ్, లింగంపల్లి వెంకటయ్య,జూలూరి జ్యోతిబస్, కందుకూరి, శ్రీను, తదితరులు పాల్గొన్నారు .

మిర్యాలగూడ రురల్ : ఎంసీపీఐయూ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక భీమిరెడ్డి నర్సింహారెడ్డి విగ్రహం వద్ద వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవ ముగింపు సభ పోతుగంటి కాశి అధ్యక్షతన నిర్వహించారు. ఎర్ర జెండాను కేంద్ర కమిటీ సభ్యులు, జిల్లా ఇంచార్జ్ గోనె కుమారస్వామి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కేంద్ర, రాష్ట్ర నాయకులు కుమారస్వామి, వరికుప్పల వెంకన్న, ఎస్కే.నజీర్, వస్కుల మట్టయ్యలు మాట్లాడుతూ వీర తెలంగాణ సాయుధ పోరాటానికి నాయకత్వం వహించింది భీమిరెడ్డి నర్సింహారెడ్డి, మద్దికాయల ఓంకార్, దేవులపల్లి వెంకటేశ్వర్లు అన్నారు.కార్యక్రమంలో ఎంసీపీఐయూ నాయకులు భరత్, సోమన్న, జ్యోతి, ఉగ్రయ్య మారయ్య కోటయ్య,కిరణ్, సందీప్, మురళి, హరి, ప్రశాంత్, పవన్,లింగమ్మ, ఇమ్మానుయేల్, లక్ష్మణ్, రామకృష్ణ పాల్గొన్నారు.

రూ.లక్ష ఇన్సూరెన్స్ చెక్కు అందజేత

నవతెలంగాణ- చండూరు

చండూరులో స్వల్ప కాలిక రుణం పొంది రైతు మరణించినందున కుటుంబానికి రైతు సేవా సహకార సంఘం ఆధ్వర్యంలో ఇన్సూరెన్స్ చేయించడం వల్ల వచ్చిన క్లెయిమ్ రూ.లక్ష మంగళవారం సంఘ అధ్యక్షులు, ఎన్ డీసీసీబీ డైరెక్టర్ కోడి సుష్మా అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ సొసైటీ సేవలు ప్రతి ఒక్క రైతు వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమం లో సిబ్బంది , రైతులు పాల్గొన్నారు.

రాష్ట్ర సాధన ఘనత అమరులదే

- తెలంగాణ సాయుధ పోరాటంలో నల్లగొండది ప్రత్యేక స్థానం
- దొడ్డి కొమరయ్య స్ఫూర్తితో తెలంగాణ ఉద్యమం తీవ్రమైంది
- చాకలి ఐలమ్మ, మల్లు స్వరాజ్యం ఇందులో కీలక పాత్ర పోషించారు
- మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్

తెలంగాణ రాష్ట్ర సాధన ఘనత అమరులదే నని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. తెలంగాణ చరిత్రలో సెప్టెంబర్ 17 కీలకమైన రోజని, నిజాం నిరంకుశ పాలన నుండి తెలంగాణ ప్రజలు విముక్తిని పొందిన రోజు సెప్టెంబర్ 17 అని అన్నారు. తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం ఆయన నల్గొండ జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 15 ఆగస్టు 1947 న దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ, హైదరాబాద్ సంస్థానానికి రాలేదని, అప్పటి నిజాం హైదరాబాద్ సంస్థానాన్ని స్వతంత్రంగా ఉంటుందని ప్రకటించారని, నిజాం నిరంకుశ పాలనలో భూస్వామ్య వ్యవస్థకు , జాగీర్దారి విధానం, వేట్టి చాకిరి, బలవంతంగా పన్నులు వసూలు చేయడం , రజాకారుల దాష్టికం, ఆగడాలను తెలంగాణ ప్రజలు భరించలేక నిజాం వ్యతిరేక పోరాటాన్ని ప్రారంభించారన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో నల్గొండ జిల్లా కీలక పాత్ర పోషించిందని, ముఖ్యంగా భీంరెడ్డి నరసింహారెడ్డి, బొమ్మగాని ధర్మభిక్షం, ఆరుట్ల రామచంద్రారెడ్డి, బద్దం ఎల్లారెడ్డి, జిట్టా రామచంద్రారెడ్డి, సుశీలాదేవి, సుద్దాల హనుమంతు, బొందుగుల నారాయణరెడ్డి వంటి ఎంతోమంది త్యాగధనులు తెలంగాణలో స్వతంత్ర ఉద్యమాన్ని ప్రభావితం చేశారన్నారు. దొడ్డి కొమరయ్య స్ఫూర్తితో తెలంగాణ ఉద్యమం తీవ్రమైందని, చాకలి ఐలమ్మ మల్లు స్వరాజ్యం ఇందులో కీలక పాత్ర పోషించారన్నారు. ఈ పోరాటంలో నల్గొండ జిల్లాలోని అనేక గ్రామాలు గుండ్రంపల్లి, కడవెండి ,రావులపెంట, ఎనిమిది గూడెం, ప్రాంతాలు కేంద్ర బిందువులుగా నిలిచాయని తెలిపారు. అప్పటి ప్రధానమంత్రి జవహర్లాల్ నెహ్రూ, హోంమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ హైదరాబాద్ సంస్థానాన్ని భారతదేశంలో విలీనం చేసేందుకు సైన్యాన్ని రంగంలోకి దింపి భారత యూనియన్ లో విలీనం చేశారని తెలిపారు.

300 మందికి పైగా అమరులు...

ప్రత్యేక తెలంగాణ ఉద్యమానికి నాంది పలికిందని, ఈ ఉద్యమంలో 300 మందికి పైగా అమరులయ్యారని తెలిపారు. కొండా లక్ష్మణ్ బాపూజీ, ప్రొఫెసర్ జయశంకర్, జలగం వెంగళరావు లాంటి వారు తెలంగాణ తొలిదశ ఉద్యమాన్ని ముందుండి నడిపించారన్నారు. తెలంగాణ ఐక్య కార్యచరణ సమితి నాయకత్వంలో ఉద్యోగ, ఉపాధ్యాయ, విద్యార్థి సంఘాల తీవ్ర ఉద్యమం చేశారని, నల్గొండ జిల్లాకు చెందిన కాసోజు శ్రీకాంతాచారి తో పాటు, ఎంతో మంది యువకులు ప్రాణాలు కోల్పోయారని,తాను సైతం మంత్రి పదవికి రాజీనామా చేసి 11 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేశానని తెలిపారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో అమరులకు, మహిళలకు, రైతులకు, అన్ని వర్గాల ప్రజలకు గౌరవాన్ని కల్పిస్తూ ప్రభుత్వం ముందుకెళుతున్నదని తెలిపారు.నల్గొండ జిల్లా ప్రజల కష్టాలను తీర్చేందుకు తను స్వయంగా వారానికి ఒక రోజు ప్రజా దర్బార్ నిర్వహించి వారి కష్టాలను తీర్చడం జరుగుతున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ సి.నారాయణరెడ్డి, ఎస్పీ శరత్ చంద్ర పవార్, దేవరకొండ శాసనసభ్యులు బాలు నాయక్,నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, అదనపు కలెక్టర్లు టీ .పూర్ణచంద్ర, జే శ్రీనివాస్, అదనపు ఎస్పి రాములు నాయక్, డిఆర్ఓ రాజ్యలక్ష్మి, స్పెషల్ కలెక్టర్ నటరాజ్, ఆర్డిఓ రవి, జిల్లా అధికారులు, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

విధుల్లో సిబ్బంది అలసత్వం వహిస్తే చర్యలు

- డీఎంహెచ్ఓ శ్రీనివాస్ హెచ్చరిక

నవతెలంగాణ - నిడమానూరు



విధుల్లో సిబ్బంది నిర్లక్ష్యం గా అలసత్వం వహిస్తే శాఖపరమైన చర్యలు ఉంటాయని జిల్లా వైద్యాధికారి డాక్టర్ పుట్లా శ్రీనివాస్ సిబ్బందిని హెచ్చరించారు. మంగళవారం మండల కేంద్రం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి ఆసుపత్రిని పరిశీలించారు. ఆసుపత్రి శిథిలావస్థకు చేరుకోవడం తో నూతన భవనాన్ని పరిశీలించి పనులు వేవవంతంగా చేపట్టేలా కంట్రాక్టర్ కి తెలపాలని మండల వైద్యాధికారి రఫీకి సూచించారు. అనంతరం ఆసుపత్రి సిబ్బంది తో సమావేశం ఏర్పాటు చేసి చేయడుతున్న పనులను సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు ప్రభాలకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నట్లు తెలిపారు. ఆయన వెంట డిటిసిఓ కళ్యాణ్ చక్రవర్తి డాక్టర్ గీతా వాణి శంకర్ రమేష్ మోతిలాల్ రజిని సిబ్బంది సోమయ్య ఫార్మాసిస్ట్ జలీల్ పాషా ఉన్నారు.

రోడ్డుకు ఇరువైపుల కంపచెట్ల తొలగింపు

- నవతెలంగాణ ఎఫెక్ట్

నవతెలంగాణ -పెద్దవూర



నవతెలంగాణ లో ఈ నెల 10 వ తేదీన ప్రచురితమైన 'పల్లె రోడ్ల ప్రయాణం నరక యాతన' కథనానికి ఎంపీడీఓ ఉమాదేవి స్పందించారు. మండలంలో గ్రామీణ ప్రాంతాల రోడ్ల వెంట వున్న కంప చెట్లు తొలగింపు ప్రక్రియ మొదలు పెట్టామని తెలిపారు. నవతెలంగాణ లో వచ్చిన తరువాతవరుసగా ప్రభుత్వ సెలవులు రావడం తో చెట్లు తొలగింపు పనులు కొంచెం ఆలస్యమైందని తెలిపారు. ప్రమాదకరంగా వున్న రోడ్లవెంట వున్న కంప మంగళవారం నుంచి నాయినవాని కుంట రోడ్డువెంట వున్న కంప చెట్లు తీసేస్తున్నామని తెలిపారు. మిగిలిన అన్ని గ్రామీణ ప్రాంతాలలో వున్న కంప చెట్లను కూడా తొలగిస్తున్నట్లు తెలిపారు.

కస్తూర్బాగాంధీ పాఠశాల భవన నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తిచేయాలి: ఎమ్మెల్యే

నవతెలంగాణ-తిరుమలగిరి సాగర్

కస్తూర్బాగాంధీ పాఠశాల భవన నిర్మాణం పనులను త్వరితగతిన పూర్తిచేసి , భవనాన్ని విద్యార్థులకు అందుబాటులోకి తీసుకొచ్చేవిధంగా చర్యలు తీసుకోవాలని నాగార్జున సాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి జిల్లా అధికారి(డీఈ) శైలజని కోరారు. మంగళవారం మండలకేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాన్ని ఆయన సందర్శించారు. విద్యార్థుల సమస్యలు అడిగి తెలుసుకొని ,వారితో కలిసి భోజనం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ఉన్న సమస్యలను త్వరగా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రస్తుతం నిర్వహిస్తున్న పాఠశాల భవనంలో సౌకర్యాలు సరిగా లేక విద్యార్థినులు ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా డీఈకి ఫోన్ చేసి ఎన్నిరోజులలో భవన నిర్మాణం పూర్తి చేయిస్తారని అడిగారు. దానికి వారు స్పందిస్తూ నెల రోజుల్లో పూర్తయ్యే విదంగా చర్యలు తీసుకుంటామన్నారు. అక్టోబర్ చివరికల్ల పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకొచ్చేవిదంగా చూడాలన్నారు. ఈకార్యక్రమంలో ఎంఈఓ తరిరాములు , ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఎస్ఓ కవిత,మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణా నాయక్ ,కలసాని చంద్రశేఖర్ జటావత్ లాలునాయక్, అనుముల అంజి, పగడాల సైదులు ,ఆవుల నాసర్ రెడ్డి ,జవహర్ నాయక్ , పిట్టల కృష్ణ ,అనుముల సాలయ్య , శ్రీదర్ రెడ్డి , శాగం నాగిరెడ్డి , శంకర్ నాయక్ , నాగెండ్ల బాస్కర్ రెడ్డి , షేక్ అక్రం తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2
సూర్యాపేట
బుధవారం | సెప్టెంబర్ 18, 2024 | www.navatelangana.com

'చేవెళ్ల ఎస్టీ డిక్లరేషన్ వెంటనే అమలు చేయాలి'



నవతెలంగాణ-భువనగిరి

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన "చేవెళ్ల ఎస్టీ డిక్లరేషన్' ను వెంటనే అమలు చేయాలని లంబాడీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు గుగులోతు భీమా నాయక్ డిమాండ్ చేశారు. మంగళవారం భువనగిరిలోని సుందరయ్య భవన్‌లో జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సమావేశానికి జిల్లా బాధ్యులు కేతావత్ మురళి నాయక్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథి భీమా నాయక్ మాట్లాడారు. అనంతరం లంబాడి హక్కుల పోరాట సమితి యాదాద్రి భువనగిరి జిల్లా నూతన కమిటీని సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భూక్యా శ్రీనివాస్ నాయక్ ప్రకటించారు. జిల్లా అధ్యక్షుడిగా నరసింహ నాయక్ భువనగిరి నియోజకవర్గ అధ్యక్షులుగా కేతావత్ మురళీ నాయక్ మండల అధ్యక్షులుగా పాండు నాయక్ ఉపాధ్యక్షులుగా భాష నాయక్ ప్రధాన కార్యదర్శిగా కేతావత్ హరి నాయక సహాయ కార్యదర్శిగా బిక్షపతి నాయక్ రైతు విభాగం జిల్లా అధ్యక్షులుగా నరేందర్ నాయక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గా లకావత్ సురేష్ నాయక్ జిల్లా ప్రధాన సలహాదారులుగా కేతావత్ రాజు నాయక్ ఎన్నికయ్యారు.

కాటమయ్య రక్షణ కవచం పథకం శిక్షణా కార్యక్రమం



నవతెలంగాణ-హుజూర్ నగర్

పట్టణంలోని కాటమయ్య గుడి వద్ద కాటమయ్య రక్షణ కవచం పథకం సేఫ్టీ కీట్స్ ట్రైనింగ్ సమావేశం గౌడ సొసైటీ అధ్యక్షుడు వల్లపు దాస్ కృష్ణ ఆధ్వర్యంలో జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గీత కార్మికులందరికీ వృత్తిలో ప్రమాదాలు జరగకుండా ప్రభుత్వం సేఫ్టీ కిట్లు అందించడం జరుగుతుందన్నారు తెలంగాణ ప్రభుత్వం పైలట్ ప్రాజెక్టుగా చేపట్టి కాటమయ్య రక్షణ కవచం సేఫ్టీ కిడ్స్ అందించనుందన్నారు పిసిసి అధ్యక్షుడిగా బొమ్మగాని మహేష్ గౌడ్ నియమించడం కాంగ్రెస్ పార్టీ గౌడ జాతికి ఇచ్చిన గొప్ప గౌరవం అన్నారు మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్ మాజీ మార్కెట్ ఎరగాని నాగన్న మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చే ఈ కిట్లు వృత్తిదారులకు ఎంతగానో ఉపయోగపడతాయి అన్నారు ప్రమాదాలు తగ్గుతాయి అన్నారు ఈ కార్యక్రమంలో పెద్ద గౌడ్ బెల్లంకొండ చిన్న వెంకటేశ్వర్లు బెల్లంకొండ చిరంజీవి గుణగంటి కృష్ణ బెల్లంకొండ వెంకటేశ్వర్లు కారంగుల కొండలు పుట్టా గోవింద్ ఎక్సైజ్ శాఖ ఎస్ఐలు జగన్మోహన్ రెడ్డి దివ్య సిబ్బంది నాగరాజు తదితరులు పాల్గొన్నారు

సాయుధ పోరాట వారసత్వం కమ్యూనిస్టులదే

- సాయుధ పోరాటానికి సంబంధం లేని బీజేపీ చరిత్రను వక్రీకరించడం దుర్మార్గం...
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి

నవ తెలంగాణ-సూర్యాపేట

బాంచన్ దొర నీ కాళ్ళు మొక్కుతా అన్నటువంటి మట్టి మనుషులను చైతన్యపరిచి బందూకులు పట్టించి దొరలు,భూస్వాములకు వ్యతిరేకంగా ఉద్యమాలు నిర్వహించి దోపిడీ,పీడన, వెట్టిచాకిరి నుండి విముక్తి కలిగించిన మహత్తరమైన వీర తెలంగాణ విప్లవ సాయుధ పోరాట వారసత్వం కమ్యూనిస్టుల దేనని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక జిల్లా కార్యాలయంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు చెరుకు ఏకలక్ష్మి అధ్యక్షతన జరిగిన తెలంగాణ సాయుధ పోరాట వార్షికోత్సవ ముగింపు సభలో ఆయన మాట్లాడారు. సభ ప్రారంభానికి ముందుగా పోరాటంలో అసువులు బాసిన తొలి అమరుడు దొడ్డి కొమరయ్య , అమరవీరుల స్థూపానికి పూలమాలవేసి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమి,భుక్తి,విముక్తి,వెట్టి చాకిరి నిర్మూలన కోసం కమ్యూనిస్టుల నాయకత్వంలో తెలంగాణ సాయుధ పోరాటం జరిగిందన్నారు. ఆనాటి కాలంలో దొరలు భూస్వాములు ,జాగిర్దారులు ప్రజలను పట్టిపీడించి పన్నులు వసూలు చేస్తున్న విధానాన్ని ప్రతిఘటించి పోరాటం నడిపిన చరిత్ర ఎర్రజెండాకే ఉందని అన్నారు. నైజాం నవాబు, పటేల్ సైన్యాలు కలిసి గ్రామాలలో ప్రజలను ఇబ్బందులు పెడుతుంటే ప్రజల మాన ప్రాణాలను కాపాడటం కోసం కమ్యూనిస్టులు త్యాగాలు చేశారని తెలిపారు. సాయుధ పోరాట



సూర్యాపేట

యోధులు దొడ్డి కొమరయ్య,చాకలి ఐలమ్మ, భీమిరెడ్డి నరసింహారెడ్డి,మల్లు స్వరాజ్యం లాంటి నాయకులు వీరోచితంగా భూస్వామ్య విధానాన్ని ప్రతిఘటిస్తూ గ్రామ గ్రామాన సంఘాలు పెట్టి ప్రజలను చైతన్యం చేసి వెట్టి చాకిరి నుండి విముక్తి కల్పించారని అన్నారు. అలాంటి మహత్తరమైన తెలంగాణ సాయుధ పోరాటాన్ని నేటి బీజేపీ ప్రభుత్వం వక్రీకరిస్తుందన్నారు. గ్రామ సీమల్లో ప్రజలపై జరుగుతున్న దోపిడీకి వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో అనేకమంది ముస్లిం మైనార్టీ నాయకులు పోరాటానికి నాయకత్వం వహించి వారికి బాసటగా నిలిచారని తెలిపారు. . రాజ్యాంగం మీద ప్రమాణం చేసి అధికారంలోకి వచ్చిన బీజేపీ ఆదే రాజ్యాంగాన్ని మార్చాలని కుట్రలు చేస్తుందన్నారు. బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న మతోన్మాద చర్యలకు వ్యతిరేకంగా,ప్రజా సమస్యలపై ఉద్యమాలు ఉధృతం చేయాల్సిన ఆవశ్యకత ఉందని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, కోట గోపి, జిల్లా కమిటీ సభ్యులు మేకనబోయిన శేఖర్ దండా వెంకటరెడ్డి,ఎలుగూరి గోవిందు,చిన్నపంగి నరసయ్య పులుసు సత్యం,వీరబోయిన రవి మేకనబోయిన సైదమ్మ,కొప్పుల రజిత,ఎలుగూరి జ్యోతి, ధనియాకుల శ్రీకాంత్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎం.రాంబాబు సిపిఎం మండల కార్యదర్శులు రణపంగ కృష్ణ,అవిరే అప్పయ్య,బత్తుల వెంకన్న, సాయికుమార్ నాయకులు చెరుకు సత్యం,మండడి రామిరెడ్డి,దండా శ్రీనివాస్ రెడ్డి,నాగేందర్ రెడ్డి,కోడి ఎల్లయ్య ప్రజానాట్యమండలి గాయకుడు పిండిగ గోపి తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారసులు కమ్యూనిస్టులే

తిరుమలగిరి : భూమికోసం భుక్తి కోసం విముక్తి కోసం వెట్టి చాకిరీ విముక్తి కోసం కమ్యూనిస్టు పార్టీ నాయకత్వాన భూస్వాముల జమీందారుల జాగిర్దారుల దోపిడీ దౌర్జన్యాలకు అరాచకాలకు వ్యతిరేకంగా సాగిన వీరోచిత పోరాటం అని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు పేర్కొన్నారు. సాయుధ పోరాట వారోత్సవాల లో మంగళవారం మండల కేంద్రంలో సాయిధ పోరాట అమరవీరలకు పూల మాలలు వేసి జోహార్లు అర్పించి మాట్లాడుతూ నాటి పోరాటం లో నాలుగు వేల మంది కమ్యూనిస్టులు రక్తం ధారబోసి అమరులైనారని మూడు వేల గ్రామాలను విముక్తి చేసి గ్రామ స్వరాజ్యాలను స్థాపించి 10 లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచారని



తిరుమలగిరి

తెలిపారు. అనంతరం ఈ ప్రాంత స్వాతంత్ర సమరయోధులు, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు కడారి రాజమల్లు భార్య రాజమ్మకు సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ఆమెను శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గుమ్మడవెల్లి ఉప్పలయ్య, మండల నాయకులు కడెం లింగయ్య, కడారి లింగయ్య, బందెల అబ్రహం, వనం సోమయ్య, మిట్టపల్లి లక్ష్మి, సంకేపల్లి సత్యనారాయణరెడ్డి, దూపటి రాములు, చిత్తలూరు సోమయ్య మూల సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

మోతే : తెలంగాణ సాయుధ పోరాట యోధుల వారసత్వాన్ని కొనసాగిస్తామని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు అన్నారు మంగళవారం మండల కేంద్రంలో తెలంగాణ పోరాట వారోత్సవాలు భాగంగా ఇండ్ల మల్సూరు స్మారక స్థూపం వద్ద పూలమాల లేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 17 కు నిజమైన వారసులు కమ్యూనిస్టులేనని అన్నారు నిజాం రజాకార్లు భూస్వాములకు వ్యతిరేకంగా తెలంగాణ సాయుధ పోరాట రైతంగ పోరాటం జరిగిందన్నారు .ఈ పోరాటంలో వేలాదిమంది కమ్యూనిస్టులే వీరమరణం పొందారన్నారు 3500 గ్రామాల్లో వెట్టి చాకిరి నుండి విముక్తి కల్పించడం జరిగిందన్నారు సాయుధ పోరాటానికి ఎలాంటి సంబంధం లేని బిజెపి మతం పేరిట రాజకీయాలు చేస్తూ ప్రజల మధ్య ఐక్యతను భంగం కల్పిస్తుందన్నారు సాయుధ పోరాటాన్ని హిందూ ముస్లిం మధ్య పోరాటంగా చిత్రీకరిస్తూ చరిత్రను వక్రీకరిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి ముల్కూరు గోపాల్ రెడ్డి మండల కమిటీ సభ్యులు జిఎస్ ఖాన్ పార్టీ శ్రీను కిన్నెర పోతయ్య చర్లపల్లి మల్లయ్య నాగం మల్లయ్య బానోతు లచ్చిరాం సోమగాని మల్లయ్య భానోతు వెంకన్న ఎర్రబోయిన మల్సూరు గ్రామ కార్యదర్శి దోసపాటి శ్రీను నాయకులు పంతంగి గోపాల్ టి నాగమ్మ బి శంకర్ ఇండ్ల వెంకన్న బానోతు వెంకన్న చర్లపల్లి యాదమ్మ ముల్కూరు మనమ్మ పాల్గొన్నారు.



మోతె

మునగాల: తెలంగాణ సాయుధ రైతాంగపోరాట వారోత్సవాల సందర్భంగా మంగళవారం మండల కేంద్రంలో అమరవీరుల స్మారక భవనంలో అమరజీవి కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య, మరియు ఉప్పల రామయ్య విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమం లో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు,మండల కా ర్యదర్శి చందా చంద్రయ్య, నాయ కులు దేశిరెడ్డి స్టాలిన్ రెడ్డి,ఎస్ కె సైదా,బుర్రి శ్రీ రాములు,స్వరాజ్యం ,విజయలక్ష్మి బోళ్ళ కృష్ణారెడ్డి, కి న్నెర వెంకన్న, పాల్గొన్నారు.

అలాగే.. మండలంలోని కొక్కిరేణి గ్రామంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాలను నిర్వహించారు. ఈ కార్య క్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేదరమెట్ల వెంక టేశ్వరరావు, మండల కార్యదర్శి చందా చంద్రయ్య, మండల కమి టీ సభ్యులు రేఖ లింగయ్య,శాఖ కార్యదర్శి నందిగామ సైదులు, రా వుల పెంట బ్రహ్మం, పార్టీ ప్రజాసం ఘాల నాయకులు ములకలపల్లి సైదులు, ఎస్ శంబయ్య,ఆర్ వెంక న్న, దాసరి గురవయ్య, వి సైదులు పాల్గొన్నారు.

నూతనకల్: తెలంగాణ రైతాంగా సాయుధ పోరాటయోధుడు పొన్నం శేషయ్య ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ. కృషి చేయాలని సీపీఐ(ఎం)మండల కార్యదర్శి కందాల శంకర్ రెడ్డి అన్నారు మంగళవారం మండల కేంద్రంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలలో భాగంగా కామ్రేడ్ శేషయ్య స్తూపం వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసే ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ కార్యదర్శి పొన్నం అబ్బయ్య, రైతు సంఘం నాయకులు మద్దెల రామ్మూర్తి, భూరెడ్డి అమృత రెడ్డి, ఇమ్మి రెడ్డి దయాకర్ రెడ్డి, జటంగి మల్లయ్య ,పొన్నం పద్మ బండపల్లి దశరథ ,పొన్నం చంద్రయ్య ,మల్లికార్జున్ పొన్న వెంకన్న, ఉప్పలయ్య, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు .

తుంగతుర్తి : భూమి కోసం,భక్తి కోసం,వెట్టిచాకిరి,విముక్తి కోసం సాగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి నిజమైన వారసులు కమ్యూనిస్టులేనని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ అన్నారు.తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా, మంగళవారం మండల కేంద్రంలో తెలంగాణ సాయుధ పోరాట యోధులను సన్మానించి మాట్లాడారు. అదేవిధంగా మండల పరిధిలోని అన్నారం గ్రామంలోని తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుల స్థూపం వద్ద జెండా ఎగురవేసి,నివాళులు అర్పించటం జరిగింది.ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకురాలు తాటి విజయమ్మ, నూతనకల్ మండల కార్యదర్శి శంకర్ రెడ్డి, పల్లా సుదర్శన్, ఓరుగంటి అంతయ్య, మేడే ప్రభాకర్, ఎల్లయ్య, మల్లయ్య, లింగయ్య సోమయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



మునగాలలో..

నేరేడుచర్ల : వీర తెలంగాణ సాయుధ రైతాంగ విప్లవ పోరాటంలో పాల్గొన్న వీరులకు మండలంలోని పెంచికలదిన్నె గ్రామంలో సీపీఐ(ఎం) శాఖ ఆధ్వర్యంలో ఘనంగా విప్లవ జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కొదమగుండ్ల నగేష్ మాట్లాడుతూ. తెలంగాణ సాయుధ పోరాటంలో పెంచికల దిన్నె గ్రామంలో దేవ బత్తినేనివెంకటేశ్వరరావు వాసిరెడ్డి నరసయ్య వల్లభనేని సీతారామయ్య నందమూరి నారాయణ పెండెం రాములు పాల్గొని రజాకారుల తుపాకి తూటాలకు బలి అయినానార్రు. ఈ సందర్భంగా వారి స్తూపాలకు పూలమాలలు వేసి ఘనంగా జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి సిరికొండ శ్రీను సిపిఎం మండల నాయకులు మర్రి నాగేశ్వరరావు పెంచికలదిన్నె గ్రామ కార్యదర్శి అల్లుల శ్రీధర్, బొప్పని రాణమ్మ, పాలకూరి రాములమ్మ, నందమూరి బాబూరావు, సుంకరి వెంకటేశ్వరరావు, రేబిల్లి బిక్షం, ధూపాటి శీను, నగిరి శీను, జీడిమెట్ల రవి ,కడెం సైదమ్మ కొదమగుండ్ల సైదమ్మ, మద్ది సైదులు, చంచల సత్యం తదితరులు పాల్గొన్నారు.

చింతలపాలెం: నైజాం నవాబ్ సైన్యాన్ని వ్యతిరేకంగా పోరాడిన చరిత్ర కమ్యూనిస్టులదని సీపీఐ(ఎం) జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లే వెంకటరెడ్డి అన్నారు. మండల కేంద్రంలో పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాల సందర్భంగా అమరవీల స్తూపాలకు పూలమాలవేసి నివాళులప్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు వట్టేపు సైదులు, చింతలపాలెం మండల కార్యదర్శి కందుల సుందరమలేశ్వర రెడ్డి, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు శీలం శీను, గ్రామశాఖ కార్యదర్శి జంగాల పుల్లయ్య, మండల నాయకులు వీరబాబు, శీలం వెంకన్న, షేక్ జానీమియా, షేక్ మస్తాన్, వేముల భూలక్ష్మి, యరబోలు మోహన్ రెడ్డి, యరబోలు గోవింద రెడ్డి, మద్దూరు వెంకటరెడ్డి, షేక్ మబ్బుల్, కందుల భాస్కర్ రెడ్డి, బ్రహ్మం, లాలయ్య, నరేంద్ర బాబు, సత్యనారాయణ, పుల్లారెడ్డి, అత్యధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

పెన్‌పహాడ్: తెలంగాణ సాయుధ పోరాట ఘనత కమ్యూనిస్టులదేనని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి రణపంగ కృష్ణ అన్నారు. మండలంలోని దూపహాడ్ గ్రామంలో తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా సోమవారం అమర వీరుల చిత్రపటాలకు శ్రద్ధాంజలి ఘటించిమాట్లాడారు.. అనంతరం సీపీఐ(ఎం) జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాల వేసి జోహార్లు అర్పించి, కొవ్వొత్తుల ప్రదర్శన చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) మండల కమిటీ సభ్యుడు గుంజ వెంకటేశ్వర్లు, నాయకులు చింతమల మట్టయ్య, గ్రామ శాఖ కార్యదర్శి మాతంగి వెంకన్న, గుగ్గిళ్ళ చంద్రయ్య, గుగ్గిల జనార్ధన్, పిచ్చయ్య, గుంజ ఉదయశ్రీ, మేకల సరిత, స్వరూప పాల్గొన్నారు.

పోరాటాలకు పురిటి గడ్డ ఉమ్మడి నల్గొండ జిల్లా..

- రజాకార్లను తరిమి కొట్టిన మల్లారెడ్డి గూడెం గ్రామ ప్రజలు
- బాలముల పోరాటం చరిత్రాత్మకం
- తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మెన్ నిరంజన్

నవ తెలంగాణ -సూర్యాపేట కలెక్టరేట్



పోరాటాలకు పురిటి గడ్డ ఉమ్మడి నల్గొండ జిల్లా అని రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మెన్ జి.నిరంజన్ అన్నారు. మంగళవారం ప్రజాపాలన దినోత్సవ వేడుకలలో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ అమరవీరులకు పుష్పాంజలి ఘటించి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనాన్ని స్వీకరించారు.తదుపరి జాతీయ గీతాన్ని, రాష్ట్రీయ గీతాన్ని ఆలపించారు.ఈ సందర్భంగా బి సి కమిషన్ చైర్మన్ మాట్లాడుతూ రాచరిక వ్యవస్థ నుండి ప్రజా స్వామ్య వ్యవస్థ ఆవిర్భవానికి నాంది పలికిన అమరులైన తెలంగాణ సాయుధ , రైతాంగ పోరాట యోధులకు అలాగే స్వాతంత్ర్య సమర యోధులకు జోహర్లు అని అన్నారు నేటి ఈ స్వేచ్చ, స్వాతంత్ర్యం మన సొంతం కావటానికి ఎంతో మంది ఈ గడ్డ మీద ప్రాణ త్యాగాలు చేశారన్నారు.ఆనాటి త్యాగాల ఫలితమే నేటి తెలంగాణ అభివృద్ధి కి నాంది అన్నారు.రాచరిక వ్యవస్థ కు జరిగిన పోరాటం లో మొదటి సారి అసువులు బాసిన దొడ్డి కొమరయ్య స్ఫూర్తి తో ఉద్యమం తీవ్రతరమైనది తెలిపారు.

ప్రభుత్వం ప్రకటించిన అభయహస్తం ఆరు గ్యారంటీల పథకాలను అమలు చేస్తుందన్నారు. అందులో భాగంగానే మహాలక్ష్మి పథకం అమలు చేసిందన్నారు. గృహజ్యోతితో పేదల ఇంట వెలుగులు నింపిందన్నారు.రైతన్నలకు రూ. 2 లక్షల వరకూ రుణ మాఫీ అమలు చేసిందన్నారు. సన్న వడ్లకి రూ.500 బోనస్ ప్రకటించిందన్నారు. విద్యావ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చిందన్నారు. జిల్లాలో అమ్మ ఆదర్శ పాఠశాలలు కింద 571 పాఠశాలలను గుర్తించి విద్య ప్రమాణాలను పెంచి వాటికీ కావలిసిన వసతులు సమకుర్చుట కోసం రూ. 20 కోట్ల 40 లక్షల 18 వేలు మంజూరు చేసిందన్నారు. అనంతరం స్వాతంత్ర సమరయోధులను సన్మానించారు.చివ్వెంలా జెడ్పీహెచ్ఎస్ స్కూల్ విద్యార్థులు నిర్వహించిన ఏకపాత్రాభినయాలు సందర్శకులను ఆకట్టుకున్నాయి .అంబేద్కర్ పాత్ర వేసిన బెన్ని పాల్ ఆరో తరగతి, చాకలి ఐలమ్మగా శశికళ ఆరవ తరగతి చదువుతున్న విద్యార్థులు చేసిన ఏకపాత్రాభినయం చూసి చైర్మన్ వెనుకబడిన తరగతుల కమిషన్ గోపిశెట్టి నిరంజన్ అభినందించారు.అనంతరం వివిధ శాఖలకు చెందిన స్టాల్స్ ను సందర్శించారు. ముందుగా జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ ఏర్పాటుచేసిన ఫోటో ఎగ్జిబిషన్ ముఖ్యఅతిథి ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ,జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లతా జడ్పీ సీఈఓ అప్పారావు, ఆర్డీవో వేణుమాధవ్ ,డి ఎఫ్ ఓ సతీష్ కుమార్ ,తహసీల్దార్ శ్యామ్ సుందర్ రెడ్డి ,డిటిడిఓ శంకర్, డిఇఓ అశోక్ ఎస్సీ అభివృద్ధి అధికారి లత, బిసి అభివృద్ధి అధికారి అనసూయ ,కలెక్టరేట్ ఏవో సుదర్శన్ రెడ్డి, మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసర్ జగదీశ్ రెడ్డి ,డిపిఓ కే నారాయణ రెడ్డి, డిడబ్ల్యుఓ నర్సింగరావు, డివైస్ ఓ రామచంద్రరావు సిపిఓ ఎల్ కిషన్ అధికారులు ప్రజా ప్రతినిధులు స్వాతంత్ర సమరయోధులు పాల్గొన్నారు.

దామోదర్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు

- ఎన్నికల తరువాత రాజకీయ పరిణామాలు
- ఆసక్తికరంగా మారిన వ్యాఖ్యలు
- కాంగ్రెస్, బి.ఆర్.యస్ పార్టీలలో అయోమయం

నవ తెలంగాణ-సూర్యాపేట



తెలంగాణ రాజకీయాల్లో కాంగ్రెస్ పార్టీకి చెందిన సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి దామోదర్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. 'నాకు బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి కి మధ్య అస్సలు పడదని అందరూ అనుకుంటారు, కానీ అలాంటిదేమీ లేదని అభివృద్ధి కోసం అతనితో కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉన్నా' అని ఆయన పేర్కొన్నారు.ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి.గణేశ్ నిమజ్జనోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో దామోదర్ రెడ్డి మాట్లాడుతూ తమ్ముడు జగదీశ్ రెడ్డి తో రాజకీయంగా 35 సంవత్సరాల అనుబంధం ఉందన్నారు.ఏ పార్టీలో ఉన్న రాజకీయాలు పరంగానే...కానీ జగదీష్ రెడ్డి కి దామోదర్ రెడ్డి కి అస్సలే పడదని ప్రజలు, అందరూ అనుకుంటారు....కానీ ఇద్దరం కలిసి సూర్యాపేటను అభివృద్ధి చేయాలనే ఆలోచన తప్ప మరొకటి కాదని చేసిన సంచలన వ్యాఖ్యలు ఇప్పుడు రాష్ట్ర రాజకీయ వర్గాల్లో వేడి చర్చలకు దారి తీస్తున్నాయి.

ఎన్నికల తరువాత రాజకీయ పరిణామాలు....

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల మధ్య తీవ్ర పోరాటం సాగింది. ప్రస్తావించాల్సిన విషయం ఏమిటంటే, ఇరు పార్టీల నాయకులు ఎన్నికల ప్రచారంలో ఒకరిపై ఒకరు తీవ్ర విమర్శలు చేసుకున్నారు. జగదీశ్ రెడ్డి దామోదర్ రెడ్డి పై విమర్శలు చేస్తూ కాంగ్రెస్ గెలిస్తే మళ్ళీ రౌడీ ల రాజ్యం వస్తుందని చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారాన్ని రేపిన విషయం తెల్సిందే. అనంతరం జరిగిన ఎంపీ ఎన్నికల తర్వాత దామోదర్ రెడ్డి మాట్లాడుతూ జగదీష్ రెడ్డి చేసిన అవినీతి అభివృద్ధి పై విచారణ జరిపిస్తామని...అదేవిధంగా జగదీష్ రెడ్డి తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి తిరిగి తనపై పోటీ చేయాలని దామన్న సవాల్ విసిరిన విషయం తెల్సిందే.వీరిద్దరి మధ్య నెలకొన్న ఆరోపణలు హాట్ టాపిక్ గా మారి ఇరు పార్టీల మధ్య రాజకీయ వైరుధ్యాలు మరింతగా పెరిగాయి.ఈ నేపథ్యంలో దామోదర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు మరింత ఆసక్తికరంగా మారాయి. ఎందుకంటే ఈ రెండు పార్టీలు ఎన్నికల సమయంలో పరస్పర విమర్శలు చేసుకున్నాయి. కానీ, ఇప్పుడు అభివృద్ధి ప్రధాన లక్ష్యంగా ఉంచుకుంటూ కలిసి పని చేయాలని దామోదర్ రెడ్డి స్వయంగా వెల్లడించడం రాజకీయ వర్గాల్లో సంచలనంగా మారింది.దామోదర్ రెడ్డి తాజాగా చేసిన ఈ వ్యాఖ్యలు అనేక రాజకీయ విశ్లేషకులకు ఆశ్చర్యం కలిగించాయి. ఎన్నికల సమయంలో ప్రత్యర్థి నేతలతో విభేదించినప్పటికీ, అభివృద్ధి లక్ష్యంగా జగదీష్ రెడ్డి తో కలిసి పనిచేయడం కోసం సైద్ధాంతిక భేదాలను పక్కన పెట్టడం, దామోదర్ రెడ్డి రాజకీయ సౌమ్యతకు, ప్రజాసేవా తత్వానికి ప్రతీకగా చెప్పవచ్చు.

కాంగ్రెస్, బి.ఆర్.యస్ పార్టీలలో అయోమయం..

దామోదర్ రెడ్డి చేసిన సంచలన వ్యాఖ్యలు కొత్త చర్చలకు దారి తీస్తున్నాయి. రెండు ప్రధాన రాజకీయ పార్టీల్లో అయోమయం ఏర్పడింది. కానీ ఆయన చేసిన ఈ కొత్త వ్యాఖ్యలు సడెన్ టర్న్ గా భావించవచ్చు. అదేవిధంగా కాంగ్రెస్ శ్రేణుల్లో కొన్ని ప్రశ్నలు లేవనెత్తాయి. ఒకవైపు కాంగ్రెస్ కార్యకర్తలు, నేతలు రానున్న సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ, కౌన్సిలర్ ఎన్నికల కోసం బి.ఆర్.యస్ ను టార్గెట్ చేస్తూ రాజకీయాలు చేస్తున్న సమయంలో, ఈ వ్యాఖ్యలు పార్టీ మార్గదర్శకతకు విరుద్ధంగా ఉన్నాయా? అనే అనుమానాలు వ్యాపించాయి. మరొకవైపు బి.ఆర్.యస్ లో కూడా ఈ వ్యాఖ్యలు ఆశ్చర్యాన్ని కలిగించాయి. కొంతమంది నేతలు, ఈ వ్యాఖ్యలు ఒక రాజకీయ వ్యూహం కింద ఉన్నాయనే అభిప్రాయంతో ఉన్నారు. కాంగ్రెస్, బి.ఆర్.యస్ మధ్య ప్రత్యక్షంగా ఎన్నికలలో జరిగిన పోరాటం తరువాత ఇలాంటి మాటలు అందరినీ ఆశ్చర్యపరుస్తున్నాయి. కానీ, అభివృద్ధి ప్రాజెక్టుల పట్ల భాగస్వామ్యంతో ముందుకు వెళ్లడం నిజంగా ప్రజాసేవకు సహకరిస్తుందని కొంతమంది భావిస్తున్నారు.

రాజకీయ పరిశీలకుల అభిప్రాయం..

రాజకీయ విశ్లేషకులు ఈ పరిణామాలను రెండు విధాలుగా చూస్తున్నారు. ఒకవైపు, ప్రత్యర్థి పార్టీ నేతల మధ్య అభివృద్ధి కోసం అనుసంధానం ప్రజలకి మంచి సంకేతం అవుతుంది. వేరే వైపు, ఇది రాజకీయ ప్రయోజనాల కోసం మైల్డ్ సానుకూలతగా కూడా భావించవచ్చు.


పలువురుని పరామర్శించిన దైద రవీందర్

నవతెలంగాణ-రామన్నపేట

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ మంగళవారం మండలంలోని దుబ్బాక గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మాజీ సర్పంచ్ ఉండాల నరసింహ గౌడ్ తల్లి అనారోగ్యానికి గురయ్యారు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్త గట్టు రాములు పక్షపాతానికి గురి కావడంతో వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు గుండాల సతీష్, కాంగ్రెస్ పార్టీ మాజీ సర్పంచ్ గట్టు యాదయ్య, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బత్తుల రమేష్, కోయగూర శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ నాయకులు గట్టు నరేందర్, బాలు, క్రాంతి, మత్స్యగిరి, సాయి కృష్ణ, రాహుల్, వినయ్, మహేష్, సాయి, నరేష్, క్రాంతి, పరశురాం, అక్షిత్ రావు, ప్రసాద్, మహేష్, సాయి తదితరులు పాల్గొన్నారు.

మాంటిసోరి హైస్కూల్లో స్వపరిపాలన దినోత్సవం

నవతెలంగాణ-రాజాపేట



మండల కేంద్రంలోని మాంటిసోరి హై స్కూల్ ఇంగ్లీష్ మీడియం లో మంగళవారం విద్యార్థులు ఉపాధ్యాయులుగా, వివిధ ఎ గా దా ల లో వ్య వ హ రి స్తూ స్వపరిపాలన దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. పాఠశాల కరస్పాండెంట్ దశరథ గౌడ్, కౌసల్యాలు అందుకు ఏర్పాట్లు చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లలితాదేవి పర్యవేక్షణలో కార్యక్రమం జరిగింది. ఉపాధ్యాయులు సిద్దులు, నగేష్, బిబిన్, రాజేశ్వరి, రంజన, విజయలక్ష్మిలు పర్యవేక్షణ నిర్వహించి మాట్లాడారు. విద్యాశాఖ మంత్రిగా ఉప్పల మనస్విని, కలెక్టర్ గా జి. దుర్గా ప్రణీత్, డిప్యూటీ కలెక్టర్గా ఎన్. యశ్వంత్, డీఈవోగా ఈ. తేజ, ఎంఈఓ గా ఎండీ. జాహిద్, తాసిల్దారుగా సిహెచ్. జెస్సి, వైస్ ప్రిన్సిపాల్ గా సిహెచ్ ఊర్మిల , పాఠశాల కరస్పాండెంట్ గా చలివేదుల శ్రీహర్ష లు చక్కగా వ్యవహరించారు.

ఘనంగా ప్రజా పాలన దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ- తుంగతుర్తి



తుంగతుర్తి

ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో మంగళవారం అన్ని ప్రభుత్వ కార్యాలయాలతో పాటు పలు ప్రైవేట్ కార్యాలయాల్లో జాతీయ జెండా ఆవిష్కరణలు ఘనంగా నిర్వహించారు.తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ దయానందం,ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో శేషు కుమార్,స్థానిక పోలీస్ స్టేషన్లో సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీను నాయక్,రైతు సేవ సహకార సొసైటీ కార్యాలయంలో సింగిల్విండో చైర్మన్ గుడిపాటి సైదులు, పంచాయతీ రాజ్ కార్యాలయంలో డి ఈ లింగయ్య నాయక్,విద్యాశాఖ కార్యాలయంలో ఎంఈఓ బోయిని లింగయ్య,వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏవో బాలకృష్ణ,ఉపాధి హామీ కార్యాలయంలో ఏపీవో కృష్ణ, మహిళా సమాఖ్య కార్యాలయంలో ఏపీఎం నరసయ్య వెటర్నరీ కార్యాలయంలో డాక్టర్ రవి ప్రసాద్ గౌడ్, ఏరియా ఆసుపత్రిలో సూపర్డెంట్ నిర్మల్ కుమార్, ఎక్సైజ్ కార్యాలయంలో సీఐ రజిత ఎస్ టి ఓ కార్యాలయంలో ఎస్టిఓ విద్యాసాగర్, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇన్చార్జి ప్రిన్సిపాల్ దయాకర్, ప్రభుత్వ బాలుర బాలికల పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ప్రవీణ్ కుమార్,కవిత గ్రామపంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్,ప్రభుత్వ గిరిజన,సాంఘిక సంక్షేమ, మైనారిటీ,టీఎస్ రెసిడెన్షియల్ పాఠశాలలో ప్రిన్సిపాల్ లు జెండా ఆవిష్కరించారు.

నూతనకల్: తెలంగాణ విమోచన దినం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన దినోత్సవ వేడుకలను మంగళవారం మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ప్రభుత్వ కార్యాలయ ఆవరణంలో ఘనంగా నిర్వహించారు. ఎప్పుడు ఈ సందర్భంగా మండల కేంద్రంలో తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ శ్రీనివాసరావు ఎంపీడీవో కార్యాలయం ఎంపీడీవో సునీత పోలీస్ స్టేషన్లో ఎస్సై మహేంద్రనాథ్ పశు వైద్యశాలలో డాక్టర్ రవి మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో విద్యాశాఖ అధికారి రాములు నాయక్ తోపాటుఅన్ని ప్రభుత్వ, ప్రవేట్ కార్యాలయంలో సంబంధిత అధికారులు జాతీయ జెండా నావిష్కరించారు ఈ కార్యక్రమంలో తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి రెవిన్యూ సిబ్బంది పంచాయతీ సిబ్బంది ఎన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నేరేడుచర్ల : తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం నేరేడు చర్ల మండల పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్ఐ రవీందర్ ప్రజా పరిషత్ కార్యాలయంలో స్పెషల్ ఆఫీసర్ డి. రాజేశ్వర్ తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సురిగి సైదులు,మున్సిపల్ కార్యాలయం లోచైర్మెన్ బచ్చలకూరి. ప్రకాష్, అగ్రికల్చర్ ఆఫీస్ లొ ఏవో జావేద్ , మార్కెట్ కార్యాలయంలో చైర్మెన్ బెల్లంకొండ.విజయ లక్ష్మి తదితరులు జాతీయ పతాకాన్ని ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ వైస్ చైర్ పర్సన్ అలక సరిత కాంగ్రెస్ మండల అధ్యక్షులు కొనతం. చిన్న వెంకటరెడ్డి కౌన్సిలర్లు రణపంగ. నాగయ్య, ఎస్కె బాషా, వేమూరి నాగవేణి ,బెల్లంకొండ వెంకటేశ్వర్లు, కట్ట రామారావు, మాజీ సర్పంచ్ కొణతం సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి : ప్రజా పాలన దినోత్సవం వేడుకలను మంగళవారం మండల కేంద్రంలోపలు ప్రభుత్వ కార్యాలయంలో పాఠశాలలో జెండా ఆవిష్కరణతో ఘనంగా నిర్వహించారు. తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ జె శ్రీనివాసులు , ఎంపీడీఓ పవన్ కుమార్, పోలీస్ స్టేషన్లో సిఐ రఘువీర్ రెడ్డి, వ్యవసాయ కార్యాలయంలో ఏవో పి గణేష్, విద్యుత్ కార్యాలయంలో ఏఇ శ్రీకాంత్ ప్రాథమిక వైద్యశాలలో డాక్టర్ మణిదీప్ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

చివ్వెంల : ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా మండలంలోని తహసీల్దార్, ఎంపీడీఓ, వివిధ కార్యాలయాలల్లో, ప్రభుత్వ పాఠశాలల్లో అధికారులు జెండా ఆవిష్కరణ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ కృష్ణయ్య, ఎంపీడీఓ సంతోష్ కుమార్, కో ఆపరేటివ్ బ్యాంకు సీఈఓ వాసు, ప్రధానోపాధ్యాయులు, అధికారులు పాల్గొన్నారు.

చార్లెట్స్ ఫౌండేషన్ సేవలు అభినందనీయం

- అడిషనల్ ఎస్పీ నాగేశ్వర్ రావు

నవ తెలంగాణ-సూర్యాపేట



చార్లెట్స్ ఫౌండేషన్ ద్వారా అందిస్తున్న సేవలు అభినందనీయమని జిల్లా అడిషనల్ ఎస్పీ నాగేశ్వర్ రావు అన్నారు. ఖమ్మం జిల్లా వరద బాధితులకు నిత్యావసర సరుకులు,దుస్తులు పంపిణీ చేయడానికి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక శాంతి నగర్ లోని యస్పీ ఆఫీస్ వద్ద జరిగిన కార్యక్రమంలో పంపిణీ చేయడానికి వెళ్తున్న వాహనాన్ని జెండా ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. చార్లెట్స్ ఫౌండేషన్ ద్వారా అనాథ పిల్లల ఆశ్రమాన్ని నడుపుతూ, కరోనా లాంటి విపత్తు పరిస్థితుల్లో ఎన్నో కుటుంబాలకు చేయూత అందించారని పేర్కొన్నారు.నేడు ఖమ్మం బాధితుల 100 కుటుంబాలకు చేయూతను అందిస్తున్న ఫౌండేషన్ నిర్వాహకులు జాటోత్ రాజు కు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో చివ్వెంల సబ్ ఇన్స్పెక్టర్ వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాధమ్మ కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ



నవతెలంగాణ-రాజాపేట

మండల కేంద్రానికి చెందిన మాజీ ఉప సర్పంచ్ రాజేశ్వర్ గుప్తా, బెజుగం శ్రీనివాసులు, బెజుగం నాగభూషణంల మాతృమూర్తి రాధమ్మ దశదినకర్మకు మంగళవారం ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య హాజరై కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం రాధమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం రాజపేట మండలం బేగంపేట కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడి కాసుల భాను తాత సీనియర్ కాంగ్రెస్ నాయకుడు విరమల్ల దశదినకర్మలో పాల్గొని కుటుంబ సభ్యులను పరామర్శించారు.

ఓటర్ జాబితాలో తప్పుల్లేకుండా చూడాలి

- జిల్లా కలెక్టర్ హనుమంతు కే జెండగే



నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

ఓటరు జాబితాలో ఎలాంటి తప్పులు లేకుండా పారదర్శకంగా రూపొందించాలని జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జెండగే సూచించారు. మంగళవారం ఆయన భువనగిరి మండలం అనాజీపురంలో జరుగుతున్న ఇంటింటి ఓటరు జాబితా నమోదు కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఓటరు జాబితాలో ఎలాంటి తప్పులు లేకుండా క్షేత్రస్థాయిలో పరిశీలించి సవరించాలని, ఫామ్ 6 ద్వారా కొత్త ఓటర్ల నమోదు చేయాలని, కుటుంబ సభ్యులంతా ఒకే పోలింగ్ కేంద్రంలో నమోదు అయ్యేలా చూడాలని ఆయన బూత్ లెవల్ అధికారులకు సూచించారు. కలెక్టర్ వెంట తహశీలుదారు ఎస్ అంజిరెడ్డి, గ్రామ పంచాయితీ సెక్రటరీ, బూత్ లెవల్ అధికారులు ఉన్నారు.

భేదాల్లేని మహా ఉద్యమం.. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం



భువనగిరి కలెక్టరేట్..

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండీ.జహంగీర్
- జిల్లా వ్యాప్తంగా తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాలు

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

కుల, మత, ప్రాంతీయ భేదాల ప్రసక్తి లేని మహా ఉద్యమమే నాటి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట మని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండీ.జంహగీర్ అన్నారు. మంగళవారం సీపీఐ(ఎం) యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాలను జిల్లావ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. భువనగిరి మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామం నాటి తెలంగాణ సాయుధ పోరాట యోధుడు రావి నారాయణరెడ్డి స్థూపానికి పూలమాలలువేసి నివాళులు అర్పించారు. అనంతరం సీపీఐ(ఎం) భువనగిరి మండల కార్యదర్శి దయ్యాల నర్సింహ్మా అధ్యక్షత నిర్వహించిన కార్యక్రమంలో వారు మాట్లాడారు. ఆనాడు భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం బక్క జిక్కిన పేదతో బంధూకులు పట్టించి దొరలకు, జాగిర్దారులకు, రజాకార్లకు వ్యతిరేకంగా అన్ని వర్గాలకు సంబంధించిన ప్రజలు కులాలకు, మతాలకు అతీతంగా పెద్ద ఎత్తున పోరాటం సాగిందని ఆ పోరాటంలో అనేకమంది నేలకు ఒరిగగారని అన్నారు. ఆ పోరాట ఫలితంగానే ప్రజలు వెట్టి చాకిరి నుంచి విముక్తి పొందారని, దున్నేవాడికి భూమి సాధించి పెట్టారని అన్నారు. ఆరోజు అన్నదమ్ములు లెక్క అందరూ ఏకమై పోరాటం చేస్తే నేడు బీజేపీ, ఆర్ఎస్ఎస్ ఆనాటి చరిత్రను మతం పేరుతో, కులం పేరుతో మరుగున పడేయాలని చూస్తున్నదని దీనిని ప్రజలందరూ తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ప్రజలందరూ నాటి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట అమరవీరుల స్ఫూర్తితో మరిన్ని పోరాటాలకు సిద్ధం కావాలని జహంగీర్ పిలుపునిచ్చారు. సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ మాట్లాడుతూ మట్టి మనుషులను తల ఎత్తి నిలబెట్టింది నాటి తెలంగాణ సాయిధ పోరాటమని అన్నారు. వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధులు మన తెలంగాణ మాగాణాల్లో విరబూసిన ఎర్రటి మందారాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు, దాసరి పాండు మండల కార్యదర్శి దయ్యాల నర్సింహ్మా, జిల్లా కమిటి సభ్యులు గడ్డం వెంకటేష్, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడ్య రాజు, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి వర్గ సభ్యులు ఏదునూరి మల్లేశం, మండల కమిటి సభ్యులు అబ్దుల్లాపురం వెంకటేష్, కొండపురం యాదగిరి,సురుపంగ ప్రకాష్, మండల నాయకులు దేషపాక రవి, యండి జహంగీర్, మహేందర్, ఎస్.కె షరీఫ్, పి జహంగీర్, వెంకటస్వామి, సింగిరెడ్డి భూపాల్ రెడ్డి, మామిడి లచ్చిరెడ్డి, భీమబోయిన ముత్యం ప్రకాష్, గంగాదరీ బాలయ్య లు పాల్గొన్నారు.

ఆలేరుటౌన్ : బాంచను ధోర నీకాల్ మొక్త అన్న మట్టి మనుషులచే బంధుకులు పాటించిన చరిత్ర తెలంగాణ సాయుధ పోరాటం దని, భూమి, బుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తికై పోరాడింది కమ్యూనిస్టులేనని సీపీఐ(ఎం) యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ అన్నారు. వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో అమరులైన అమర వీరులకు, ఆలేరు పట్టణం రైల్వే గేట్, మండలంలోని గుండ్లగూడెం గ్రామం, పటేల్ గూడెం, శ్రీనివాస్ పురం గ్రామాలలో తెలంగాణ రైతాంగ పోరాట అమరవీరులకు నివాళు లర్పించిమాట్లాడారు. వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో ఆలేరు ప్రాంతం కీలక భూమిక పోషించిందన్నారు. ఈ సందర్భంగా పటేల్ గూడెం ,శ్రీనివాసపురం గ్రామాలకు చెందిన వీర తెలంగాణ సాయుధ పోరాట వీరు లైన కామ్రేడ్ ఏసీరెడ్డి నరసింహారెడ్డి ,బొమ్మ కంటి లక్ష్మీ నరసయ్య, గ్యార బాలయ్య ఎంటిక రాములు కొండం నర్సిరెడ్డి, గ్యార సిద్దయ్య, దూసరి సత్తయ్య వాళ్ళ స్థూపాలకు పూలమాల వేసి, పుష్పాంజలి ఘటించారు. రాష్ట్ర కమిటీ సభ్యురాలు భట్టు పల్లి అనురాధ, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మంగ నర్సింహులు, మాటురి బాలరాజు, దాసరి పాండు, జిల్లాకమిటీ సభ్యులు, ఇక్బాలు, మండల కార్యదర్శి దూపటి వెంకటేష్ సూదగాని సత్య రాజయ్య, గడ్డం వెంకటేష్, జూకంటి పౌల్ అమరవీరుల సభను ఉద్దేశించి మాట్లాడారు. సమావేశానికి మండల కార్యదర్శి ధూపటి వెంకటేష్ అధ్యక్షత వహించారు. ఆలేరు పట్టణం నుండి గుండ్ల గూడెం వరకు సిపిఐఎం పట్టణ, మండల కమిటీ సభ్యులు మోటార్ సైకిల్ పై ర్యాలీగా తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్, మాజీ సింగిల్ విండో చైర్మన్ చంద్ర శేఖర్, సుధ గాని సత్య రాజయ్య, నల్ల మాస తులసయ్య, పిక్కగణేష్ మండల సీఐటీయూ కన్వీనర్ మోరిగాడి రమేష్, మిట్ట శంకరయ్య, చౌడబోయిన యాదగిరి, వడ్డేమాన్ బాలరాజు, నర్సయ్య, గణగని మల్లేష్, బోమ్మ కంటి లక్ష్మీనారాయణ, పారుపల్లి సత్తయ్య సుధాకర్, మహేందర్, శ్రీరాములు, చెన్న రాజేష్, వడ్డేమాన్ విప్లవ్ కుమార్, భువనగిరి గణేష్, మొరిగాడి అశోక్, అంజయ్య, ఉపేంద్ర, మల్లమ్మ, పోచమ్మ, లక్ష్మి, ఎల్లమ్మ, ఉప్పలమ్మ ,బండ



ఆలేరు టౌన్..

శ్రీనివాస్, ఎల్లయ్య, మల్లయ్య,యాదగిరి, రమేష్, మల్లమ్మ పాల్గొన్నారు.

వలిగొండ రూరల్: కమ్యూనిస్టుల ఆధ్వర్యంలో జరిగిన వీరోచిత సాయుధ రైతాంగ పోరాటాన్ని వక్రీకరిస్తే సహించేది లేదని, బీజేపీ మతోన్మాద విధానాలను మానుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ అన్నారు. మంగళవారం సాయుధ పోరాట వారోత్సవాల ముగింపు సందర్భంగా పులిగిల్ల, సుంకిషాల, పహిల్వాన్ పురం, రెడ్ల రేపాక గ్రామాల్లో నాటి పోరాట అమరుల స్థూపాల వద్ద పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం జరిగిన సభల్లో ఆయన మాట్లాడారు. నాడు తెలంగాణ ప్రాంతంలో భూమి, భుక్తి, విముక్తి కోసం,దొరల దోపిడీ దారుల నుండి స్వేచ్ఛ, సమానత్వం కోసం జరిగిన మహోన్నత చరిత్రతో ఎలాంటి సంబంధం లేని బిజెపి నాటి చరిత్రను వక్రీకరిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు బట్టుపల్లి అనురాధ, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు,దాసరి పాండు, జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య, మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్, పిఎన్ఎం జిల్లా కార్యదర్శి ఈర్ల పల్లి ముత్యాలు,ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడ్య రాజు, సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు కొమ్మిడి లక్ష్మారెడ్డి,మండల కార్యదర్శి వర్గ సభ్యులు తుర్కపల్లి సురేందర్, చీర్క శ్రీశైలం రెడ్డి,మండల కమిటీ సభ్యులు వాకిటి వెంకట్ రెడ్డి,కందాడి సత్తిరెడ్డి, కొండే కృష్ణయ్య, నాయకులు మంగ బాలయ్య,రేపాక ముత్యాలు,రాదరపు మల్లేషం, కొమ్ము స్వామి, చేగురి నగేష్, ఎండి.ఖజా, బంధారపు దనుంజయ్య,పోలేపల్లి ఉప్పలయ్య,వడ్డేమని వెంకటయ్య, వేముల అమరెందర్, మారబోయిన ముత్యాలు, ఈర్ల రమేష్, వడ్డేమాని రవి, సందేల సాయిలు, కందుల శంకరయ్య, లింగస్వామి, గాడిపల్లి వెంకయ్య, మల్లయ్య పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట రూరల్: నైజాం నిరంకుశ పాలకులైన జాగిర్దారులు భూస్వాములు పటేల్ పట్వార్లను వారి తాబే దారులను గ్రామాల నుండి పట్టణాలకు తరిమికొట్టిన మహత్తర పోరాటం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటమని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ అన్నారు. మంగళవారం, యాదగిరిగుట్ట మండలం కాచారంలో తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ



వలిగొండ రూరల్

పోరాట యోధుడు దుంపల మల్లారెడ్డి స్థూపానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మంగ నర్సింహులు అధ్యక్షత వహించిన కార్యక్రమంలో వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు బట్టుపల్లి అనురాధ, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజ్ గౌడ్, దాసరి పాండు, జిల్లా కమిటీ సభ్యులు బబ్బూరి పోశెట్టి, గడ్డం వెంకటేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లౌడియా రాజు, సిపిఎం మండల వంటేరు పెంటారెడ్డి, కచారం సిపిఎం గ్రామ కార్యదర్శి నేలపట్ల శంకరు, గౌరాయపల్లి సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి ఇంజ లింగం నాయకులు పబ్బోజు రాధమ్మ తదితరులు పాల్గొన్నారు.

రాజపేట: నైజాం నిరంకుశ పాలకులైన జాగిర్దారులు, భూస్వాములు, పటేల్ ,పట్వార్లను వారి తాబే దారులను గ్రామాల నుండి పట్టణాలకు తరిమికొట్టిన మహత్తర పోరాటం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం మని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి. జహంగీర్ అన్నారు మంగళవారం రాజాపేట మండలం రేణికుంట లో తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ పోరాట యోధుడు చింతలపూరి రామిరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మంగ నర్సింహులు అధ్యక్షతని నిర్వహించిన సభలో వారు మాట్లాడారు. తెలంగాణ సాయుధ పోరాటంలో నాలుగు వేల మందిని పట్టన పెట్టుకున్న చరిత్ర నైజాం సర్కార్‌ది అని తెలిపారు. భారతదేశ చరిత్రలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం సువర్ణ అక్షరాలతో లిఖించబడిందని



యాదగిరిగుట్ట రూరల్..

అన్నారు. ఈ కార్యక్రమంలో రేణిగుంట మాజీ సర్పంచ్ బూర్గు భాగ్యమ్మ, సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు బట్టుపల్లి అనురాధ, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజ్ గౌడ్ దాసరి పాండు, జిల్లా కమిటీ సభ్యులు బబ్బూరి పోశెట్టి, గడ్డం వెంకటేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లౌడియా రాజు, సిపిఎం మండల నాయకులు రామచంద్రం, పబ్బోజు రాధమ్మ పాల్గొన్నారు.

చౌటుప్పల్: భూమి, భుక్తి, వెట్టిచాకిరి విముక్తికై పోరాడింది కమ్యూనిస్టులేనని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఎమ్.డి.పాషా అన్నారు. వీరతెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో అమరులైన వీరులను స్మరించుకుంటూ సాయుధ రైతాంగ పోరాట ముగింపు వారోత్సవాలను మంగళవారం పట్టణకేంద్రంలోని కందాల రంగారెడ్డి స్మారక భవనంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బాంఛన్ దొరా నీ కాల్మొక్త అన్న మట్టి మనుషులతో బంధూకులు పట్టించిన ఘనత తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానిదన్నారు. వేలాది ఎకరాల భూములను పంచి జాగీర్దార్లు, భూస్వాములు, జమీందార్ల దోపిడీని అరికట్టిన చరిత్ర కమ్యూనిస్టులదన్నారు. వారి పోరాట స్ఫూర్తిని యువత పునికిపుచ్చుకొని రూపాంతరం చెందిన దోపిడీకి వ్యతిరేకంగా ఆందోళనలు, పోరాటాలు నిర్వహించాల్సిన అవసరముందన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో సుమారు నాలుగువేల మందిని పొట్టనపెట్టుకున్న చరిత్ర నైజాం సర్కారుదన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం హిందు, ముస్లిమ్‌ల పోరాటంగా వక్రీకరిస్తున్నారని, దీనిని కమ్యూనిస్టు కార్యకర్తలు తిప్పికొట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బూర్గు కృష్ణారెడ్డి, బండారు నర్సింహా, నాయకులు ఆకుల ధర్మయ్య, బత్తుల దాసు, ఎమ్‌డి.ఖయ్యుమ్ పాషా, ఆదిమూలం నందీశ్వర్, బత్తుల లక్ష్మయ్య, బోయ యాదయ్య, సప్పిడి శ్రీనివాస్‌రెడ్డి, కొంతం శ్రీనివాస్‌రెడ్డి, అంజిరెడ్డి, ప్రకాశ్ పాల్గొన్నారు.

భువనగిరి అర్బన్: నిజాం దొరల, భూస్వాముల పెత్తందారుల బానిసత్వాన్ని ఎదిరించి ప్రజారాజ్యాన్ని నిలిపిన పోరాటమే తెలంగాణ సాయుధ పోరాటమని సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు గద్దె నరసింహ పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ అన్నారు. మంగళవారం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా పట్టణ కేంద్రంలోని జెడ్పి కార్యాలయంలో ఉన్న అమరవీరుల స్మారక స్థూపానికి పూలమాల వేసి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశానికి స్వతంత్రం వచ్చిన హైదరాబాద్ మాత్రం నిజం పాలనలో ఉండి ప్రజలను అనేక ఇబ్బందుల గురి చేశారని అన్నారు. దొరలు ,పెత్తందారులు ,దేశ్ ముకులు గ్రామాల్లో ఉన్న ప్రజలను చిత్రహింసలు గురి చేస్తూ పాలన కొనసాగించారని అన్నారు. ఈ పాలన చూసిన ప్రజలు తిరుగుబాటు చేశారని అన్నారు. తెలిపారు. దొర గడీల ముందు బాంచన్ దొర నీ కాళ్ల మొక్త అన్న మట్టి మనుషులను మహా మనుషులుగా మలిచి వారి చేత బంధువులు పట్టించి భూమికోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం సాగిన ఉద్యమమే తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటమని వారన్నారు. ఈ పోరాటంలో ఎంతో మంది అమరులయ్యారని వారి స్ఫూర్తితో దేశంలో జరుగుతున్న మతోన్మాద దాడులను



రాజాపేట..

తిప్పికొట్టాలని వాళ్ళు పిలుపునిచ్చారు. ఉద్యమంలో పాల్గొనని వారు ఉద్యమాన్ని వక్రీకరిస్తే ఊరుకునేది లేదని తెలియజేశారు. నాటి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి వారసులు కమ్యూనిస్టులేరని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు బందెల ఎల్లయ్య ,వనం రాజు ,వల్దాస్ అంజయ్య, బర్ల వెంకటేష్ ,పట్టణ కమిటీ సభ్యులు కల్లూరి నాగమణి, ఈర్ల రాహుల్, జహంగీర్, రాంబాబు, కృష్ణ పాల్గొన్నారు.

గుండాల: తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్ర, కమ్యూనిస్టుల త్యాగాలు, సాధించిన విజయాలను బీజేపీ వక్రీకరించే ప్రయత్నాలు సఫలం కావని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి మద్దెపురం రాజు అన్నారు.మంగళవారం మరిపడిగ గ్రామ బస్టాండ్ వద్ద ఉన్న గాదె రాజు,సింగారం రాజయ్య,గజ్జెల్లి



చౌటుప్పల్..

మల్లయ్య స్థూపాలకు సీపీఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. వారి ఆశయాలను సాధిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల నాయకులు పోతరబోయిన సత్యనారాయణ, మరిపడిగ గ్రామ మాజీ ఉప సర్పంచ్ అనంతుల అంజయ్య,పెద్ద రామయ్య, గూడెపు కొండయ్య, నర్సయ్య, జటంగి కొమురయ్య, లక్ష్మయ్య, భిక్షపతి, గౌరయ్య, గురుమూర్తి, రాములు, ప్రభాకర్ పాల్గొన్నారు.

మూలాలు లేనోళ్లు తెలంగాణ చరిత్రను వక్రీకరిస్తున్నారు

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేక అశోక్ రెడ్డి
- మునిపంపులలో శౌర్య యాత్ర వీధి నాటకాలు

నవతెలంగాణ-రామన్నపేట

మూలాలు లేనోళ్లు తెలంగాణ చరిత్రను వక్రీకరిస్తున్నారని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేక అశోక్ రెడ్డి అన్నారు. సోమవారం రాత్రి యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండలంలోని మునిపంపుల గ్రామంలో ప్రజానాట్యమండలి



ఆధ్వర్యంలో భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం జరిగిన తెలంగాణ సాయుధ వీరోచిత పోరాట చరిత్రను వివరిస్తూ శౌర్య యాత్ర నిర్వహించారు. కళాకారులు గ్రామ గ్రామాన వీధి నాటకాలు, జానపద విప్లవ గేయాలతో గ్రామీణులను అవగాహన కల్పించారు. కళాకారులు బూతుల పురం, జీ హుజూర్, వీర తెలంగాణ వీధి నాటకాలను ప్రదర్శించారు. మతవాదులు ప్రజల మధ్య ఏరకమైన చిచ్చులు పెడుతున్నారు, వాస్తవాన్ని, సత్యాన్ని మరుగుపరిచి, అవాస్తవాన్ని, అసత్యాన్ని, మూఢ నమ్మకాలను, అంధవిశ్వాసాలను ప్రజల హృదయాలలో ఎలా నింపుతున్నారో వీధి



నాటకాల ద్వారా, విప్లవ గేయాల ద్వారా ప్రజలకు అర్థమయ్యే విధంగా వివరించారు. నాటి తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను నేడు ఏ విధంగా వక్రీకరిస్తున్నారో నాటకం ప్రదర్శిస్తూ కళాకారులు వివరించారు. కళాకారుల ప్రదర్శనలో.. ప్రజా నాట్య మండలి రాష్ట్ర కార్యదర్శి కట్ట నరసింహ, రాష్ట్ర ఉపాధ్యక్షులు వి వెంకన్న, జగ్గిలి నరసింహారెడ్డి, జిల్లా కార్యదర్శి ముత్యాలు, అధ్యక్షులు గంటపాక శివ, రాష్ట్ర కమిటీ సభ్యులు నాంపల్లి చంద్రమౌళి, చింతల విజయ, ప్రభాకర్, 40 మంది కళాకారులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జల్లల పెంటయ్య, మాజీ ఎంపిటిసి మేకల కృష్ణయ్య, పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి తోలుపు నూరి శ్రీనివాస్, నాయకులు అవ్వరు గోవర్ధన్, జంపాల అండాలు, కల్లూరి నగేష్, కందుల హనుమంతు, వేముల సైదులు, గొరిగే సోములు, బడుగు రమేష్, తాళ్లపల్లి జితేందర్, జోగుల శ్రీనివాస్, ఉమాపతి, తలుపునూరు చంద్రశేఖర్, నోముల రమేష్, శ్రీకృష్ణ, నరేష్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

ఆలేరు మండలస్థాయి ఎస్‌జీఎఫ్ క్రీడల ఎంపికలు

నవతెలంగాణ-ఆలేరు టౌన్

ఆలేరు మండలస్థాయి, ఎస్‌జిఎఫ్ క్రీడాకారుల ఎంపికలు, క్రీడలు మండల కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో, ఈనెల 20, 21 తేదీలలో నిర్వహించనున్నట్లు ఎంఈవో జంగిటి కృష్ణ మండల కేంద్రంలో మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 20న శుక్రవారం బాల బాలికలకు కోకో, వాలీబాల్ అండర్ 14, 17 నిర్వహించబడుతయని, 21న రెండవ రోజు శనివారం బాల బాలికలకు కబడ్డీ అథ్లెటిక్స్ చెస్ అండర్ 14, 17 విభాగాలలో క్రీడలు నిర్వహించబడుతయని పేర్కొన్నారు. మండల వ్యాయామ ఉపాధ్యాయులందరూ పై విషయాన్ని దృష్టిలో ఉంచుకొని సకాలంలో క్రీడాకారులను తీసుకొని వచ్చి ఈ క్రీడలలో విజయవంతం చేయగలరని తెలిపారు.

రోడ్డుకు మరమ్మతులు

నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం

మండలంలోని గుజ్జ చలిమెడ గ్రామాల మధ్య గుంతల మయంగా ఏర్పడ్డ రోడ్డును మరమత చేయాలని స్థానిక కాంగ్రెస్ నాయకులు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ని కోరారు స్పందించిన ఎమ్మెల్యే రోడ్డును తాత్కాలికంగా మరమత్తు చేసుకునేందుకు నిధులు సమకూర్చినట్టు



కాంగ్రెస్ నాయకులు తెలిపారు ఎమ్మెల్యే సహకారంతో గుంతల మయంగా మారిన రోడ్డును మట్టి పోసి మరమ్మతు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ ఎలిజాల రామచంద్రం, నాయకులు ఎర్ర వెంకటేశం, నర్రి జగదీష్ చిన్న వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు



అమరుల త్యాగఫలమే తెలంగాణ అభివృద్ధి

- శాసన పరిషత్ చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి
- జిల్లాలో ఘనంగా ప్రజా పాలన దినోత్సవ కార్యక్రమాలు

నవ తెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

అమరుల త్యాగఫలంగానే తెలంగాణ అభివృద్ధి ఫలాలు నేడు పొందుతున్నామని తెలంగాణ రాష్ట్ర శాసన పరిషత్ చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా ఆయన యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జాతీయ పథకాన్ని ఆవిష్కరించి, మాట్లాడారు. అనంతరం కేజీబీవీ విద్యార్థినులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు, జిల్లా కలెక్టర్ హనుమంత్ కే. జెండగే, డిప్యూటీ పోలీస్ కమిషనర్ రాజేష్ చంద్ర, భువనగిరి మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కే.గంగాధర్, జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్బి. బెన్ షాలోమ్, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.



చౌటుప్పల్: చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలో మంగళవారం తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఆర్డీఓ కార్యాలయం ముందు ఆర్డీఓ శేఖర్‌రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. మున్సిపల్ కార్యాలయం ముందు మున్సిపల్ ఛైర్మన్ వెన్‌రెడ్డి రాజు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్వచ్ఛత ప్రతిజ్ఞ చేశారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం నుండి బస్టాండ్ వరకు, బస్టాండ్ నుండి తంగడపల్లి రోడ్డు మీదుగా మున్సిపల్ కార్యాలయం వరకు నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కోమటిరెడ్డి నర్సింహారెడ్డి, వైస్‌ఛైర్మన్ బత్తుల శ్రీశైలం, కౌన్సిలర్లు బత్తుల రాజ్యలక్ష్మీ, కొయ్యడ సైదులుగౌడ్, బొడిగె అరుణ, తాడూరి శిరీషపరమేశ్, సందగల్ల విజయసతీశ్‌గౌడ్, కామిశెట్టి శైలజ, ఎమ్‌డి.బాబాషరీఫ్, అధికారులు పాల్గొన్నారు.

30నచలో హైదరాబాద్ ధర్నా

నవతెలంగాణ-రాజపేట

ఈనెల 30న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఐఎఫ్‌టీయూ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి రేగు శ్రీశైలం కార్మికులకు పిలుపు నిచ్చారు. ఐ ఎఫ్ టి యు జాతీయ కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు రెండు ఐఎఫ్‌టియుల రాష్ట్ర కమిటీల ఆధ్వర్యంలో సెప్టెంబర్ 30 న ఛలో హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద జరిగే ధర్నాను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టి యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.జనార్ధన్,శక్తి హమాలీ వర్కర్స్ యూనియన్ నాయకులు బైకని బిక్ష పతి, ఎమ్మ బాలరాజు, కాకల్ల మల్లేష్, బండి సిద్దులు,గజం కిష్టయ్య, సిద్దులు, రంజిత్ పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి: ఈనెల 30న హైదరాబాదు ఇందిరాపార్క్ ధర్నాను జయప్రదం చేయాలని పీవైఎల్ పట్టణ కార్యదర్శి పగడాల శివ పిలుపునిచ్చారు. మంగళవారం పట్టణ కేంద్రంలో కరపత్రాన్ని విడుదల చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కె. బిక్ష పతి, రాజ్ కుమార్, సీ.హెచ్.శ్రీను,లఖ్ వీర్, పి.బాలకృష్ణ, జోగి కుమార్, ఎం.మల్లేష్, కారు సన్ని, జి.నవీన్, కె.శ్రీను పాల్గొన్నారు.

నవతెలంగాణ
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
బుధవారం | సెప్టెంబర్ 18, 2024 | www.navatelangana.com

మానసిక ఆరోగ్య సంరక్షణ పోస్టర్ విడుదల

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

మానసిక ఆరోగ్య సంరక్షణార్థం ఫ్లకార్డును జిల్లా కలెక్టర్ కార్యాలయంలో యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతు కే జండగే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని ప్రజలందరూ మానసిక సమస్యలు ఏవి ఉన్నా 14416 టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫోన్ చేసి మీ సమస్యలను పరిష్కరించుకోవాలని కోరారు. మొదట 14416 కు ఫోన్ చేసి వారి యొక్క స్పందన ఎలా ఉందో తెలుసుకున్నారు. జిల్లా ఆసుపత్రి భువనగిరిలో మానసిక వైద్యులు డాక్టర్ ప్రీతి స్వరూప్ సైకియాట్రిస్ట్ అందుబాటులో ఉంటారని వారిని నేరుగా కలిసి మీ సమస్యలను పరిష్కరించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎల్ యశోద, జిల్లా ఇమ్మునైజేషన్ నైజేషన్ అధికారి డాక్టర్ రామకృష్ణ, జాతీయ కీటక జనిత వ్యాధి నిరోధక అధికారి డాక్టర్ సాయి శోభ, డిస్టిక్ ట్రెనింగ్ టీం అధికారి డాక్టర్ వీణ , అసంక్రమిక వ్యాధుల నివారణ అధికారి డాక్టర్ సుమన్ కళ్యాణ్, హెచ్ఈఓ ఇస్తారిలు పాల్గొన్నారు.

నేడు గరికపాటి నరసింహారావు భువనగిరి సందర్శన

నవతెలంగాణ-భువనగిరి

కళాశాల స్వర్ణోత్సవం సందర్భంగా నేడు ఉదయం 10 గంటలకు కళాశాల ప్రాంగణంలో ఆధ్యాత్మిక ప్రసంగకర్త మహాసహస్రావధాని పద్మశ్రీ అవార్డు గ్రహీత డాక్టర్ గరికపాటి నరసింహారావు ద్వారా ప్రేరణ ఉపన్యాస కార్యక్రమం నిర్వహించనున్నట్టు స్థానిక భువనగిరి శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళాశాల ప్రిన్సిపల్ డా. ఎస్. శ్రీనివాస్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భువనగిరి శాసనసభ నియోజకవర్గ ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి హాజరవుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల గౌరవ పాలకవర్గంతో పాటు ఓ జి ఏ మరియు ఎగ్జిబిషన్, ఎకనామిక్ కమిటీ సభ్యులు పాల్గొంటారని విద్యార్థినీ విద్యార్థులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని తెలిపారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభానికి ప్రతిపాదనలు అందించాలి

- 400 ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలి
- అదనపు కలెక్టర్ శ్రీనివాస్

నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్



రానున్న వానకాలం ధాన్యం కొనుగోలుకు అవసరమైన ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభానికి ప్రతిపాదనలు సమర్పించాలని అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ ఆదేశించారు. మంగళవారం ఆయన తన చాంబర్లో రానున్న వానకాలం ధాన్యం కనీస మద్దతు ధర నిర్వహణపై సంబంధిత శాఖల అధికారులు, రైస్ మిల్లర్లతో సమావేశాన్ని నిర్వహించారు.వానకాలం ధాన్యం కొనుగోలుకు గాను జిల్లా వ్యాప్తంగా 400 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని, ఆ మేరకు డిఆర్డిఓ, ఎఫ్సిఐ, వ్యవసాయ తదితర శాఖలు రానున్న రెండు, మూడు రోజుల్లో ప్రతిపాదనలు రూపొందించి సమర్పించాలని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అవసరమైన టార్పాలిన్లు, తూకం కొలిచే యంత్రాలు, ధాన్యాన్ని తూర్పారబట్టే యంత్రాలు, అన్ని మౌలిక సదుపాయాలను సిద్ధంగా ఉంచాలని మార్కెటింగ్ అధికారులను ఆదేశించారు. వానకాలం ధాన్యం కొనుగోలు పై రాష్ట్ర స్థాయిలో సైతం సమావేశం ఉంటుందని, ఆ సమావేశం అనంతరం ప్రభుత్వం నుండి వెలువడే ఆదేశాల మేరకు ఆదేశాలు వచ్చిన వెంటనే జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించేందుకు సంసిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. గ్రామం వారిగా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఉండేలా చూడాలని, అలాగే ధాన్యం కొనుగోలు కేంద్రాలు గ్రామాల పేర్లతో సహా టాగింగ్ చేస్తూ రెండు, మూడు రోజుల్లో ప్రతిపాదనలు సమర్పించాలన్నారు.అనంతరం ఆయన మిల్లర్లతో కష్టం మిల్లింగ్ రైస్ (సిఎంఆర్) పై సమీక్షించారు. 2023- 24 సంబంధించి సెప్టెంబర్ వరకు పూర్తి చేయాల్సి ఉందని, ఇప్పటివరకు జిల్లాలో 83 శాతం పూర్తికాగా, ఇంకా 17 శాతం పెండింగ్లో ఉందని, ఇందుకు సంబంధించి ఇంకా సిఎంఆర్ చెల్లించాల్సిన రైస్ మిల్లర్లు త్వరితగతిన పెండింగ్ సిఎంఆర్ ను చెల్లించాలని ఆదేశించారు.రోజు వారీ టార్గెట్ నిర్దేశించుకొని సిఎంఆర్ పూర్తి చేయాలన్నారు.ఇంఫోర్సుమెంట్ సిబ్బంది రెగ్యులర్ గా మిల్లర్లతో సమన్వయం చేసుకొని సిఎంఆర్ ను పర్యవేక్షించాలన్నారు.డిఎస్ఓ వెంకటేశ్వర్లు, పౌర సరఫరాల డిఎం హరీష్, జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, రైస్ మిల్లర్లు,ఎన్ఫోర్స్మెంట్ సిబ్బంది, తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

పేదలకు భూ పంపిణీ సాయుధ పోరాట ఫలితమే



- రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మలవీరారెడ్డి, బొంతల చంద్రారెడ్డి

నవతెలంగాణ- చిట్యాల

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట ఫలితంగా పేదలకు పది లక్షల ఎకరాల భూమిని పంపిణీ చేశారని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి, బొంతల చంద్రారెడ్డి అన్నారు.చిట్యాల మండలం పిట్టంపల్లి గ్రామంలో మంగళవారం జరిగిన ఆ పార్టీ గ్రామ శాఖ మహాసభ కు హాజరై మాట్లాడారు.భూమి కోసం, భుక్తి కోసం, పేద ప్రజల వెట్టి చాకిరి విముక్తి కోసం జరిపిన వీరోచిత పోరాటం వల్ల భూ సంస్కరణల చట్టం, కౌలు రైతుల రక్షణ చట్టాలను సాధించుకోవడం జరిగిందన్నారు.తెలంగాణ పోరాటం లో తొలి అమరుడు దొడ్డి కొమురయ్య బలిదానం తోపాటు నాలుగు వేల మంది వీరులు ప్రాణ త్యాగం చేసిన ఫలితంగా నిజాం నవాబు, దొరలు,భూస్వాముల పాలన అంతమయ్యిందని చెప్పారు. నాటి సాయుధ పోరాట చరిత్రను విమోచన, విద్రోహం, విలీనం, ప్రజా పాలన పేరుతో కమ్యూనిస్టు ల త్యాగాలను వక్రీకరించి ఆయా రాజకీయ పార్టీలు మతాల మధ్య, కులాల మధ్య అంతరాలు పెంచుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అంతకుముందు మహసభ ప్రారంభ సూచకంగా ఏర్పాటు చేసిన పార్టీ జెండాను సీనియర్ నాయకులు ఊడుగు సత్తయ్య ఆవిష్కరించారు. మెట్టు ఉపేందర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య, రూరల్ మండల కార్యదర్శి అరూరి శ్రీను,మల్లం మహేష్, మండల నాయకులు కత్తుల లింగస్వామి, మెట్టు నర్సింహా, మెట్టు పరమేష్, శ్రీశైలం,లాలూ, బలరాం తదితరులు పాల్గొన్నారు.

ఎర్ర జెండా పేదలకు అండ

సిపిఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి

నార్కట్ పల్లి : కష్టజీవులకు, కార్మికులకు, పేదలకు, శ్రామికులకు, కూలీలకు,ఎర్రజెండా ఎల్లప్పుడూ అండగా ఉంటుందని సిపిఐఎం రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి అన్నారు మండల పరిధిలోని ఏపీ లింగోటం ఆ పార్టీ గ్రామ శాఖ మహాసభ మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దోపిడి,పెట్టుబడి దారి వ్యవస్థ ఉన్నంతకాలం కమ్యూనిస్టులు పోరాడుతూనే ఉంటారన్నారు. వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం భూమికోసం, భుక్తికోసం, వెట్టిచాకిరి, విముక్తి కోసం పీడిత ప్రజల శ్రేయస్ కోసం ఈ పోరాటంలో కులాలకు మతాలకు తేడా లేకుండా యావత్తు తెలంగాణ ప్రజానీకమంతా పాల్గొని దొరలకు భూస్వాములకు రచకర్లకు వ్యతిరేక దున్నేవాడిదే భూమి అనే నినాదంతో సాగిన ఈ పోరాటంలో చాకలి ఐలమ్మ, దొడ్డి కొమరయ్య ఆరుట్ల రామచంద్రారెడ్డి లాంటి కమ్యూనిస్టు యోధులు 4000 మంది ప్రాణ త్యాగం చేశార ని గుర్తు చేశారు. ముందుగా మహిళా సంఘం నాయకురాలు వంగాల యాదమ్మ జెండా ఆవిష్కరణ చేశారు. అఖిల భారత ఆల్ ఇండియా ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి సీనియర్ నాయకులు పెన్నా అనంతరామ శర్మ, రాచమల్ల రామచంద్రం, గట్టుగుండ్ల రాములు అమరవీరులకు జోహార్లు అర్పించారు.

నూతన శాఖ కార్యదర్శి ఎన్నిక

మహసభ అనంతరం ఆ శాఖ నూతన కార్యదర్శిని సతీర్ శంకర్ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. . ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి చెరుకు పెద్దులు సిపిఐఎం జిల్లా కమిటీ సభ్యులు మల్లం మహేష్, చింతపల్లి బయన్న ఎస్ కే నన్నేసాబ్, మాజీ ఎంపీటీసీ చెరుకు నరసమ్మ, ఒరుగంటి సత్తయ్య, వాంగళ లక్ష్మయ్య, యాదమ్మగట్టిగుండ్ల బిక్షం, తదితరులు పాల్గొన్నారు.



సీఎం రేవంత్ దుర్మార్గపు రాజకీయాలు

- ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం: మాజీ ఎమ్మెల్యే

నవతెలంగాణ- దేవరకొండ

సీఎం రేవంత్ దుర్మార్గపు రాజకీయాలను ప్రజలు గమనిస్తున్నారని, తగిన గుణపాఠం చెప్పే రోజు దగ్గరలోనే ఉందని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. మంగళవారం మాజీ మంత్రి,బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుతోమేరకు బీఆర్ఎస్ ఆధ్వర్యంలో భారీ నిరసన నిరసన కార్యక్రమం చేపట్టారు. నియోజకవర్గ కేంద్రంలో తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం పేరు ఎత్తితే తుపాకులతో కాల్చితామన్న వారే నేడు రాజీవ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం సిగ్గుచేటు అన్నారు. హైదరాబాద్ అభివృద్ధిలో భాగంగా సెక్రటేరియట్, అమర జ్యోతి, అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసి ఆ ప్రాంతాన్ని పెద్ద కూడలిగా కెసిఆర్ మార్చాలన్నారు. కూడలిలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని పెట్టాలని కెసిఆర్ ఆలోచన చేసిన విషయం తెలుసుకున్న సీఎం రేవంత్ రెడ్డి ఆ స్థలంలో రాజీవ్ గాంధీ విగ్రహాన్ని పెట్టడం తెలంగాణ సమాజాన్ని అవమానించడమే అన్నారు .రాజీవ్ గాంధీ విగ్రహాన్ని పెట్టడం తాము వ్యతిరేకించడం లేదని, ఆ స్థలంలో పెట్టకూడదని , తెలంగాణ తల్లి విగ్రహాన్ని పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. మాజీ సీఎం కేసీఆర్ నిర్మించిన 150 అడుగుల అంబేద్కర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన లైబ్రరీకి కాంగ్రెస్ ప్రభుత్వం తాళం వేసిందన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు టీవీ యాన్ రెడ్డి , మాజీ వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్, ముక్కమల్ల బాలయ్య,కాశిరెడ్డి రవీందర్ రెడ్డి, కొండూరి శ్రీనివాస్,ముత్యాల రవి, వేముల రాజు,బోడ్డుపల్లి కృష్ణ, రమావత్ తులిసిరమ్,ఆరేకంటి రాములు, పొట్ట మదు,ఆకుతోట నర్సింహ,లాక్పతి నాయక్, సత్తార్,ఆఫ్రోజ్, ఇలియాస్ పటేల్,వాజిద్,బాబా,మేడం రాములు, షేక్ జమీర్ బాబా,నజీర్, కాశగొని యాదయ్య,గుండాల వెంకట్,భారత్, గడ్డం శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

కృత్రిమ గర్భధారణ సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

- జిల్లా పశువైద్యాధికారి డాక్టర్ శ్రీనివాసరావు

నవతెలంగాణ -తుంగతుర్తి



జాతీయ కృత్రిమ గర్భధారణ సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పశు వైద్యాధికారి డి శ్రీనివాసరావు అన్నారు. మంగళ వారం సూర్యాపేట జిల్లా తుంగతుర్తి ప్రభుత్వ పశు వైద్యశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించి మాట్లాడారు.ఈ మేరకుజాతీయ కృత్రిమ గర్భధారణ కార్యక్రమం ద్వారా మంగళవారం నుండి జిల్లాలో 54 వేల పశువులకు ఉచిత కృత్రిమ గర్భధారణ చేయనున్నట్లు తెలిపారు. దీనికోసం ప్రభుత్వం ఒక ప్రత్యేకమైనటువంటి యాప్ రూపొందించిందని,ఆ యాప్ లో ప్రతి గ్రామంలోని పశువుల వివరాలను పొందుపరచనున్నట్లు తెలిపారు. కృత్రిమ గర్భధారణ కోసం 55 లక్షల రూపాయలు ప్రభుత్వం ఖర్చు చేయనున్నట్లు తెలిపారు.అదేవిధంగా రైతులు తమకున్న ప్రతి పశువుకు చెవుకు టాగులు వేయించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వెటర్నరీ డాక్టర్లు బి .వెంకన్న,రవి ప్రసాద్,సిబ్బంది మహేందర్,బుచ్చిబాబు,గణేష్,,విజయ్, ఉపేందర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్యంతోనే స్వచ్ఛమైన గ్రామాలు

- యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతు కే జండగే

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



మెరుగైన పారిశుద్యం ద్వారానే గ్రామాలు స్వచ్ఛ గ్రామాలుగా రూపుదిద్దుకొంటాయని జిల్లా కలెక్టరు హనుమంత్ కే జెండగే అన్నారు. మంగళవారం భువనగిరి మండలం తుక్కాపూర్ గ్రామంలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా పారిశుధ్య కార్మికులను ఆయన సన్మానించారు. గ్రామంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ ఈ రోజు నుండి వచ్చే అక్టోబరు 2 వరకు పక్షం రోజుల పాటు అన్ని గ్రామాలలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాలు నిర్వహించబడతాయని, ప్రజలను స్వచ్ఛత వైపు నడిపించడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశ్యమని అన్నారు. మెరుగైన పారిశుద్యం ద్వారానే స్వచ్ఛ గ్రామాలు రూపుదిదుకొంటాయని అన్నారు. అంతకు ముందు గ్రామంలో స్వచ్ఛతా హీ సేవా ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి శోభారాణి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, జిల్లా పంచాయితీ అధికారి సునంద, లీడ్ జిల్లా మేనేజర్ శివరామకృష్ణ, అడిషనల్ ఆర్.డి.ఓ. సురేష్, మండల అభివృద్ధి అధికారి చిలుకూరి శ్రీనివాస్, మండల విద్యాధికారి నాగవర్ధన్ రెడ్డిలు పాల్గొన్నారు.

రాజీవ్ గాంధీ విగ్రహం ఏర్పాటు పట్ల బీఆర్ఎస్ నిరసన



నవ తెలంగాణ-రాజపేట

తెలంగాణ జాతీయ సమైక్యత దినం సందర్భంగా మంగళవారం రాష్ట్రంలోనే తొలి తెలంగాణ తల్లి విగ్రహం రాజాపేట మండలం బేగంపేట వద్ద, సచివాలయం ముందు రాజీవ్ గాంధీ విగ్రహ ప్రతిష్టాపనకు నిరసనగా బిఆరెస్ పార్టీ పాలాభిషేకం నిర్వహించారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు మాజీమంత్రి గొంగిడి సునీత ఆధ్వర్యంలో రాజపేట మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్ నాయకత్వంలో పాలాభిషేకం చేయడంజరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సట్టు తిరుమలేష్, మహిళా అధ్యక్షురాలు ఎడ్ల బాలలక్ష్మి,మాజీ జెడ్పిటిసి చామకూర గోపాల్ గౌడ్, జనరల్ సెక్రెటరీ సంధుల భాస్కర్, ప్రధాన కార్యదర్శి భోగ హరినాథ్, మాజీ సర్పంచులు గుంటి మధుసూదన్ రెడ్డి, యువజన విభాగం అధ్యక్షులు పల్లె సంతోష్ గౌడ్, మామిళ్ల నరేందర్, నాగిర్తి గోపాల్ రెడ్డి, పంబ కరుణాకర్, బూరుగు భాగ్యలక్ష్మి, ఎర్ర గోకుల జస్వంత్, లేగల శ్రీలత, అంబ బాయి , పల్లెపాటి సంతోష్, నీల బాలకృష్ణ, రాజపేట పట్టణ అధ్యక్షులు బెడిద వీరేశం, మంత్రాల సుమన్ పాల్గొన్నారు.

ప్రభుత్వ వైఫల్యంతో రైతులకు ఇబ్బందులు

- మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

నవతెలంగాణ-కోదాదరూరల్



ప్రకృతి వైఫల్యం వలన వర్షాలు వరదలు వచ్చినా ప్రభుత్వ వైఫల్యం వల్ల రైతుల ఇబ్బందులు పడుతున్నారు అని మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం మండల పరిధిలోని గణపవరం, రామలక్ష్మీపురం, ఎర్రవరం, తొగర్రాయి, బిఖ్యా తండా గ్రామాలలో ఎండుతున్న పొలాలను పరిశీలించి మాట్లాడారు. వరదలు వచ్చి 15 రోజులు గడుస్తున్న తెగిపోయిన కట్టలను పట్టించుకుని నాధుడు లేడని అన్నారు. హెలికాప్టర్లలో మంత్రి ఉత్తం తిరుగుతూ ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని విమర్శించారు. రైతులకు రుణమాఫీ సక్రమగా చేయలేదని, కరెంట్ ఎప్పుడు వస్తుందో ఎప్పుడు పోతుందో కూడా తెలియట్లేదు అని దీంతో రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. సాగర్ నిండా నీళ్ల ఉన్నాయి, కానీ రైతులు పంటలు పండించుకోలేని దుస్థితి ఈ పరిపాలనలో జరుగుతుంది అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులకు న్యాయం చేయకపోతే దీన్ని ప్రజా ఉద్యమంగా మారుస్తాం అని హెచ్చరించారు. వారి వెంట టిఆర్ఎస్ నాయకులు కిరణ్, రామలక్ష్మి పుర గ్రామ శాఖ నాయకులు అంజిరెడ్డి, మాజీ కోఆప్షన్ సభ్యులు ఉద్దండు, వరదారావు పలువురు నాయకులు రైతులు పాల్గొన్నారు.

పట్టణ పరిశుభ్రత అందరి బాధ్యత

దేవరకొండ:పట్టణ పరిశుభ్రత అందరి బాధ్యత అని మున్సిపల్ చైర్మెన్ ఆలంపల్లి నరసింహ, కమిషనర్ భాస్కర్ రెడ్డి అన్నారు.దేవరకొండ పురపాలక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం స్వచ్ఛత హి సేవ 2024 కార్యక్రమం నిర్వహించారు. మాస్ క్లీనింగ్ డ్రైవ్, బస్ డిపో ఆవరణంలో స్వచ్ఛత ప్లెడ్జ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రహత్ అలి, శానిటరీ ఇన్స్పెక్టర్ శంకర్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ సక్ర నాయక్, మెప్మా టిఎంసి జగమంతు, కౌన్సిలర్లు, వార్డు అధికారులు, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రాజీవ్ గాంధీ విగ్రహం ఏర్పాటు చేయడం తెలంగాణ సమాజాన్ని అవమానించడమే

- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు బడుగుల లింగయ్య యాదవ్

నవతెలంగాణ-సూర్యాపేట



తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలనుకున్న స్థలంలో రాజీవ్ గాంధీ విగ్రహం ఏర్పాటు చేయడం తెలంగాణ సమాజాన్ని అవమానించడమే నని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు బడుగుల లింగయ్య యాదవ్ అన్నారు.రాష్ట్ర సచివాలయం ముందు రాజీవ్ గాంధీ విగ్రహం పెట్టడంపై మంగళవారం స్థానిక తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేసి నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.తెలంగాణ రాష్ట్రం పేరు ఎత్తితే తుపాకులతో కాల్చు తామన్న వారే నేడు రాజీవ్ విగ్రహాన్ని ఏర్పాటు చేశారని విమర్శించారు.తెలంగాణ పేరు ఉచ్చరించలేని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని గెలిపించడం తెలంగాణ ప్రజలు చేసుకున్న దురదృష్టం అన్నారు.14 ఏండ్లు పోరాడి సాధించుకున్న తెలంగాణను అన్ని వర్గాల ఆమోదంతో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని కొనియాడారు.హైదరాబాద్ అభివృద్ధిలో భాగంగా సెక్రటేరియట్, అమర జ్యోతి, అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసి ఆ ప్రాంతాన్ని పెద్ద కూడలిగా మార్చారని తెలిపారు.ఆ కూడలిలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని పెట్టాలని ఆలోచన చేశారని ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆ స్థలంలో రాజీవ్ గాంధీ విగ్రహాన్ని నెలకొల్పడం తెలంగాణ సమాజాన్ని అవమానించడమే నని ధ్వజమెత్తారు. రాజీవ్ గాంధీ విగ్రహాన్ని పెట్టొద్దని మేము చెప్పడం లేదని కానీ ఆ స్థలంలో పెట్టకూడదని ఇక్కడ తెలంగాణ తల్లి విగ్రహాన్ని మాత్రమే పెట్టాలని డిమాండ్ చేసినట్టు తెలిపారు. ఇక్కడ తెలంగాణ తల్లి విగ్రహం కాకుండా రాజీవ్ గాంధీ విగ్రహం పెట్టడం దుర్మార్గమైన చర్య అని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ,మాజీ గ్రంథాలయ సంస్థల చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్,రాష్ట్ర కార్యదర్శి వెంకటేశ్వర్లు, జీడి బిక్షం , మాజీ ఎంపీపీలు నరసింహారావు , నెమ్మాది బిక్షం , కౌన్సిలర్లు, మాజీ ఎంపీటీసీలు, జిల్లా పార్టీ నాయకులు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రజాపాలన దినోత్సవం

నవతెలంగాణ-చిలుకూరు

ప్రజా పాలన దినోత్సవాన్ని మంగళవారం మండలంలోని 17 గ్రామాలలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా మండల కేంద్రంలో జెడ్ పి హెచ్ ఎస్ హై స్కూల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం గ్రామపంచాయతీ గ్రంథాలయం పశువైద్యశాల అంగనవాడి కేంద్రాలలో పాల కేంద్రంలో సహకార సంఘం పోలీస్ స్టేషన్ వ్యవసాయ కార్యాలయం మండల ప్రజా పరిషత్ కార్యాలయం తాసిల్దార్ కార్యాలయ లలో ఆ శాఖల అధికారులు మువ్వన్నెల జెండాను ఎగరవేసి ఘనంగా నిర్వహించారు



మునగాల: తెలంగాణ ప్రజా పాలన దినోత్స వాన్ని మంగళవారం వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా తాహసీల్దారు కార్యాలయంలో తాహ సీల్దారు వలిగొండ ఆంజనేయులు మండల పరిషత్ కార్యాలయంలో మండల ప్రత్యేక అధికారి శిరీష, పోలీసు స్టేషన్ లో ఎస్ఐ ప్రవీణ్ కుమార్,మునగాల గ్రామ పంచా యితీలో చంద్ర శేఖర్, జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ కా ర్యక్రమంలో ఎంపిడిఓ రమేష్ దీ న్ దయాళ్,ఆర్.ఐ. నారపరాజు రామారావు,ఎంపిఓ. శ్రీనివాస్,ఎ పిఓ శైలజ,ఇ.సి. కల్యాణ్,సామా జిక కార్యకర్త గంధం సైదులు,వివి ధ గ్రామాల పంచాయితీ కార్యద ర్శులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్: సెప్టెంబర్ 15న మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రజా పాలన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా జాతీయ జెండా ఎగురవేసి గౌరవ వందన స్వీకరించారు ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాసులు జెండా ఎగరవేసి వందనం స్వీకరించారు డిఎస్ఓ రాజేందర్ రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు అదేవిధంగా మున్సిపల్ చైర్మన్ గెల్లి అర్చన రవి జాతీయ జెండా ఎగురవేసి గౌరవ వందనం స్వీకరించారు ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి కౌన్సిలర్లు అధికారులు తదితరులు పాల్గొన్నారు

పెన్ పహాడ్: మండల కేంద్రంతో పాటు, మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో ప్రజాపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ కార్యాలయంలో ఇంచార్జి తహసిల్దార్ లాలు, మండల పరిషత్ కార్యాలయంలో మండల ప్రత్యేక అధికారి ప్రసాద్, పోలీస్ స్టేషన్ లో రూరల్ సీఐ సురేందర్ రెడ్డి, సెర్ప్ కార్యాలయంలో అధ్యక్షురాలు మంజుల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ స్రవంతి జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటేశ్వర్లు, ఏపీఎం అజయ్ నాయక్, ఏపీవో రవి, ఏఎస్సై జానకిరాములు, ఆర్ఐలు రాధ, రంజిత్ రెడ్డి, పిహెచ్ఎస్ శశిరేఖ, ఎంఎల్ హెచ్పిలు, మండల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

'పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటాం'



నవతెలంగాణ-పాలకీడు

మండల పరిధిలోని కోమటికుంట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త గొర్రె శ్రీను అనారోగ్యంతో బాధపడుతుండగా విషయం తెలిసిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు,(మాజీ బెట్టతండ సర్పంచ్) మోతిలాల్ నాయక్,మాజీ ఎంపిపి గోపాల్ నాయక్ తో కలిసి పరామర్శించి రూ. ఐదు వేలు ఆర్థిక సహాయం అందించారు. మండలం లోని సింగారం గ్రామానికి చెందిన ఎస్ కే హిమాస్ రోడ్ ప్రమాదం లో గాయపడితే పరామర్శించి మరో ఐదు వేల ఆర్థిక సహాయం ను అందించ్చారు. వారు త్వరగా కోలుకోవాలని మనోధైర్యాన్ని ఇచ్చినట్లు తెలిపారు. వారి వెంట కాంగ్రెస్ నాయకులు,తోడేటి శ్రీను,ఆంజనేయులు, గ్రామ పార్టీ అధ్యక్షుడు నాగరాజు,సుబ్బు గౌడ్, బుచ్చయ్య యాదవ్,సైదులు,నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

సెప్టెంబర్ 17 ముమ్మాటికి విద్రోహ దినమే

- అరుణోదయ జిల్లా అధ్యక్షులు ఉదయగిరి

నవతెలంగాణ-కోదాడటౌన్



స్థానిక లాల్ బంగ్లాలో సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 17 ను విద్రోహ దినంగా పాటిస్తు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా అరుణోదయ జిల్లా అధ్యక్షులు ఉదయగిరి పాల్గొని మాట్లాడుతూ సెప్టెంబర్ 17న తెలంగాణకు జరిగింది విమోచనో, విలీనమో కాదని ఇది ముమ్మాటికి విద్రోహమేనని అన్నారు, ఆనాడు నైజాము నవాబును లొంగదీసుకునే పేరుతో నెహ్రూ, పటేల్ సైన్యాలు తెలంగాణలోకి ప్రవేశించి నైజామును సాధారంగా గౌరవించి పంపి కమ్యూనిస్టుల నాయకత్వంలో సామాన్య ప్రజలు సాగిస్తున్న ప్రజా వెల్లువను ఉక్కు పాదంతో అణిచి నెత్తుటేరులు పారించిందన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా సహాయ కార్యదర్శి వి నరసింహారావు, అలుగుబెల్లి సత్యనారాయణ రెడ్డి, వీరబాబు, మైసయ్య, సలీం, ఖాసిం, నాగేష్, నరసింహారావు, విజయ్ తదితరులు పాల్గొన్నారు

మొక్కలను పరిరక్షించు కోవాలి: ఎంపీడీఓ

నవతెలంగాణ-చింతలపాలెం



మండల కేంద్రంలో స్వచ్ఛత హీ సేవ 2024 కింద ఎంపిడిఓ భూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కలను నాటి వాటిని పరిరక్షించుకోవడం మన అందరి బాధ్యతని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో జ్యోతి, మండల ప్రజా పరిషత్తు సిబ్బంది, చింతలపాలెం గ్రామపంచాయతీ కార్యదర్శి నాగుల్ మీరా, గ్రామపంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

తాళం వేసిన ఇంట్లో చోరీ

నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం

తాళం వేసిన ఓ ఇంటి తాళం పగలకొట్టి రూ.23 వేలు అపహరించిన ఘటన మంగళవారం మండల కేంద్రంలో చోటుచేస్తుంది. బాధితుల వివరాలు.. మండల కేంద్రంలోని కుమ్మర వీధిలో చిలువేరు సత్తయ్య అండలు ఇంట్లో దొంగలు ఇంటి తలుపులు పగలగొట్టి రూ.23 వేలు దోచుకెళ్ళారు.ఇంటి యజమానులు కుమ్మరి వాడలో జరుగుతున్న వినాయక నిమజ్జనంలో పాల్గొనడానికి వెళ్లి సాయంత్రం తిరిగి ఇంటికి వచ్చేసరికి తాళం వేసిన తలుపులు విరువగొట్టి ఉండడంతో తన ఇంట్లో దొంగలు దొంగ తనం చేసినట్లు బాధితులు పేర్కొన్నారు. ఈ మేరకు బాధితులు చిల్లివేర సత్తయ్య పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించి చేసిన నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నిమజ్జనానికి వెళ్లి మృతి

నవతెలంగాణ-భూదాన్ పోచంపల్లి

నిమజ్జనానికి వెళ్లి ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన మండల పరిధిలో జూబ్లక్ పల్లి గ్రామంలో మంగళవారం ఉదయం చోటుచేసుకుంది. స్థానిక ఎస్సై భాస్కర్ రెడ్డి స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. జిబ్లాక్పల్లి గ్రామంలో ముష్టోమ్ బాయ్ కాలనీ వాసులు అయిన పబ్బతిగాని ప్రవీణ్, మైలుగాని ఉదయ్, మైలుగాని సాయి ప్రకాష్, పబ్బతిగాని ప్రశాంత్, మైలుగాని సత్తయ్య, మైలుగాని సాయి కిరణ్ , జిబ్లాక్పల్లి గ్రామా శివారులో గల ఊర చెరువులో వినాయకుడిని నిమజ్జనం చేస్తుండగా, పబ్బతిగాని ప్రవీణ్ అను వ్యక్తి ప్రమాదవశాత్తూ చెరువు నీటిలో మునిగి, ఈత రాక, ఊపిరి ఆడక మృతి చెందినాడు. మృతదేహాని శవ పరీక్ష నిమిత్తం భువనగిరి ప్రభుత్వ ఆస్పత్రికి పంపి, మృతుడి తండ్రి పబ్బతిగాని మల్లయ్య పిర్యాది మేరకు పోచంపల్లి పోలీస్ వారు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

తెలంగాణలో ప్రస్తుతం ప్రజా పాలన కొనసాగుతుంది



• ఎమ్మెల్యే బిఎల్ ఆర్

నవతెలంగాణ-మిర్యాలగూడ

తెలంగాణలో ప్రస్తుతం ప్రజాపాలన కొనసాగుతుందని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. ప్రజా పాలన దినోత్సవ సందర్భంగా మంగళవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరించారు. అదేవిధంగా కాంగ్రెస్ కార్యాలయంలో డిసిసి అధ్యక్షుడు శంకరనాయక్ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశానికి 1947 ఆగస్టు 15 న స్వాతంత్రం వచ్చినప్పటికీ మన తెలంగాణ రాష్ట్రానికి మాత్రం 1948 సెప్టెంబర్ 17 ఆనాటి పాలకులపై కాంగ్రెస్ ప్రభుత్వం పోరాడి తెలంగాణ రాష్ట్రానికి విమోచన కలిగించిందన్నారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు బ్రదర్స్ పాల్గొన్నారు.ప్రజాపాలన దినోత్సవ వేడుకలు మంగళవారం మిర్యాలగూడలో ఘనంగా నిర్వహించారు ప్రభుత్వ కార్యాలయాలు విద్యాసంస్థలు ఆయా పార్టీల ఆఫీసులలో జాతీయ జెండాను ఎగరవేశారు సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ జాతీయ జెండాను ఎగరవేశారు విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేశారు తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ హరిబాబు మున్సిపల్ కార్యాలయంలో చైర్మెన్ భార్గవ్ ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో శేషగిరి శర్మ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, కాంగ్రెస్ కార్యాలయంలో డీసీసీ అధ్యక్షులు శంకర నాయక్ ,బీఆర్ఎస్ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు జాతీయ జెండాను ఎగరవేశారు .బీఆర్ఎస్ కార్యాలయంలో తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేశారు. ఐసిడిఎస్ సిడిపిఓ కార్యాలయంలో సిడిపిఓ మమత జెండాను ఎగరవేయగా ఆయా విద్యాసంస్థలలో జాతీయ జెండాను ఎగురవేశారు.

నకిరేకల్ : ప్రజా సమస్యలను పరిష్కరించడంలో కాంగ్రెస్



ప్రభుత్వం ముందుందని స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని పన్నాల గూడెం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రజలకు అందుబాటులో లేకుండా ప్రజా సమస్యలను పరిష్కరించకుండా పరిపాలించింద న్నారు. నాటి ప్రభుత్వం ప్రజా సమస్యలను ఏ మాత్రం పట్టించుకోలేదన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పూజర్ల శంభయ్య, ఇంచార్జీ మున్సిపాలిటీ చైర్మన్ మురారిశెట్టి ఉమారాణి, స్థానిక కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.

నల్గొండ కలెక్టరేట్ : తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని



ప్రస్కరించుకొని మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ సి. నారాయణరెడ్డి జాతీయ పథకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు శ్రీనివాస్, పూర్ణచంద్ర, డిఆర్ఓ రాజ్యలక్ష్మి, ఏవో మోతిలాల్ వివిధ కార్యాలయాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

నల్లగొండ మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్, పలువురు మున్సిపల్ కౌన్సిలర్లు, మున్సిపల్ శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ కార్యాలయంలో పిడి శేఖర్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో కార్యాలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాపాలనా దినోత్సవాన్ని పురస్కరించుకొని జెడ్పి ప్రత్యేక అధికారి, జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి, శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

దేవరకొండ : 1948 సెప్టెంబర్ 17 నుండి తెలంగాణ



గడ్డపై ప్రజాస్వామిక ప్రస్థానం ప్రారంభమయిందని ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. మంగళవారం ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా ఆర్డీవో కార్యాలయంలో ఆర్డిఓ శ్రీరాములు, మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ భాస్కర్ రెడ్డి, తాసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ సంతోష్ కిరణ్, పోలీస్ స్టేషన్లో డిఎస్పి గిరిబాబు ,సిఐ నరసింహులు, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో నీలిమ, తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ ఎం. శ్వేత ,ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సేవాసదనంలో ప్రధాన కార్యదర్శి అంకం చంద్రమౌళి ,ఎం కె ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ ఆర్ .రవి, ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ మల్లయ్య, ఎం .ఎస్ విద్యాలయంలో నరేష్ ,వినయ్ తదితరులు జాతీయ జెండాను ఎగరవేశారు.

క్లాక్ టవర్ : తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా పోలీసు కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన _ ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

పెద్దవూర : మండలంలోని ప్రభుత్వ, ప్రయివేట్ కార్యాలయాలు, విద్యాలయాలలో, అంగన్వాడీపాఠశాలల్లో, అన్ని గ్రామపంచాయతీ కార్యాలయాలలో మొదటి ప్రజాపాలనదినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఎంపీడీఓ కార్యాలయంలోఎంపిడిఓ ఉమాదేవి, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సరోజాపావని,పీఏసీఎస్ కార్యాలయం లో చైర్మెన్ గుంటుక వెంకట్ రెడ్డి, విద్యావనరుల కేంద్రంలోఎంఈఓ తరి రాము, పెద్దవూర పంచాయతీ కార్యాలయంలో కార్యదర్శి విజయ్ కుమార్, పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ వీరబాబు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో డాక్టర్ నగేష్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పి వైస్ చైర్మెన్ కర్నాటి లింగారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, మండల అధ్యక్షులు పబ్బు యాదగిరి, పాల్తీ, శ్రీను,ఉంగరాల శ్రీనివాస్, యూత్ అధ్యక్షులు పగడాల నాగరాజు, కిలారి మురళీకృష్ణ కర్నాటి లక్ష్మా రెడ్డి, కర్నాటి మధు, కోట అంజి తదితరులు పాల్గొన్నారు.

నార్కట్పల్లి : ప్రతి పౌరుడు బాధ్యతలను గుర్తిరిగి తెలంగాణ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య అల్వాల రవి పిలుపునిచ్చారు. మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయంలో మంగళవారం జరిగిన ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా జెండాను ఆవిష్కరించి విద్యార్థులను అధ్యాపకులను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఓ ఎస్ డి ఆచార్య కొప్పుల అంజిరెడ్డి, ఆచార్య రేఖ, ఆచార్య ఆకుల రవి, డా ప్రేమ్ సాగర్ , డా మారం వెంకటరమణారెడ్డి, డా దోమల రమేష్, ఆచార్య వసంత, డా రూప, డా మిరియాల రమేష్, తదితర అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా స్థానిక ప్రభుత్వ కార్యాలయాలలో అధికారులు మంగళవారం జాతీయ పతాకావిష్కరణ చేశారు.. ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ సుధాకర్, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ వెంకటేశ్వరరావు, ఉపాధి హామీ కార్యాలయంలో యాదయ్య పంచాయతీరాజ్ కార్యాలయంలో డి ఈ ప్రకాష్, మహిళా సమాఖ్య కార్యాలయంలో ఏపీఎం శ్రీదేవి గ్రామపంచాయతీ లో కార్యదర్శి ఎం డి సుభాన్ లు జెండా ను ఎగురవేసి తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ ఘనతను చాటారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి దూదిమెట్ల సత్తయ్య, మాజీ ఎంపీటీసీలు పాశం శ్రీనివాస్ రెడ్డి, పుల్లెంల ముత్తయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జెర్రిపోతుల భరత్,కాంగ్రెస్ పార్టీ నాయకులు సట్టు సత్తయ్య, పుల్లెంల శ్రీనివాస్, పుల్లెంల అచ్చాలు, వడ్డగోని నరసింహ,ఇడుకుల సంపత్ కుమార్,రెవిన్యూ ఇన్స్పెక్టర్ తరణ్ కుమార్,ఉపాధి హామీ ఎపిఓ యాదయ్య, ఈసీ రాంబాబు, టీ ఏ లు శ్రీను,కృష్ణవేణి తాసిల్దార్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చండూరు : మండలంలోని కొండాపురం గ్రామంలో ఎంపీ యుపిఎస్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో మంగళవారం తెలంగాణ విలీన ఉత్సవ, ప్రజా పాలన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు భూతం ముత్యాలు , ఉపాధ్యాయులు భద్రయ్య, వి.భగవంతు రెడ్డి, కే. రామకృష్ణ, చండూరు ఐటీఆర్ ప్రమీల పాల్గొన్నారు.

మండల వ్యాప్తంగా ప్రజా పాలన దినోత్సవం వేడుకలు మంగళవారం అధికారులు ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. మున్సిపల్ ఆఫీసులో చైర్ పర్సన్ తో కల చంద్రకళ వెంకన్న, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ దశరథ , ఎంపీడీవో కార్యాలయంలో ఇన్చార్జి ఎంపీడీవో మాధవరెడ్డి,పోలీస్ స్టేషన్లో సీఐ వెంకటయ్య, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ మాసరాజు, కోపరేటివ్ బ్యాంకులో సింగిల్ విండో చైర్ పర్సన్ కోడి సుష్మ వెంకన్న, ల తోపాటు అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో సంబంధిత అధికారులు స్పెషల్ ఆఫీసర్లు జెండా ఆవిష్కరించి వందనం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ దోటి సుజాత వెంకటేష్ యాదవ్, కౌన్సిలర్లు కోడి వెంకన్న, అనపర్తి శేఖర్, కో ఆప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మర్రిగూడ : రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలను మంగళవారం మండలంలోని పలు ప్రభుత్వ కార్యాలయాల్లో , గ్రామ పంచాయతీలలో ఘనంగా నిర్వహించారు.మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ బక్క శ్రీనివాసులు,ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో జి.మున్నయ్య ఆయా గ్రామాలలోని గ్రామపంచాయతీ కార్యాలయాల్లో పంచాయతీ కార్యదర్శులు జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ తారకరామన్,సూపరిండెంట్ సయ్యద్ యాకుబ్,పలు శాఖల అధికారులు,కార్యాలయ సిబ్బంది,ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు,తదితరులు పాల్గొన్నారు.

చిట్యాల : ప్రజా పాలన దినోత్సవ కార్యక్రమాన్ని పురస్కరించుకొని చిట్యాల మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో మంగళవారం జాతీయ జెండాను ఎగురవేశారు. పట్టణ కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజాం నియంతృత్వ పాలన నుండి తెలంగాణ విముక్తి పొందిన రోజని అన్నారు. నేడు తెలంగాణ రాష్ట్రం భారతదేశంలోనే అభివృద్ధి చెందిన రాష్ట్రంగా ఉందన్నారు. తెలంగాణ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు .ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు బెల్లి సత్తయ్య, కోనేటి కృష్ణ ,రెముడాల లింగస్వామి, వివిధ పార్టీల నాయకులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కేతపల్లి : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విశిష్టంగా జరుపుతున్న ప్రజాపాలన దినోత్సవం ను మంగళవారం మండలంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ ఎస్ మధుసూదన్ రెడ్డి మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో ఎంపీడీవో బి శ్రీనివాస్ రావు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు డాక్టర్ అర్చన వ్యవసాయ సహకార సంఘం నందు సీఈఓ నరసయ్య స్థానిక పోలీస్ స్టేషన్ నందు ఎస్ఐ శివతేజ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఆయా కార్యక్రమంలో వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

తుర్కపల్లి:మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు చాడ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం దినోత్సవం సందర్భంగా జాతీయ పతకాని ఆవిష్కరించడం జరిగింది .వారు మాట్లాడుతూ.. తెలంగాణకు స్వాతంత్రం వచ్చిన 1948 సెప్టెంబర్ 17 రోజును నిజాం నుంచి విమోచన వచ్చిందని ఆనాడు జరిగిన పోరాటంలో పురుడు పోసుకోలేని,గుర్తు జెండా లేని,తెలంగాణకు పోరాట సమయంలో ఎలాంటి సంబంధం భాగస్వామ్యం ఇది స్వాతంత్రం కాదు. విమోచన దినమని,ఆనాడు రజాకార్లు చేసిన అకృత్యాలకు, అరాచకాలకు మతం రంగు పూసి ప్రజల మధ్యన విద్వేషాలను రెచ్చగొట్టడానికి విచ్ఛిన్నకర శక్తులు చేస్తున్న ప్రయత్నాలను,పోరాటాలకు వారసులైన కాంగ్రెస్ నాయకులు తిప్పి కొట్టాలి అదేవిధంగా నిజాం రాజ్యం నుంచి తెలంగాణ వజ్రోత్సవాలు గర్వంగా, గౌరవంగా ఉండాలి తప్ప ప్రజల మనసులను గాయాలు చేసే విధంగా ఉండొద్దు. ఆనాడు జరిగిన పోరాటంలో పాల్గొన్న పోరాటయోధులను,దేశానికి స్వాతంత్రం తీసుకు వచ్చిన కాంగ్రెస్ పార్టీ రైతులకు భూమి హక్కు కల్పించిందన్నారు. స్వాతంత్రం వచ్చిన తర్వాత జాగిర్దారులు పటేళ్ల పట్వారిలు భూస్వాముల వద్ద వేల ఎకరాలు ఉన్న భూమిని దున్నేవాడికే భూమి హక్కు కల్పించాలని 1952 సంవత్సరంలో ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణారావు తెలంగాణ టెన్ న్సీ యాక్టు తీసుకొచ్చి మొట్టమొదటిసారిగా దేశంలో కాంగ్రెస్ భూ పంపిణీ చేసిందని గుర్తు చేశారు. దేశానికి, తెలంగాణకు కాంగ్రెస్ పార్టీ నే స్వాతంత్రం తీసుకువచ్చిందన్నారు.60 ఏళ్ల తెలంగాణ కలను కూడా కాంగ్రెస్ పార్టీ నే నెరవేర్చింది కొనియాడారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ధనవత్ శంకర్ నాయక్,ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ చైతన్య మహేందర్ రెడ్డి,డీసీసీ ఉపాధ్యక్షుడు ధనవత్ భాస్కర్ నాయక్,%శావీజ% డైరెక్టర్ పట్టు నాయక్,సీనియర్ నాయకులు వెంకన్న,సెటయ్య,మాజీ ఎంపీటీసీ ధనవత్ మోహన్ బాబు,మండల ఉపాధ్యక్షుడు భూక్య రాజారాం నాయక్,మండల నాయకులు మైహిపాల్ రెడ్డి, మల్లేష్,సోమల వెంకటేష్, సముద్రాల వెంకటేష్ సురేందర్ నాయక్,వినోద్ నాయక్,జగదీష్,దుప్ సింగ్,ఆలేరు అధ్యక్షులు నిఖిల్ గౌడ్,యూత్ నాయకులు వలపు రమేష్,తదితరులు పాల్గొన్నారు

రాజాపేట: ప్రజా పాలన దినోత్సవ వేడుకలలో భాగంగా రాజపేట మండల కేంద్రంలో సెప్టెంబర్ 17 సందర్భంగా మంగళవారం ఇందిరా గాంధీ విగ్రహం వద్ద జాతీయ జెండాను రాజపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఐరేని నవీన్ కుమార్ ఎగురవేశారు. ఈ సందర్భంగా కార్యక్రమం విశిష్టతను నవీన్ కుమార్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మహేందర్ గౌడ్, రాజపేట తాజా మాజీ సర్పంచ్ ఆడెపు ఈశ్వరమ్మ శ్రీశైలం, నాయకులు గోల్కొండ శివప్రసాద్, బచ్చలి సత్యం, కుమ్మరి శంకర్, కాకల కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

భువనగిరి కలెక్టరేట్: తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా భువనగిరి మహిళా పోలీస్ స్టేషన్ లో మంగళవారం ఇన్స్పెక్టర్ అర్జునయ్య జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్ ఐ బత్తిని రాములు, ఏఎస్ఐ నుస్రత్ అలీ, కానిస్టేబుల్ హరికృష్ణ, మహిళా కానిస్టేబుల్స్ రజిత, రజియా, ప్రియాంకలు పాల్గొన్నారు.

మోటకొండూర్: ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఆదేశాల మేరకు మూటకొండూర్ గ్రామ శాఖ అధ్యక్షులు అనంతుల నవీన్ రెడ్డి ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలో పార్టీ కార్యాలయం నందు జాతీయ జెండా ఆవిష్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వంగపల్లి మహేందర్ మాజీ మండల అధ్యక్షులు. సిరబోయిన మల్లేష్ యాదవ్, అనంతుల ఎల్లారెడ్డి, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ వంగపల్లి శ్రీనివాస్, మాజీ పట్టణ అధ్యక్షులు రేగు చంద్రశేఖర్, యువజన కాంగ్రెస్ నాయకులు బుగ్గ శ్రీనివాస్, జంపాల నాగచందర్, భూమండ్ల బంగారి, రేగు రమేష్, జంగవెల్లి రాజశేఖర్, గవ్వల సిద్దులు, సీనియర్ నాయకులు ఎగ్గిడి వెంకటయ్య, జీవీలికపల్లి రాములు, %క్మీమీఖజ% మండల అధ్యక్షుడు కొల్లూరి బిక్షపతి, మర్రికుక్కల గణేష్, గంజి గణేష్ రెడ్డి, నల్ల మహేందర్ రెడ్డి, బీరకాయల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆలేరు టౌన్: ప్రజాపాలన దినోత్సవంలో భాగంగా ఆలేరు మండల కేంద్రంలో, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో, ఎంపీడీవో సత్య ఆంజనేయ ప్రసాద్ జెండా ఆవిష్కరించారు. మండలంలోని కొలనుపాక గ్రామపంచాయతీ, కొల్లూరు గ్రామపంచాయతీ ల లో, ఇతర గ్రామపంచాయతీలలో సంబంధిత అధికారులు జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ సిహెచ్ రమేష్, ఘన గాని శశికాంత్, వానరాశి సాయిల్, గ్రామపంచాయితీ. కారోబార్ రమేష్ ,అంగన్వాడీ టీచర్లు జనగాం సుధారాణి వి బి కే కొంతం రజిత, మిట్టపల్లి పావని , కోటగిరి భాగ్య తదితరులు పాల్గొన్నారు.**నవ**

తుర్కపల్లి:మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు చాడ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం దినోత్సవం సందర్భంగా జాతీయ పతకాని ఆవిష్కరించడం జరిగింది .వారు మాట్లాడుతూ.. తెలంగాణకు

స్వాతంత్రం వచ్చిన 1948 సెప్టెంబర్ 17 రోజును నిజాం నుంచి విమోచన వచ్చిందని ఆనాడు జరిగిన పోరాటంలో పురుడు పోసుకోలేని,గుర్తు జెండా లేని,తెలంగాణకు పోరాట సమయంలో ఎలాంటి సంబంధం భాగస్వామ్యం ఇది స్వాతంత్రం కాదు. విమోచన దినమని,ఆనాడు రజాకార్లు చేసిన అకృత్యాలకు, అరాచకాలకు మతం రంగు పూసి ప్రజల మధ్యన విద్వేషాలను రెచ్చగొట్టడానికి విచ్ఛిన్నకర శక్తులు చేస్తున్న ప్రయత్నాలను,పోరాటాలకు వారసులైన కాంగ్రెస్ నాయకులు తిప్పి కొట్టాలి అదేవిధంగా నిజాం రాజ్యం నుంచి తెలంగాణ వజ్రోత్సవాలు గర్వంగా, గౌరవంగా ఉండాలి తప్ప ప్రజల మనసులను గాయాలు చేసే విధంగా ఉండొద్దు. ఆనాడు జరిగిన పోరాటంలో పాల్గొన్న పోరాటయోధులను,దేశానికి స్వాతంత్రం తీసుకు వచ్చిన కాంగ్రెస్ పార్టీ రైతులకు భూమి హక్కు కల్పించిందన్నారు. స్వాతంత్రం వచ్చిన తర్వాత జాగిర్దారులు పటేళ్ల పట్వారిలు భూస్వాముల వద్ద వేల ఎకరాలు ఉన్న భూమిని దున్నేవాడికే భూమి హక్కు కల్పించాలని 1952 సంవత్సరంలో ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణారావు తెలంగాణ టెన్ న్సీ యాక్టు తీసుకొచ్చి మొట్టమొదటిసారిగా దేశంలో కాంగ్రెస్ భూ పంపిణీ చేసిందని గుర్తు చేశారు. దేశానికి, తెలంగాణకు కాంగ్రెస్ పార్టీ నే స్వాతంత్రం తీసుకువచ్చిందన్నారు.60 ఏళ్ల తెలంగాణ కలను కూడా కాంగ్రెస్ పార్టీ నే నెరవేర్చింది కొనియాడారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ధనవత్ శంకర్ నాయక్,ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ చైతన్య మహేందర్ రెడ్డి,డీసీసీ ఉపాధ్యక్షుడు ధనవత్ భాస్కర్ నాయక్,%శావీజ% డైరెక్టర్ పట్టు నాయక్,సీనియర్ నాయకులు వెంకన్న,సెటయ్య,మాజీ ఎంపీటీసీ ధనవత్ మోహన్ బాబు,మండల ఉపాధ్యక్షుడు భూక్య రాజారాం నాయక్,మండల నాయకులు మైహిపాల్ రెడ్డి, మల్లేష్,సోమల వెంకటేష్, సముద్రాల వెంకటేష్ సురేందర్ నాయక్,వినోద్ నాయక్,జగదీష్,దుప్ సింగ్,ఆలేరు %చీఖక్మీ% అధ్యక్షులు నిఖిల్ గౌడ్,యూత్ నాయకులు వలపు రమేష్,తదితరులు పాల్గొన్నారు

రాజాపేట: ప్రజా పాలన దినోత్సవ వేడుకలలో భాగంగా రాజపేట మండల కేంద్రంలో సెప్టెంబర్ 17 సందర్భంగా మంగళవారం ఇందిరా గాంధీ విగ్రహం వద్ద జాతీయ జెండాను రాజపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఐరేని నవీన్ కుమార్ ఎగురవేశారు. ఈ సందర్భంగా కార్యక్రమం విశిష్టతను నవీన్ కుమార్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మహేందర్ గౌడ్, రాజపేట తాజా మాజీ సర్పంచ్ ఆడెపు ఈశ్వరమ్మ శ్రీశైలం, నాయకులు గోల్కొండ శివప్రసాద్, బచ్చలి సత్యం, కుమ్మరి శంకర్, కాకల కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

భువనగిరి కలెక్టరేట్: తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా భువనగిరి మహిళా పోలీస్ స్టేషన్ లో మంగళవారం ఇన్స్పెక్టర్ అర్జునయ్య జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్ ఐ బత్తిని రాములు, ఏఎస్ఐ నుస్రత్ అలీ, కానిస్టేబుల్ హరికృష్ణ, మహిళా కానిస్టేబుల్స్ రజిత, రజియా, ప్రియాంకలు పాల్గొన్నారు.

మోటకొండూర్: ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఆదేశాల మేరకు మూటకొండూర్ గ్రామ శాఖ అధ్యక్షులు అనంతుల నవీన్ రెడ్డి ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలో పార్టీ కార్యాలయం నందు జాతీయ జెండా ఆవిష్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వంగపల్లి మహేందర్ మాజీ మండల అధ్యక్షులు. సిరబోయిన మల్లేష్ యాదవ్, అనంతుల ఎల్లారెడ్డి, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ వంగపల్లి శ్రీనివాస్, మాజీ పట్టణ అధ్యక్షులు రేగు చంద్రశేఖర్, యువజన కాంగ్రెస్ నాయకులు బుగ్గ శ్రీనివాస్, జంపాల నాగచందర్, భూమండ్ల బంగారి, రేగు రమేష్, జంగవెల్లి రాజశేఖర్, గవ్వల సిద్దులు, సీనియర్ నాయకులు ఎగ్గిడి వెంకటయ్య, జీవీలికపల్లి రాములు, %క్మీమీఖజ% మండల అధ్యక్షుడు కొల్లూరి బిక్షపతి, మర్రికుక్కల గణేష్, గంజి గణేష్ రెడ్డి, నల్ల మహేందర్ రెడ్డి, బీరకాయల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆలేరు టౌన్: ప్రజాపాలన దినోత్సవంలో భాగంగా ఆలేరు మండల కేంద్రంలో, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో, ఎంపీడీవో సత్య ఆంజనేయ ప్రసాద్ జెండా ఆవిష్కరించారు. మండలంలోని కోలనుపాక గ్రామపంచాయతీ, కొల్లూరు గ్రామపంచాయతీ ల లో, ఇతర గ్రామపంచాయతీలలో సంబంధిత అధికారులు జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ సిహెచ్ రమేష్, ఘన గాని శశికాంత్, వానరాశి సాయిల్, గ్రామపంచాయితీ. కారోబార్ రమేష్ ,అంగన్వాడీ టీచర్లు జనగాం సుధారాణి వి బి కే కొంతం రజిత, మిట్టపల్లి పావని , కోటగిరి భాగ్య తదితరులు పాల్గొన్నారు.

గంజాయి విక్రయదారుడు అరెస్ట్

నవతెలంగాణ-భువనగిరి

జిల్లా ప్రోహిబిషన్, ఎక్సైజ్ అధికారి ఎస్. సైదులు ఆదేశాల మేరకు డిటిఎఫ్ భువనగిరి ఎక్సైజ్ టీం సోమవారం ముందస్తు సమాచారం మేరకు భువనగిరి పట్టణంలోని జంఖాన్ గూడలోని ఓ ఇంటిలో నెం. 2-5-73 గల ఒక ఇంటిలో సోదాలు నిర్వహించారు. ఇంటిలో గంజాయి విక్రయిస్తున్న ఖోస్లాపార, సబ్దాల్పూర్ గ్రామం, మాల్దా జిల్లా, పశ్చిమ బెంగాల్ రాష్ట్రమునకు చెందిన జహీర్ షేక్ను అదుపులోకి తీసుకున్నారు. అతని నుండి సుమారుగా వంద గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకుని తదుపరి చర్యల నిమిత్తం అతన్ని భువనగిరి స్టేషన్ లో ఎక్సైజ్ ఎస్సై కి అప్పగించగా అతని పై కేసు నమోదు చేశారు. కోర్టులో హాజరుపరిచి రిమాండుకి పంపినట్టు తెలిపారు. ఈ సోదాలలో డిటిఫ్ ప్రోహిబిషన్, ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ రాధా క్రిష్ణ మరియు వారి సిబ్బంది పాల్గొన్నారు. మత్తు పదార్థాలు సేవించడం నిల్వ ఉంచడం నేరం ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి సైదులు. భువనగిరి ఎక్సైజ్ స్టేషన్ పరిదధిలో ఎవరైనా అక్రమంగా గంజాయిని విక్రయించిన, నిల్వ వుంచిన, మాదకద్రవ్యాలను మత్తు పదార్థాలను సేవించడం నేరం అలాంటి వారి పై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీస్కుకోవడం జరుగుతుంది అని జిల్లా ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి ఎస్. సైదులు తెలిపారు.

కార్యకర్తలకు అండగా బీఆర్ఎస్

• మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్

నవతెలంగాణ- చివ్వెంల

: కార్యకర్తలకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని మాజీ ఎంపీ బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు బడుగుల లింగయ్య యాదవ్ అన్నారు. మంగళవారం మండలం లోని వట్టి ఖమ్మం పహాడ్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మట్టపల్లి నరసమ్మ రెండు రోజుల క్రితం



మరణించారు.. ఆమె కుటుంబ సభ్యులను పార్టీ నాయకులతో కలిసి పరామర్శించారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ వై. వెంకటేశ్వర్లు, మాజీ గ్రంథాలయ కమిటీ చైర్మన్ నిమ్మల శ్రీనువాసు గౌడ్, మాజీ ఎంపీపీలు నరసింహారావు, నెమ్మది భిక్షం, ప్రభాకర్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ జీడీ బిక్షం, నాయకులు పాల్గొన్నారు.

లడ్డూను దక్కించుకున్న మాజీ వైస్ ఎంపీపీ బద్దుల ఉమా రమేష్



నవతెలంగాణ-రామన్నపేట

మండలంలోని బోగారం గ్రామంలో మహాత్మా గాంధీ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నెలకొల్పిన గణేష్ మండపంలో సోమవారం రాత్రి నిర్వహించిన లడ్డు వేలం పాటలో మాజీ వైస్ ఎంపీపీ బద్దుల ఉమా రమేష్ లడ్డు వేలంపాటలో పాల్గొని 21,116 రూపాయలకు దక్కించుకున్నారు. ఈ సందర్భంగా శాలువా కప్పి లడ్డును అందజేసి, డప్పు వాద్యాల మధ్య ఇంటి వరకు పంపించా రు. ఈ కార్యక్రమంలో నాయకులు అంతటి మల్లేష్, కూనూరు శ్రీనివాస్, చెరుకు రాజు, రాంబాబు, ఆంజనేయులు, శ్రీకాంత్, అశోక్, సునీల్, నాని, ప్రవీణ్, నిరంజన్, లక్ష్మీ నారాయణ పాల్గొన్నారు.

రాజీవ్ గాంధీ విగ్రహం పెట్టడం సరికాదు

నవతెలంగాణ- తుంగతుర్తి



తెలంగాణ ఆత్మ గౌరవానికి ప్రతీకైన అంబేద్కర్ తెలంగాణ సచివాలయం ముందు ఒక పార్టీకి సంబంధించిన నేత విగ్రహాన్ని పెట్టడం సమంజసం కాదని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు తాటికొండ సీతయ్య అన్నారు..తెలంగాణ తల్లి విగ్రహం పెట్టకుండా కాంగ్రెస్ ప్రభుత్వం రాజీవ్ గాంధీ విగ్రహం పెట్టడాన్ని నిరసిస్తూ కేటీఆర్ ఇచ్చిన పిలుపుమేరకు మంగళవారం మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించి మాట్లాడారు.అమరవీరుల మధ్యలో ఒక పార్టీకి సంబంధించిన రాజీవ్ గాంధీ విగ్రహం పెట్టడం బాధాకరమన్నారు. సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పెద్దలను ప్రసన్నం చేసుకోవడానికి రాజీవ్ విగ్రహం పెట్టారని అన్నారు. గతంలో ఈ ప్రాంతంలోనే కెసిఆర్ తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటుకు నిర్ణయించారని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గుండగాని రాములు గౌడ్,మండల నాయకులు గుడిపాటి వీరయ్య,మల్లెపాక వెంకన్న,మల్యాలా రాములు,కడారి దాసు,మట్టిపెల్లి వెంకట్,దశరద ,యాకన్న, దూదిగాని లింగయ్య,పట్టణ అధ్యక్షులు గోపగాని శ్రీనివాస్,కొండగడుపుల వెంకటేష్, పులుసు ఉప్పలయ్య, కొల్లూరి మహేందర్, గుగులోతు మోహన్ లాల్, గోపగాని వెంకన్న పాల్గొన్నారు.

విద్యా రంగ సమస్యలను పరిష్కరించాలని తహసీల్దార్‌కు వినతి

నవతెలంగాణ -దేవరకొండ

విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మంగళవారం తసీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం డివిజన్ కార్యదర్శి బుడిగ వెంకటేష్ మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వ విద్యను పెడ చవు నా పెడుతూ విద్యను విస్మరిస్తుందన్నారు .విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన మోటార్ సైకిల్ యాత్రలో ఎస్ఎఫ్ఐ దృష్టికి వచ్చినటువంటి సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ బడుగు బలహీన వర్గా విద్యార్థులను ఆదుకునే విధంగా చర్యలు చేపట్టాలని, లేనియెడల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు జునైదు, శివకుమార్, నూతన్, సాయి అంజేశ్వర్,వికాస్, బన్నీ, ముజాహైకిర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ శాఖలో నూతన ఆర్టిజన్ జేఏసీ కమిటీ ఏర్పాటు

నవ తెలంగాణ-సూర్యాపేట

జిల్లాలోని విద్యుత్ ఆర్టిజన్ లు నూతన జేఏసీ ని ఏర్పాటు చేశారు. తమ సమస్యలను పరిష్కరించుకునేందుకు ఈ కమిటీని ఏర్పాటు చేసుకున్నారు. సూర్యాపేట ,హుజూర్నగర్ డివిజన్లతో కూడిన జేఏసీ జిల్లా కమిటీ జిల్లా అధ్యక్షులు గా తిరుమలగిరి మండల కేంద్రానికి చెందిన మేడే మారయ్య ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మంగళవారం స్థానికంగా జరిగిన సమావేశంలో నూతన అధ్యక్షులు మాట్లాడుతూ కార్మికులకు కన్వర్షన్ వర్తింపచేయాలని అయన ప్రభుత్వాన్ని కోరారు . ఈ కార్యక్రమం లో కన్వీనర్ కొండా నకులుడు, వైస్ చైర్మన్ చిన్నపాంగి తిరుపయ్య, కో కన్వీనర్ అక్కినపల్లి శ్రీశైలం, ఆర్గనైజింగ్ సెక్రటరీ పొన్నాల రవీందర్ రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ హరిదాసు, సత్యంబాబు, గౌరవ అధ్యక్షులు షేక్ జావీద్ తదితరులు పాల్గొన్నారు.

దొంగకు పులిహోర తినిపించి దేహశుద్ధి చేసిన యువకులు



నవతెలంగాణ -నార్కట్‌పల్లి

మండల పరిధిలోని ఎల్లారెడ్డిగూడెంలో ఇళ్లల్లో చోరీలకు పాల్పడుతున్న యువకుడు గణేష్ ను మంగళవారం పట్టుకొని దేహశుద్ధి చేసిన సంఘటన చోటుచేసుకుంది. సోమవారం రాత్రి హనుమాన్ గుడిలో దొంగతనానికి పాల్పడుతుండగా ఆ గ్రామ యువకులు గణేష్ ను పట్టుకొని బంధించారు. దొంగతనానికి ఎందుకు పాల్పడుతున్నావని దేహశుద్ధి చేస్తుండగా ఆకలి వేస్తుందని చెప్పిన యువకుడుకి పులిహొర తినిపించి.దేహశుద్ధి చేసి స్థానికులు పోలీసులకు అప్పగించారు.

అంతర్జాతీయ ఫెన్సింగ్ క్రీడలో ప్రతిభ చాటిన షేక్ ఫౌజియా

నవతెలంగాణ - చండూరు



మండలంలోని బంగారిగడ్డ గ్రామానికి చెందిన షేక్ ఫౌజియా చిన్నతనంలో హకీంపేట స్పోర్ట్స్ స్కూల్లో విద్యనభ్యసించింది. న్యూఢిల్లీలో ఈనెల 14, 15 తేదీల్లో అంతర్జాతీయ ఫెన్సింగ్ పోటీలు ఇందిరా గాంధీ స్టేడియంలో జరిగిన పోటీల్లో భారతదేశం తరఫున తలపడి 24వ స్థానంలో నిలిచింది. ఫోయిల్ ఉమెన్స్ సాటిలైట్ టోర్నమెంట్ క్రీడల్లో పాల్గొన్న షేక్ ఫౌజియా వరంగల్ సివిల్ కానిస్టేబుల్ గా శిక్షణ పొందుతున్నారు. తనకి ఇంతటి సహాయ సహకారాలు అందించిన సివిల్ కానిస్టేబుల్ ట్రైనీ పూజ ఇంజారపు కి కృతజ్ఞతలు తెలిపారు. వారి సహకారం వల్లనే నేను అంతర్జాతీయ స్థాయిలో పోటీలో పాల్గొన్నానని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు.

సాయుధ రైతంగ పోరాటంతోనే నైజాము లొంగుబాటు

- సీపీఐ జాతీయ కమిటీ సభ్యులు పల్లా వెంకటరెడ్డి



నవతెలంగాణ- మునుగోడు

భూమి భక్తీ విముక్తి కోసం వెట్టిచాకి రద్దు కోసం సాగిన సాయుధ రైతాంగ పోరాట తోనే నైజాము లొంగిపోయినాడు అని సిపిఐ జాతీయ కమిటీ సభ్యులు పళ్ళ వెంక రెడ్డి అన్నారు. మంగళవారం సాయుధ పోరాటానికి కేంద్రమైన పలివెల గ్రామంలో సాయి దంపతులను వార్షికోత్సవాల ముగింపు సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆ గ్రామంలో తెలంగాణ సాయుధ పోరాట యోధులు బచ్చిరెడ్డి గుర్నాథ్ రెడ్డి , జగన్మోహన్ రెడ్డి , పెద్దులు, సత్తిరెడ్డి రెడ్డి , మల్ల రాములు విగ్రహాలకు స్తూపాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు . ఈ సందర్భంగా పల్లా వెంకటరెడ్డి మాట్లాడుతూ నైజాం రాక్షస రజాకార్లు గ్రామాలపై ప్రజలని హత్యలు మానభంగాలు ప్రజలను పీల్చి పిప్పిచేస్తూ గ్రామాలలో భూస్వాములు పటేల్ పట్వారిలు దొరలు నైజాం తొత్తులుగా ఉండేవారు దొడ్డి కొమరయ్య అమరత్వం చాకలి ఐలమ్మ పోరాటంతో తెలంగాణ అగ్ని ఘనంగా మారినది సాయుధ పోరాటంతో సంబంధం లేని బిజెపి విమోచన పేరుతో ప్రజలను గందరగోళపరుస్తుందని అన్నారు . జిల్లా కార్యదర్శి నెల్లి కంటి సత్యం మాట్లాడుతూ పలివెల గడ్డ పోరాట కేంద్రమై రజాకారులని తిప్పి కొట్టిన మట్టి మనుషుల పోరాటం ఈ పోరాటాన్ని పునికి పుచ్చుకున్న సిపిఐ అనేక ప్రజా ఉద్యమాలకు నాయకత్వం వహిస్తూ అమరవీరులను స్మరిస్తూ ఆర్థిక అసమానతలు సామాజిక న్యాయం కోసం పోరాడాలని అన్నారు చరిత్రను వక్రీకరణ చేస్తూ బిజెపి రాజకీయ దురుద్దేశంతో ప్రయత్నిస్తుందన్నారు పలివెలలో సిపిఐ జెండాని సీనియర్ నాయకుడు రత్నాకర్ రావు ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో సాయుధ పోరాట అమరవీరుల కుటుంబాలు లికెవి సునీల్ రెడ్డి ప్రభాకర్ రెడ్డి ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు కే శ్రీనివాస్ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జి రామచంద్రం టి వెంకటేశ్వర్లు ఎన్ రామలింగయ్య బులుగూరి నరసింహ మండల పార్టీ కార్యదర్శి చాపల శీను నల్లపు రాజు సతీష్ బుక్షం రెడ్డి చలపతి లాలు గోస్కొండ లింగయ్యజగన్ సంజీవ్ గ్రామ శాఖ కార్యదర్శి కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

చిట్యాల : సాయిధ పోరాట స్ఫూర్తితో యువత ప్రజా సమస్యలపై అనునిత్యం అలుపెరుగని పోరాటం చేయాలని సిపిఐ జిల్లా కమిటీ సభ్యులు బొడిగె సైదులు అన్నారు. తెలంగాణ సాయుధ రైతంగ పోరాట వారోత్సవాల ముగింపు సందర్భంగా మంగళవారం గుండ్రంపల్లి అమరవీరుల స్థూపం వద్ద సిపిఐ పతాకాని ఎగరవేశారు ఈ కార్యక్రమంలో జిల్లా సత్యం, బొడిగె బక్క శెట్టి,సీమ అంజయ్యఏర్పుల రాములు జిల్లా లింగస్వామి దుబ్బ విగ్నేష్ చెరుకు వెంకటేశం రెడపాక శేఖర్ రత్నం లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

క్లాక్ టవర్: విమోచనం పేరుతో బిజెపి సభలు పెట్టడం ప్రజలను మోసం చేయడమే. సీపీఐ జిల్లాకార్యదర్శి నెల్లి కంటి సత్యం అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట దినోత్సవాన్ని మంగళవారం ఆ పార్టీ జిల్లా కార్యాలయంలో నిర్వహించారు. జాతీయ జెండాను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. తెలంగాణ సాయుధ పోరాటం 4000 మంది అమరుల త్యాగాలతో ఎరుపెక్కిందన్నారు. ఈ పోరాటం ఒక మహోజ్వల చరిత్రని అన్నారు సాయుధ పోరాటంతో సంబంధం లేని బీజేపీ విమోచనం పేరుతో సభలు పెట్టడం సిగ్గుచేటునున్నారు .ఆనాడు నైజాముకు తొత్తులుగా ఉన్న భూస్వాములు జాగిర్దారులు దొరలు ప్రజల రక్త మాంసాలని పీల్చి పిప్పి చేసిన వారసులు బీజేపీ అని అన్నారు. సాయిధ పోరాట చరిత్రని పాఠ్యాంశంలో పెట్టాలని రాష్ట్ర ప్రభుత్వం స్పష్టంగా సాయుధ పోరాట దినాన్ని అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ సీనియర్ నాయకులు మల్లెపల్లి ఆదిరెడ్డి ,జిల్లా పార్టీ సహాయ కార్యదర్శి లోడింగి శ్రావణ్ కుమార్ ,జిల్లా కార్యవర్గ సభ్యులు పబ్బు వీరస్వామి, పట్టణ కార్యదర్శి రమేష్ లెనిన్ ,ముత్యాలు పండరి వీరయ్య ,తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్ : హైదరాబాద్ స్టేట్ పై పటేల్ యూనియన్ సైన్యాలు కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంపై, ప్రజలపై ఊచకోత కోసిందని, తెలంగాణ ప్రజల పోరాట చరిత్రకు, సాధించుకున్న విజయాలకు విద్రోహమే జరిగిందని అది చారిత్రక సత్యమని ఏ. ఐ.కె.ఎం.ఎస్.రాష్ట్ర సహాయ కార్యదర్శి మండారి డేవిడ్ కుమార్ అన్నారు. మంగళవారం స్థానిక యానాల మల్లారెడ్డి స్మారక భవనంలో ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు జ్వాల వెంకటేశ్వర్లు అధ్యక్షతన తెలంగాణ విద్రోహ దినాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అంబటి చిరంజీవి, ఉపాధ్యక్షుడు సిలువేరు జానయ్య,సహాయ కార్యదర్శి బీరెడ్డి సత్తిరెడ్డి, కోశాధికారి అంబటి వెంకటేశం, నాయకులు కల్లూరి అయోధ్య కుంభం వెంకటేశం, అనంతరెడ్డి, ఉపేంద్ర పాల్గొన్నారు.



ముమ్మాటికి విద్రోహ దినమే

నూతనకల్ : సెప్టెంబర్ 17 తెలంగాణ విలీనం,విమోచన కాదు. విద్రో హ దినమే ఐఎఫ్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి గంట నాగయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో నల్లజెండాలతో సిపిఐ (ఎం.ఎల్) న్యూ డెమోక్రసీ, ఐఎఫ్‌టియు ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ స్టేట్ పై పటేల్ యూనియన్ సైన్యాలు కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంపై ప్రజలపై దాడి చేసి, ఊచ కోత కోసి తెలంగాణ ప్రజల పోరాట చరిత్రకు, సాధించుకున్న విజయాలకు విద్రోహమే జరిగిందన్నారు. 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ స్టేట్ పై నెహ్రూ, పటేల్ సైన్యాల బలవంతంగా దేశంలో విలీనం చేశారని అన్నారు.మహత్తర తెలంగాణ సాయుధ రైతంగా పోరాటంను వివిధ రాజకీయ పార్టీలు తమ స్వార్థపూరిత రాజకీయ ప్రయోజనాల కోసం చరిత్రను వక్రీకరిస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా ఉపాధ్యక్షులు పెద్దింటి రంగారెడ్డి, ఐఎఫ్ టి యు జిల్లా ఉపాధ్యక్షులు కునుకుంట్ల సైదులు, పి వై ఎల్ జిల్లా ఉపాధ్యక్షులు మున్న అశోక్, కూసు ఉప్పలయ్యా,సత్యం,క్రాంతి,సైదులు,సంజీవ్,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల బదిలీల్లో, పదోన్నతుల్లో అక్రమాలు

- టీఎస్ యుటీఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మిరియాల దామోదర్, ముక్కెర్ల యాదయ్య

నవతెలంగాణ-భువనగిరి అర్బన్

యాదాద్రి భువనగిరి జిల్లాల్లో జరిగిన ఉపాధ్యాయుల బదిలీల్లో, పదోన్నతుల్లో అక్రమాలు జరిగాయని టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మిరియాల దామోదర్, ముక్కెర్ల యాదయ్యలు బుధవారం ఒక ప్రకటనలో ఆరోపించారు. పదోన్నతులు పొందిన ఉపాధ్యాయులు 15 రోజుల్లోపు కొత్త పాఠశాలలో చేరాలని రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన నిబంధన ఉన్నప్పటికీ నిబంధనలకు విరుద్ధంగా గడువు ముగిసిన తర్వాత కొంతమంది ఉపాధ్యాయులు పాఠశాలలో చేరడం జరిగిందని, విదేశాలలో ఉండి పదోన్నతి పొంది నూతన పాఠశాలలో చేరని ఉపాధ్యాయుల వివరాలు తెలియపరచలేదన్నారు. నిర్ణీత గడువు ముగిసిన అనంతరం వారి స్థానాలను ఖాళీ చూపించలేదని అధికారులు అవలంబిస్తున్న చర్యల వలన అర్హత కలిగిన సాధారణ ఉపాధ్యాయులకు విద్యా వ్యవస్థకు తీవ్ర నష్టం జరిగిందన్నారు. విద్యాశాఖ అధికారులకు రాతపూర్వకమైన ,మౌఖికమైన ప్రాతినిధ్యాలు చేసినప్పటికీ పురోగతి లేదని తెలియజేశారు. ఉపాధ్యాయులకు నష్టం కలిగించి అక్రమాలకు పాల్పడిన విద్యాధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో విద్యాశాఖ కార్యాలయం ఎదుట ప్రత్యక్ష ఆందోళన కార్యక్రమం చేపడతామని తెలిపారు.

తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం

నవతెలంగాణ -క్లాక్ టవర్



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం ఎదురుగా తెలంగాణ తల్లి విగ్రహానికి బదులుగా రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ప్రతిష్టించినందుకు నిరసనగా మంగళవారం నల్లగొండ నాగార్జున కళాశాల వద్దగల తెలంగాణ తల్లి విగ్రహానికి బీఆర్ఎస్ నాయకులు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రజలకు తెలంగాణ తల్లి విగ్రహం ఒక స్ఫూర్తిదాయకమన్నారు. అహింసాయుతంగా జరిగిన తెలంగాణ ఉద్యమానికి ఊపిరి నింపి అడుగడుగునా ఉద్యమస్ఫూర్తిని కలిగించిందన్నారు. అలాంటి విగ్రహాన్ని కెసిఆర్ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించిన బిఆర్ అంబేద్కర్ సచివాలయ ఎదురుగా ప్రతిష్టించాలి అనుకున్నారని.. కానీ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి వ్యతిరేకంగా పనిచేసిన ప్రస్తుత ముఖ్యమంత్రి తెలంగాణ తల్లి విగ్రహం విలువ ప్రతిష్టను మసకబార్చారని తెలిపారు. తాము తిరిగి అధికారంలోకి రాగానే ఆ స్థానంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ప్రతిష్టిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు భువనగిరి దేవేందర్, మాజీ ఆర్వో మాలే శరణ్య రెడ్డి, కోఆప్షన్ సభ్యులు కొండూరు సత్యనారాయణ, విద్యార్థి విభాగం నాయకులు బొమ్మరబోయిన నాగార్జున ముదిరాజ్, జమాయిల్ ఖాద్రి,గుండ్రెడ్డి యుగంధర్ రెడ్డి,... నాయకులు..గంజి రాజేందర్, పొనుగోటి జనార్దన్ రావు , షబ్బీర్, వీరమల్ల భాస్కర్.. వెంకట్ రెడ్డి, ప్రణీత్, మాజీ సర్పంచ్ నారగోని నరసింహ, జగన్,నవీన్, గణేష్, పి సైదులు, బొజ్జ సైదులు,తదితరులు పాల్గొన్నారు.

దాతల సహకారం అభినందనీయం

నవతెలంగాణ, మిర్యాలగూడ రురల్

దాతల సహకారం అభినందనీయమని హెచ్ఎం శిరీష అన్నారు. మండలంలోని జప్తి వీరప్పగూడెంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాఠశాల విద్యార్థులకు మంచినీటి కొరతను తీర్చేందుకు ప్రముఖ పారిశ్రామికవేత్త గుడిపాటి నవీన్ 35వేల విలువ చేసే వాటర్ ఫిల్టర్ పాఠశాలకుబహూకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గుడిపాటి కోటయ్య, వై.దామోదర్ రెడ్డి, పి.జగదీశ్వర్ రెడ్డి, వి.మాధవి, టి.శ్రీనివాసరెడ్డి, డి.జలరాం, యన్. చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

నాటక సమాజాల సమైక్య జిల్లా ప్రధాన కార్యదర్శిగా ధనియాకుల

నవతెలంగాణ-పెన్‌పహాడ్

తెలంగాణ నాటక సమాజాల సమైక్య సూర్యాపేట జిల్లా కార్యనిర్వహణ ప్రధాన కార్యదర్శిగా మండలంలోని నాగులపాటి అన్నారం గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్టు ధనియాకుల వెంకటేశ్వర్లు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలంగాణ నాటక సమాజాల సమైక్య రాష్ట్ర ఉపాధ్యక్షులు సంఘము ఎన్నికల అధికారి పులి కృష్ణమూర్తి తెలిపారు. జిల్లా కేంద్రంలో ఆదివారం కిరాణా ఫాన్స్ మర్చంట్ కళ్యాణ మండపంలో నిర్వహించిన జిల్లా కమిటీ ఎన్నికల్లో వెంకటేశ్వర్లును ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ నాటక సమాజాల సమైక్య రాష్ట్ర ఉపాధ్యక్షులు ధర్మారి వెంకటేశ్వర్లు, బక్క పిచ్చయ్య, రాష్ట్ర సహాయ కార్యదర్శి గుంటి పిచ్చయ్య, నల్లగొండ జిల్లా కోశాధికారి పుల్లభట్ల లక్ష్మీనారాయణ శర్మ, ఆ సంఘం నూతన జిల్లా అధ్యక్షుడు గిలకత్తుల పుల్లయ్య గౌడ్, బాశపల్లి యాదగిరి, దాసరి సత్యం, తదితర జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాల్గొన్నారు.

విద్యార్థినికి నగదు ప్రోత్సాహక బహుమతి అందజేత

నవతెలంగాణ- చింతపల్లి

మండలంలోని గడియ గౌరారం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని చెట్టిపల్లి అంకిత పదవ లో 10జీపీఏ. ఉత్తీర్ణత సాధించినందుకు చెట్టి పల్లి అంకిత కు మంగళవారం సెప్టెంబర్ 17 ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు నీరుడు అంజయ్య నగదు ప్రోత్సాహక బహుమతి అందజేశారు. స్థానిక గ్రామస్తులు జి. ఈశ్వరయ్య ఆర్టీసీ కండక్టర్ పదవ తరగతి ప్రథమ ర్యాంకు సాధించిన విద్యార్థి కి రూ.1000.,ద్వితీయ ర్యాంక్ సాధించిన విద్యార్థికి రూ.500.నగదు ప్రోత్సాహక బహుమతులను ప్రదానం చేసిన ప్రోత్సాహక బహుమతులను ప్రధానోపాధ్యాయులు ఎన్. అంజయ్య త్రిబుల్ ఐటీ సాధించిన విద్యార్థిని చెట్టిపల్లి అనిత తండ్రి సురేష్ కు , ద్వితీయ ర్యాంక్ 9.5 జీపీఏ . సాధించిన విద్యార్థిని జకినాలపల్లి శ్రీకీర్తి కు నగదు ప్రోత్సాహక బహుమతు లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బి. వెంకటేశం కె .కృష్ణారెడ్డి, ఎన్.వెంకటేశ్వర్లు, వాణికుమారి, భాగ్యలక్ష్మి ,శ్రీలత ,హేమ ,సుమలత, సువర్ణ ,పద్మ ,కృష్ణయ్యఅన్నపూర్ణ, తదితరులు పాల్గొన్నారు.

తాటి రమ్య కు డాక్టరేట్

నవతెలంగాణ- చిట్యాల



చిట్యాల మండలం లోని ఏపూరు గ్రామానికి చెందిన తాటి సోమలింగం, లావణ్య దంపతుల కుమార్తె అయిన తాటి రమ్యకు ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ నుంచి రసాయన శాస్త్ర విభాగంలో పరిశోధన చేసినందుకు రమ్య గౌరవ డాక్టరేట్ ను పొందారు. ఆమె డాక్టర్ మోహన్ కృష్ణారెడ్డి ఇతర వైద్య బృందం పర్యవేక్షణలో పరిశోధన పూర్తి చేసినట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా డాక్టరేట్ పొందినందుకు తాటి రమ్యను ఆమె భర్త అశోక్ కుమార్, తల్లిదండ్రులు గ్రామస్తులు పలువురు అభినందించారు.

ఘనంగా గణేష్ నిమజ్జనాలు

నవతెలంగాణ -చండూరు

నవరాత్రులు పూజలందుకున్న గణనాథుడు మంగళవారం గంగమ్మా ఒడిలోకి, గణేశ్ విగ్రహాలను నిమజ్జనాలు నిర్వహించారు.నిమజ్జన ప్రాంతాలైన గట్టుప్పల , చండూరు మండలాల తోపాటు పలు గ్రామాల్లో సిఐ వెంకటయ్య , ఎస్ఐ లు వెంకన్న, గుత్తా వెంకట్ రెడ్డి పరిశీలించారు. నిమజ్జన ప్రాంతంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది.మండలంలో సుమారు రెండు వందలకు పైగా వినాయక మండపాలను ఏర్పాటు చేశారు. వాటిని వివిధ ప్రాంతాల్లో నిమజ్జనం చేశారు.

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

నవతెలంగాణ- చండూరు

పిల్లలు ఆరోగ్యం పట్ల తల్లిదండ్రులు అవగాహన కలిగి ఉండాలని, పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని యుపిఎస్ హెచ్ఎం భూతం ముత్యాలు, గ్రామ కార్యదర్శి పాండురంగం అన్నారు. మంగళవారం గట్టుప్పల్ సెక్టార్ పరిధిలోని మండలంలోని కొండాపురం అంగన్వాడి సెంటర్లో పోషక అభియాన్ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమం లో అంగన్వాడి టీచర్స్ అవ్వారి నాగమణి, బరిగెల రమణ, ఆయాలు ఇరిగి అండాలు , ఇరిగి సుగుణమ్మ బాలింతలు గర్భిణీ లు, కిషోర బాలికలు పాల్గొన్నారు.

అమరవీరుల స్మారక స్థూప నిర్మాణానికి శంకుస్థాపన

- అమరుల త్యాగాలు మరువలేనివి :హన్మంతరావు

నవతెలంగాణ - శాలిగౌరారం



మండలంలోని వల్లాల గ్రామంలో తెలంగాణ సాయుధ పోరాటంలో ప్రాణాలు వదిలిన 10 మంది విద్యార్థుల అమరవీరుల స్మారక స్థూప నిర్మాణానికి మంగళవారం మాజీ రాజ్యసభ సభ్యులు కాంగ్రెస్ సీనియర్ నాయకులు వి.హన్మంతరావు, భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వి. హన్మంతరావు, కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ హైదరాబాద్ విలీన దినం సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజా పాలన దినోత్సవం జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. రజాకార్లకు వ్యతిరేకంగా మొదటగా నల్లగొండ జిల్లా నుండి ఉద్యమాలు మొదలయ్యాయి అన్నారు.చాకలి ఐలమ్మ , దొడ్డి కొమురయ్య ల స్ఫూర్తితో ఎందరో పోరాటయోధులు తయారై నిరంకుశ నిజాంకు, అతడి తొత్తులైన రజాకార్లకు వ్యతిరేకంగా ఉద్యమిం చారన్నారు .వల్లాల గ్రామములో అమరులైన విద్యార్థుల కుటుంబాలను సీఎం రేవంత్ రెడ్డి గుర్తించి వారి త్యాగాలను చరిత్రను పాఠ్య పుస్తకాల్లో ప్రచురించి, నేటి తరం విద్యార్థులకు దేశ భక్తి పెంపోదించే విధంగా కృషి చేస్తామన్నారు.ఎమ్మెల్యే లు మందుల సామెలు ,వేముల వీరేశం మాట్లాడుతూ వల్లాల లో అమరులైన విద్యార్థుల చరిత్రను తెలుసుకుని ఇక్కడికి వచ్చి అమరుల స్థూపాల నిర్మాణం నకు హనుమంత రావు నడుము బిగించడం అభినందనీయమన్నారు. అనంతరం మండల కేంద్రంలోని సర్దార్ వల్లభాయి పటేల్ కు విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో సభ్యులు చామల శ్రీనివాస్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కందాల సమరం రెడ్డి, నాయకులు,అన్నేబోయిన సుధాకర్ జైహింద్ గౌడ్, షేక్ ఇంతియాజ్ అహ్మద్,దండ అశోక్ రెడ్డి,నకిరేకల్ మున్సిపాలిటీ ఇంఛార్జి చైర్మెన్ మురారిశెట్టి ఉమారాణి కృష్ణమూర్తి,బండపెల్లి కొమరయ్య,గూని వెంకటయ్య, చామల వెంకటరమణా రెడ్డి,భూపతి వెంకన్న, నోముల జనార్దన్ , మాదగోని రామలింగయ్య,చింత ధనంజయ ,వేముల గోపినాథ్, లోడంగి మహేష్ పాల్గొన్నారు.



బెల్ట్ షాపుల నిర్మూలనకు కమ్మ గూడెం మహిళాల మద్దతు

- ఎమ్మెల్యే నిర్ణయాన్ని అభినందించిన కమ్మ గూడెం చర్చి ఫాదర్ ధనరాజ్ రెడ్డి

నవతెలంగాణ- మునుగోడు

గ్రామాలలో బిచ్చలవిడిగా మద్యం అమ్మకాలు జరగకుండా ఉండేందుకు బెల్ట్ షాపులను నిషేధించాలనే దృఢ సంకల్పంతో ఉన్న ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి లక్ష్యం మేరకు మంగళవారం మండల కేంద్రంలోని కమ్మ గూడెంలోని మహిళాలు మద్దతు తెలిపారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలోనే మునుగోడు నియోజకవర్గంను ఆదర్శ నియోజవర్గంగా తీర్చిదిద్దాలనే గొప్ప లక్ష్యంతో ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి నిర్ణయం అభినందనీయమని కొనియాడారు. మద్యానికి బానిసైన మందు బాబులకు అందుబాటులో బెల్ట్ షాపు లేకపోవడంతో మద్యం మానేసుకునే అవకాశం ఉంటుంది అని అభిప్రాయపడ్డారు . ఇప్పటికే యువత మద్యానికి గంజాయికి బానిసై చిన్న వయసులోనే నేరాలలో చిక్కుకొని దోషులుగా జైలు జీవితాలను గడుపుతున్నారని తెలిపారు . ఇప్పటికైనా నియోజకవర్గంలోని ప్రతి కుటుంబం అన్ని రంగాలుగా అభివృద్ధి చెందాలంటే మధ్య నిషేధాన్ని తరిమికొట్టాల్సిన బాధ్యత ప్రతి మహిళపైన ఉందని అన్నారు. 5 వందల పై జనాభా కలిగిన కమ్మ గూడెం లో ఇప్పటివరకు ఒక్క బెల్ట్ షాప్ ఉండకపోవడం అభినందించదగ్గ విషయం అని చెప్పుకోవచ్చు .బెల్ట్ షాపుల నిషేధంకు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తీసుకున్న నిర్ణయాని కమ్మగూడెం క్రైస్తవ మత గురువు ధనరాజ్ రెడ్డి అభినందించారు . ఈ కార్యక్రమంలో మహిళలు , తదితరులున్నారు .

సంక్షేమ హాస్టల్స్, గురుకులాలకు పక్కా భవనాలు నిర్మించాలి

నవ తెలంగాణ-సూర్యాపేట

రాష్ట్రంలో కొనసాగుతున్న సంక్షేమ హాస్టల్స్,గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలని, విద్యార్థులకు ప్రస్తుతం అందించే మెస్ చార్జీలు రూ.1500 నుండి రూ .4000 లకు పెంచాలని తెలంగాణ సోషలిస్ట్ స్టూడెంట్స్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కూరెల్లి మహేష్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని పలు ఎస్సి,ఎస్టీ,బీసీ బాలురు,బాలికల వసతి గృహాలకు వెళ్లి విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యతోనే దేశం అభివృద్ధి గాంచుతుందని,అట్టి విద్యపై కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వివక్ష చూపితే ఊరుకోబోమని ఆయన హెచ్చరించారు.ఇప్పటికే పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్,స్కాలర్‌షిప్స్ తక్షణమే ప్రభుత్వం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పేద విద్యార్థుల విద్యా, ఆర్థిక, మానసిక,ఆరోగ్య సాధనకై టీఎస్ఎస్ఎ ఆధ్వర్యంలో నవంబర్ 22న హనుమకొండలో నిర్వహించబోయే విద్యార్థి యుద్ధభేరి మహాసభను జయప్రదం చేయాలని కోరారు.ఈ సంధర్భంగా విద్యార్థి యుద్దబేరి మహాసభకు సంబంధించిన వాల్ పోస్టర్ ను ఆయన విద్యార్థులతో కలిసి ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘ నాయకులు శ్రీనివాస్,ప్రవీణ్, నాగమణి,శోభిత, సతీష్,ఉదయ్,నవ్య,వీరబాబు,అనిల్,తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి అండగా ఇంజ నరేష్

తెలంగాణ-రాజాపేట

మండలంలోని కాల్వపల్లి గ్రామానికి చెందిన పిల్లలమర్రి జయమ్మ ఇటీవలఅనారోగ్యంతో మరణించడం జరిగింది. వారి కుటుంబానికి మంగళవారం అంత్యక్రియల నిమిత్తం ఇంజ నర్సయ్య ఫౌండేషన్ చైర్మన్ ఇంజ నరేష్ 5,000 రూపాయలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇంజ శ్రీరాములు, పెంట ఆంజనేయులు, చేర్యాల నాగయ్య, ఇంజ దాస్, కాకల కృష్ణయ్య, కాకల్ల సుధాకర్, ఇంజ నరేష్, చేర్యాల అనిల్ కుమార్, ఇంజ శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కాకల్ల శ్రీకాంత్, కాకల్ల బాలయ్య, కాకల్ల యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

డీవైఎఫ్ఐ ఆలేరు పట్టణ నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు పట్టణంలోని ప్రజాసంఘాల భవనంలో డీవైఎఫ్ఐ ఆలేరు పట్టణ రెండవ మహాసభ ఎన్నిక మంగళవారం నిర్వహించారు. అధ్యక్షుడిగా వడ్డేమాన్ విప్లవ్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా బోనగిరి గణేష్ కుమార్, కోశాధికారిగా ఎండీ అఖిల్, ఉపాధ్యక్షులుగా మాదాని నవీన్, మొరిగాడి మౌర్య, సహాయ కార్యదర్శులుగా ఆలేటి రాము ,యాట సందీప్ ,యసరపు ప్రసాద్, ప్రశాంత్, కమిటీ సభ్యులుగా దండు నాగరాజు , మంగలపల్లి శివ కుమార్, ఎండి బాబా నూరుద్దీన్, వినయ్, ఏక్కలిదేవి భాస్కర్ లని నూతన కమిటీ గా ఎన్నుకున్నారని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్, జిల్లా సహాయ కార్యదర్శి చేన్న రాజేష్ విలేకరులకు తెలిపారు.

తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం

నవతెలంగాణ - తిరుమలగిరి

డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సచివాలయం ముందు తెలంగాణ తల్లి విగ్రహం స్థానంలో రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించడాన్ని వ్యతిరేకిస్తూ తెలంగాణ వ్యాప్తంగా తెలంగాణ తల్లి విగ్రహాలకు పాలభిషేకాలు చేసి నిరసన కార్యక్రమం చేయాలన్న బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు తుంగతుర్తి మాజీ శాసనసభ సభ్యులు డాక్టర్ గాదరి కిశోర్ కుమార్ ఆదేశానుసారం తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలోని టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం తెలంగాణ తల్లి చిత్రపటానికి టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సంకేపల్లి రఘునందన్ రెడ్డి, మాజీ ఎంపీపీ కొమ్మినేని సతీష్ పాలాభిషేకం చేసి నిరసన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో తిరుమలగిరి మండల మాజీ ఎంపీపీ కొమ్మినేని సతీష్,మాజీ గ్రంథాలయ చైర్మన్ మోడేపు సురేందర్, టిఆర్ఎస్ పార్టీ మండల నాయకలు మూల వెంకట్ రెడ్డి,బర్ల వెంకన్న,ఎర్ర శ్రీను,కందుకూరి బాబు,దయా యాదవ్,విరేష్,ఎర్ర సుధాకర్,సురేష్,మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

వైన్ షాపులపై డీవైఎఫ్ఐ చేసిన కార్యక్రమానికి స్పందించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ -మునుగోడు

గత ఐదు రోజుల క్రితం మునుగోడు మండల కేంద్రంలో వైన్స్ షాపుల యాజమాన్యాలు బెల్టుషాపుల వారితో కుమ్మక్కయి బెల్ట్ షాపులకు మద్యాన్ని అమ్ముతున్నారని అలాంటి వైన్స్ షాపులపై చర్యలు తీసుకోవాలని స్థానిక ఎస్సై కి డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో అందజేసిన వినత్ పత్రానికి స్పందించిన స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆకస్మికంగా వైన్స్ షాపులను తనిఖీ చేయడం జరిగిందని డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు కట్ట లింగస్వామి అన్నారు . డివైఎఫ్ఐ పోరాటాలకు స్పందించి వైన్స్ షాపులను తనిఖీ చేసిన ఎమ్మెల్యే కి అభినందనలు తెలియజేశారు, పూర్తిస్థాయిలో మద్యాన్ని నిర్మూలించే విధంగా ప్రభుత్వం కార్యక్రమాలు నిర్వహించాలని, కార్యక్రమాలలో డివైఎఫ్ఐ పాత్ర ఉంటుందని అన్నారు . ఈ కార్యక్రమంలో కట్ట వెంకన్న, బోందు శివ, చీకురి ప్రేమ్ సాగర్, జోకు నరసింహ తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్‌తో ఆర్థిక భరోసా

- కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అంకతి సత్యం



నవతెలంగాణ - నిడమనూరు

అనారోగ్యం తో బాధపడుతూ ఆసుపత్రుల్లో ఆర్థిక భారంగా ఉన్న రోగులకు సిఎంఆర్ఎఫ్ ఒక భరోసా అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అంకతి సత్యం పీసీసీ డెలిగేట్ సభ్యులు ముంగి శివమారయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రం మండలం లోని బాలాపురం గ్రామానికి చెందిన ఇట్టే నరేందర్ కి సిఎంఆర్ఎఫ్ కింద మంజూరైనా రూ. 25వేల చెక్కును ఎమ్మెల్యే కుందూరు జయ వీర్ రెడ్డి రాష్ట్ర నాయకులు యడవల్లి రంగశాయి రెడ్డి ఆదేశాల మేరకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేదలకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అన్ని వర్గాల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. త్వరలో నిరుపేదలకు రేషన కార్డులు ఇందిరమ్మ ఇండ్లు కూడా ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో వెనిగండ్ల పిఎసిఎస్ డైరెక్టర్ పోలే రవి ముప్పారం దేవాలయ కమిటీ మాజీ చైర్మన్ మేరెడ్డి వెంకట రమణ శెట్టి వేరేశం తదితరులు పాల్గొన్నారు.

విజేందర్ రెడ్డికి వినాయకుడి లడ్డూ అందజేత



నవతెలంగాణ -మునుగోడు

గణేష్ నవరాత్రి ఉత్సవాలలో తొమ్మిది రోజుల పాటు అత్యంత భక్తిశ్రద్ధలతో పూజలు అందుకున్న 18కిలోల లడ్డూను వేలం వేయకుండా స్వచ్ఛందంగా అందించిన సంఘటన మండలంలోని కొంపల్లి గ్రామంలో చోటుచేసుకుంది . వివరాల్లోకి వెళ్తే కొంపెల్లి గ్రామంలోని బస్టాండ్ వద్ద నెలకొల్పిన వినాయకుని యూత్ సభ్యులు వినాయకుడి లడ్డూకు వేలం ఇవ్వకుండా ఆ గ్రామానికి చెందిన వేదిరే పూలమ్మ ఫౌండేషన్ చైర్మన్ మేఘ రెడ్డి , శ్రీనివాస్ రెడ్డి , ఆలయ కమిటీ చైర్మన్ విజేందర్ రెడ్డి తమ తల్లి వేదిరే పూలమ్మ జ్ఞాపకార్థంతో గ్రామంలో విద్య , వైద్య సేవా కార్యక్రమాలతో పాటు ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న కుటుంబాలకు అండగా ఉంటున్న ఆ ఫౌండేషన్ కు స్వచ్ఛందంగా అందజేశారు . ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ విజేందర్ రెడ్డి మాట్లాడుతూ గత ఏడాది ఆ వినాయకుని వద్ద లడ్డు 55 వేలం వరకు పోటీపడిన ఆ లడ్డు ను , ఈ ఏడాది తమ కు యూత్ సభ్యులు స్వచ్ఛందంగా ఇవ్వడం ఆనందంగా ఉందని అన్నారు . ఆ యూత్ సభ్యులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్ మృతికి సంతాపం

నవతెలంగాణ -నకిరేకల్

కట్టంగూర్ మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎరుకల జానయ్య గౌడ్ అనారోగ్యంతో మృతి చెందారు. మంగళవారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ ఆయన మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు

నవ తెలంగాణ- నకిరేకల్

నకిరేకల్ పట్టణంలోని తిప్పర్తి రోడ్ లో రామోజు వెంకటాచారి ఆధ్వర్యంలో మంగళవారం విశ్వకర్మ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ ఉత్సవాలకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ హాజరై చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమంలో విశ్వకర్మ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

శాలివాహన విశిష్ట ప్రతిభా పురస్కారానికి బిక్షపతి ఎంపిక

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ఉభయ తెలుగు రాష్ట్రాలలోని శాలివాహనులు విద్యారంగంలో కృషిచేసిన నార్కట్ పల్లి గ్రామానికి చెందినవిద్యావేత్త విశ్రాంత ఉపాధ్యాయులు రాధారపు బిక్షపతి శాలివాహన విశిష్ట ప్రతిభా పురస్కారానికి ఎంపికయ్యారు. ఈనెల 22న సుందరయ్య విజ్ఞాన కేంద్రం,హైద్రాబాద్ లో అందజేయునునట్లు నిర్వాహకులు పేర్కొన్నారు.

తెలంగాణ విమోచన దినం

చండూరు : తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా చండూరు మున్సిపల్ బిజెపి పట్టణ అధ్యక్షుడు పందుల సత్యం గౌడ్ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా చేశారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర ఓబీసీ మోర్చా అధికార ప్రతినిధి కోమటి వీరేశం,సింగిల్ విండో డైరెక్టర్ బోడ ఆంజనేయులు,రాష్ట్ర స్టడీ సర్కిల్ భూతరాజు శ్రీహరి, సీనియర్ నాయకులు తాడకమల్ల శ్రీధర్,గుమ్మడి వెంకటాచారి,పార్టీ ప్రధాన కార్యదర్శి బొబ్బిలి శివ,పార్టీ ఉపాధ్యక్షులు చెనగాని శేఖర్, కటకం నరేష్,కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి సామ వెంకట్ రెడ్డి,బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి శిరిసనవాడ నాగరాజు,మహిళా మోర్చ అధ్యక్షురాలు తడకమల్ల అశ్విని,తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ సాయుధ పోరాటంలో 4వేలమంది ప్రాణత్యాగం

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులుపాలడుగు నాగార్జున

నల్గొండ -క్లాక్‌టవర్

ప్రపంచ చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించబడిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం దున్నేవాడికి భూమి కావాలని వెట్టి చాకిరి నుండి ప్రజలు విముక్తి చేయాలని సాగిన పోరాటంలో నాలుగువేల మంది అమరులు ప్రాణ త్యాగం చేశారని 10 లక్షల ఎకరాల భూ పంపిణీ జరిగిందని పదివేల గ్రామాల్లో గ్రామ స్వరాజ్యాలు నెలకొల్పాయని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున అన్నారు. మంగళవారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని పెద్ద గడియారం సెంటర్లో అమరవీరుల స్థూపం వద్ద కొవ్వొత్తులతో ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా పాలడుగు నాగార్జున మాట్లాడుతూ నైజాం చివరి రాజు మీరు ఉస్మాన్ అలీ ఖాన్ కాసిం రజ్వీ విష్ణురు రామచంద్రారెడ్డి లాంటి ఎందరో ప్రజలను శిస్తుల పేరా పన్నుల పేరా దోపిడీ చేశారని అన్నారు. గ్రామాల్లో సమస్త ప్రజలు వారికి పెట్టి చేయాల్సిందేనని తెలిపారు. అనేక రకాలుగా ప్రజలను హింసించారని తెలిపారు. మహిళలను చెర పట్టడం చంపడం ఉన్న సొమ్ము సొత్తు దోపిడీ చేయడం లాంటి దుర్మార్గాలకు పాల్పడిన ఘటనలు అనేకం ఉన్నాయని అన్నారు. ఐలమ్మ పంటను అక్రమంగా తరలిస్తుంటే అడ్డుకొని తిరగబడిన పరిస్థితులు ఆ రోజు సంభవించాయని అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో తొలి అమరవీరుడు దొడ్డి కొమరయ్య బలిదానం వృధా కాదని ప్రజలు పెద్ద ఎత్తున పోరాటాల్లోకి వచ్చి తమ హక్కులను సాధించుకోవాలని పిలుపునిచ్చారు. పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్లు తప్ప ఎవరి దయాదాక్షిణ్యాల మీద హక్కులు రావు పోరాడితేనే సాధ్యమవుతాయని తెలిపారు. నేడు అనేకమంది తెలంగాణ సాయుధ పోరాటాన్ని వక్రీకరిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని అన్నారు. నికరమైన కమ్యూనిస్టుల పోరాటం ద్వారానే ప్రజలు విముక్తి జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గా సభ్యురాలు పాలడుగు ప్రభావతి, జిల్లా కమిటీ సభ్యురాలు కొండ అనురాధ ,మండల కార్యదర్శి నలుపు రాజు సైదులు ,తిప్పర్తి మండల కార్యదర్శి మన్యం బిక్షం ,మండల కమిటీ సభ్యులు కొండ వెంకన్న, పోలే సత్యనారాయణ , బొల్లు రవీందర్ కుమార్ ,నాయకులు ముక్కామల యాదయ్య శోభన్ బాబు ,నరసింహ ,శివ ,యాదగిరి ,నాగరాజు ,తదితరులు పాల్గొన్నారు.





రహదారి విస్తరణ పనులను ప్రారంభించనున్న మంత్రులు

- రోడ్డును పరిశీలించిన

ఎమ్మెల్యే బీఎల్ఆర్

నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ నియోజకవర్గంలో ఇటీవల జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు నియోజకవర్గంలో విస్తరించి ఉన్న నార్కట్ పల్లి- అద్దంకి రహదారిని పునరుద్ధరించేందుకు సుమారు రూ.110 కోట్లు నిధులతో పనులు ప్రారంభిస్తున్నట్లు ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి తెలిపారు. మంగళవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు.మిర్యాలగూడ పట్టణంలో విపరీతమైన రద్దీ ఉన్నచోట "నాలుగు ఫ్లైఓవర్లు" ఏర్పాటు చేసేందుకు, వేములపల్లి మండల కేంద్రంలో అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణానికి, దామరచర్ల, మాడుగులపల్లి మండలాలలో డ్రైనేజీలు, సర్వీస్ రోడ్ల నిర్మాణానికి ప్రతిపాదనలు చేశామని తెలిపారు. పట్టణంలోని రామచంద్ర గూడెం "వై జంక్షన్", నందిపాడు చౌక్, చింతపల్లి క్రాస్, ఈదులగూడ మూడు రాస్తాల వద్ద ఫ్లై ఓవర్ నిర్మాణాలు చేపట్టనునట్లు దీనికి నేడు మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎంపి రఘువీర్రెడ్డి హాజరు కానున్నట్లు తెలిపారు. తక్కువ వ్యవధిలోనే, అత్యంత నాణ్యతతో కూడిన నిర్మాణాలు చేపట్టి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.



లడ్డూ వేలం పాట రూ. 85116

నవ తెలంగాణ- నార్కట్ పల్లి

మండల కేంద్రంలోని హైస్కూల్ రోడ్ లో ఏర్పాటు చేసిన శ్రీక్రిష్ణ యూత్ ఆధ్వర్యంలో ఏకదంతా. గణపతి నవరాత్రి ఉత్సవాల్లో మంగళవారం జరిగిన లడ్డూ వేలం పాటలో 85116/- ల కు నడింపల్లి నరేష్ వేణు శ్రీ దంపతులు రెండోవసారి కైవసం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో భక్త మండల సభ్యులు పాల్గొన్నారు.

సీసీ కెమెరాల ఏర్పాటు

నవతెలంగాణ-మర్రిగూడ

మండలంలోని ఎరగండ్లపల్లి గ్రామంలో తరుచుగా దొంగతనాలు జరుగుతుండడంతో గ్రామస్తులైన కాంగ్రెస్ మండల అధ్యక్షులు రాందాస్ శ్రీనివాస్,కాంగ్రెస్ నాయకులు పులిమామిడి నరసింహారెడ్డి,ఏడు దొడ్ల కృష్ణారెడ్డి రూ. 2,80,000 మంగళవారం సీసీ కెమెరాలను ఏర్పాటు చేయించారు.సీసీ కెమెరాలను ఏర్పాటు చేయించినందుకు గ్రామస్తులు వారికి కృతజ్ఞతలు తెలిపారు.

కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి ఇస్తేనే మునుగోడు అభివృద్ధి

నవతెలంగాణ-మర్రిగూడ

మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇస్తేనే నియోజకవర్గం అన్ని విధాల అభివృద్ధి చెందుతుందని కాంగ్రెస్ సీనియర్ నాయకులు,మర్రిగూడ టౌన్ మాజీ ఎంపీటీసీ వెంకటంపేట బాలయ్య అన్నారు.మంగళవారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో వివక్షతతో మునుగోడు నియోజకవర్గం నిర్లక్ష్యానికి గురై అభివృద్ధిని నోచుకోలేదని విమర్శించారు.ఈ ప్రాంతాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తాడనే నమ్మకంతోనే రాజగోపాల్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించామన్నారు.ఈ ప్రాంతంలో ఉన్న శివన్న గూడెం,లక్ష్మాపురం సాగునీటి ప్రాజెక్టులతో పాటు ఔటర్ రింగ్ రోడ్డు కూడా పూర్తి చేయాల్సిన అవసరం ఉందని ఈ నేపథ్యంలో రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇస్తేనే పనులు ముమ్మరంగా జరుగుతాయని అన్నారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కుక్కడపు ముత్యాలు గౌడ్,ఎలిమినేటి సత్తిరెడ్డి,కోడాల అల్వాల్ రెడ్డి,పానుగోటి శేఖర్,మారగోని మల్లేస్,కాస దేవేందర్,మహమ్మద్ యూసుఫ్,మహిళా నాయకురాలు తిరుమని అంజమ్మ,పాల్గొన్నారు.


మాదిగ ఉపకులాల అభివృద్ధే లక్ష్యం

నవతెలంగాణ -దేవరకొండ

మాదిగ ఉప కులాల అభివృద్ధి లక్ష్యంగా ఎమ్మార్పీఎస్ ముందుండి పోరాడుతుందని జిల్లా అధ్యక్షులు రాంజీ సైదులు మాదిగ నియోజకవర్గ అధ్యక్షులు పోతం సహదేవుడు మాదిగ అన్నారు. మంగళవారం ఎమ్మార్పీఎస్ తెలంగాణ దేవరకొండ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు.మేడి పాపన్న మాదిగ నాయకత్వాన్ని బలపరుస్తూ ప్రతి కార్యకర్త కృషి చేయాలని అన్నారు .ఈ కార్యక్రమంలో కంబాలపల్లి వెంకటయ్య మాదిగ, మాతంగి కాశయ్య, ఆరికంటి ఏసయ్య, ఎర్ర యాదగిరి మాదిగ ,కొండ్రపల్లి నగేష్, ఎర్ర ఆంజనేయులు, మాతంగి హరికృష్ణ , సందే ఏసు మాదిగ, కొండ్రపల్లి నాగేష్ ,సంజీవ ,నల్ల వెంకటయ్య, ఇరిగి లింగయ్య, రవి, ముత్తయ్య, లక్ష్మయ్య, సైదులు తదితరులు పాల్గొన్నారు.

షార్ట్ సర్క్యూట్ తో ఇల్లు దగ్ధం

నవతెలంగాణ-తిరుమలగిరి సాగర్



షార్ట్ సర్క్యూట్ తో ఇల్లు దగ్ధమైంది. ఈ ఘటన మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలోమంంగళవారం చోటుచేసుకుంది. స్థానికులు,కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ప్రకారం.. ఎస్సీ కాలనీకి చెందిన ఇరిగి మరియమ్మ తనకున్న గేదేలను మేపుకుంటూ జీవనం సాగిస్తుంది రోజు మాదిరిగానే గేదేలను మేపడానికి వెళ్ళింది . సాయంత్రం 4 గం 30ని సమయంలో షార్ట్ సర్క్యూట్ గురై, ఇల్లు పూర్తిగా దగ్ధమైంది. ఆసమయానికి ఆమే కుమారుడు లారీ డ్యూటీ దిగి ఇంటికి వచ్చేసరికి ఇంట్లోంచి మంటలు పొగ రావడంతో ఫర్ ఇంజన్కు ఫోన్ చేశారు. ఫైర్ ఇంజన్ వచ్చేసరికి స్థానికులతోకలిసి మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. ఇంట్లో ఉన్న కూలర్, టీవీ, బీరువా, ఫర్నిచర్, బియ్యం, నగదు ,సర్టిఫికెట్ లు ,వేసుకునే బట్టలు తో సహా రూ.3 లక్షల మేర ఆస్తి నష్టం వాటిల్లిందని బాధితురాలు వాపోయారు. ఇంట్లో ఎవరూలేని సమయంలో షాట్ సర్క్యూట్ కావడంతో పెద్ద ప్రమాదం తప్పింది.

నవతెలంగాణ

పాఠశాల ప్రిన్సిపాల్‌గా సైదయ్య

నవతెలంగాణ-మునగాల

ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ గా బూర సైదయ్య గౌడ్ మంగళవా రం బాధ్యతలు స్వీకరించారు.ఆ యన మఠంపల్లి ఆదర్శ పాఠశాల నుంచి బదిలీపై ఇక్కడ కు వచ్చా రు.ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ పాఠశాల విద్యార్థుల ను రాష్ట్ర స్థాయి ర్యాంకర్లుగా త యారు చేయుటకు మెరుగైన వి ద్యను అందించేందుకు కృషి చే స్తానని తెలిపారు.అంతకు ముం దు బాధ్యతలు చేపట్టిన ప్రిన్సిపా ల్ ను పాఠశాల ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు పూలమాలలు శాలువాలతో ఘనం గా సన్మానిం చారు.

ఆదర్శ జీవి రేవూరి రత్నాచారి

నవ తెలంగాణ-చింతలపాలెం

ఆదర్శ జీవి రేవూరి రత్నాచారి అని బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు ధూళిపాళ ధనుంజయ నాయుడు అన్నారు. మండల పరిధిలోని దొండపాడులో జరిగిన రేవూరి రత్నాచారి సంతాప సభకు హాజరైన మాట్లాడుతూ మట్టపల్లి విశ్వబ్రాహ్మణ కమిటీ మెంబర్ గా, బీసీ సంక్షేమ సంఘం చింతలపాలెం మండల బాధ్యులుగా అనేక సంవత్సరాలుగా ప్రజలకు సేవ చేస్తూ అందరి మన్నలను పొంది, పేద మధ్య తరగతి ప్రజలకు అందుబాటులో ఉంటూ, ఎప్పుడు ఎవరికీ ఏ అవసరం వచ్చినా నేనున్నాను అంటూ ముందు నడిచిన వ్యక్తి భౌతికంగా మన మధ్య లేకపోయినప్పటికీ ఆయన సమాజానికి చేసిన సేవలు ఎప్పుడు సజీవంగానే ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు బొడ్డుపల్లి సుందరయ్య, జిల్లా సహాయ కార్యదర్శి తునికిపాటి మల్లాచారి, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ తునికిపాటి జగన్నాథచారి, వెంకటాచారి, పరికే భరత్ పాల్గొన్నారు.

సీఈవో, క్లర్క్‌ను సస్పెండ్ చేసిన ఎర్రవరం సొసైటీ పాలకవర్గం

నవతెలంగాణ-కోదాడరూరల్

మండల పరిధిలోని యర్రవరం గ్రామ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సీఈవో హుస్సేన్ నీ క్లర్క్ పాముల వెంకటేశ్వర్లు ని పాలకవర్గం విధుల నుండి తాత్కాలికంగా తొలగిస్తూ మంగళవారం తీర్మానం చేశారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రాథమిక సహకార సంఘ కార్యాలయంలో సాధారణ సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. రుణమాఫీకి సంబంధించి ప్రభుత్వం గత సంవత్సరం డిసెంబర్ 9వ తేదీన కటాఫ్ తేదీగా నిర్ణయించగా సంఘంలోని కంప్యూటర్ నగదు పుస్తకం నందు నమోదు కానందున ఋణ మాఫీ జాబితా నందు పుట్టా కవిత, భర్త శ్రీనివాసరావు అర్హుల జాబితానందు నమోదు చేయకపోవడంతో వారికి రుణమాఫీ వర్తించలేదు. దీనికి బాధ్యులైన సంఘ కార్యదర్శి కంప్యూటర్ ఆపరేటర్ ఇరువురిపై జిల్లా సహకార అధికారి ఆదేశానుసారం షోకాజు నోటీసులు జారీ చేసి సంజాయిషీ ఆదేశించినప్పటికి నేటి వరకు ఎటువంటి సంజాయిషీ సమర్పించలేదని తెలిపారు. 66 మందికి సంబంధించిన రుణమాఫీ విషయంలో ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఇందుకు బాధ్యులైన సీఈవో ఎస్కే హుస్సేన్, కంప్యూటర్ ఆపరేటర్ పాముల వెంకటేశ్వర్లు ఇరువురిని కార్యవర్గ తీర్మానం అనుసరించి సంఘ విధుల నుండి తాత్కాలికంగా తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు.సీనియర్ క్లర్క్ అయిన మౌలాలి కి తాత్కాలిక సెక్రటరీగా విధులు నిర్వర్తించవలసినదిగా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ సుభాష్ రెడ్డి, రవి, సైదా, శ్రీను, మంగమ్మ రవీందర్ రెడ్డి సుదర్శన్ ఉన్నారు.

ప్రధాని మోడీ పుట్టిన రోజు వేడుకలు

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్నంలో బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు దేమన కొండ రామరాజు ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పుట్టిన రోజు వేడుకలను నిర్వహించారు ప్రధాని మోడీ 74 వ సంవత్సరంలో అడుగు పడుతున్న సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆ పార్టీ నాయకులు ముసుగుల చంద్రారెడ్డి మాట్లాడుతూ సెప్టెంబర్ 17 1950వ సంవత్సరంలో ప్రధాని గుజరాత్ లో ఒక సామాన్య కుటుంబంలో పుట్టి చాయివాలాగా జీవితం మొదలుపెట్టి అంచలంచెలగా ఎదుగు తు దేశానికి ప్రధానమంత్రి అయ్యాడు అనరు భారతదేశాన్ని ప్రపంచంలో బలమైన దేశంగా ఉంచడానికి ప్రయత్నం చేస్తున్నాడు అన్నారు ఈ కార్యక్రమంలో చింతలపూడి ఉమామహేశ్వరరావు జనగా శ్రీనివాస్ గుండా గోపి మేళ్లచెరువు లక్ష్మణ్ కనకయ్య కొల్లోజు నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు

తెలంగాణ క్రీడా పాలసీ అమలు

నవతెలంగాణ-భువనగిరి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, క్రీడాకారుల ఉజ్వల భవిష్యత్ కోసం ప్రణాళిక చేస్తున్న "తెలంగాణ క్రీడా పాలసీ" ద్వారా జిల్లా స్థాయి క్రీడాకారుడి నుండి అంతర్జాతీయ క్రీడా పోటీలలో పాల్గొన్న క్రీడాకారుల దాకా ఆడి ప్రతిభను కనపరుస్తున్న వారికి కావలసిన సహకారాన్ని అందించడంతో పాటుగా మున్ముందు కావలసిన సాంకేతిక శిక్షణా సహకారాన్ని అందించే విధంగా అడుగులు వెయ్యటానికి కావలసిన సమాచారమును సేకరిస్తున్నట్లు జిల్లా క్రీడల యువజన శాఖ అధికారి కే ధనుంజయ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2019 జనవరి నుండి ఇప్పటి దాకా రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ క్రీడల పోటీలలో ప్రతిభ కనపరిచిన క్రీడాకారుల వివరములను సంబంధిత పట్టికలో పొందు పరిచి వాటికి సంబందించిన క్రీడల సర్టిఫికేట్‌లను మరియు 2 పాస్ పోర్ట్ ఫోటోలను జత పరుస్తూ ఈ నెల 23వ తేదీలోగా జిల్లా యువజన మరియు క్రీడల కార్యాలయంలో అందించవలెను. ఇందులో భాగంగా క్రీడాకారుని పేరు, మొబైల్ నం, జనన తేదీ, తండ్రి పేరు, మొబైల్ నం. అడ్రెస్, వార్షిక ఆదాయము, విధ్య, పాల్గొన్న క్రీడల వివరములు(రాష్ట్ర స్థాయి మెడల్ ఉన్న వారు మాత్రమే), జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో (మెడల్/ పార్టిసిపేషన్), కోచ్ యొక్క పేరు, మొబైల్ నం, రాబోయే కాలంలో ఆడాలని నిర్ణయించుకున్న లక్ష్యం, ప్రాక్టీస్ చెయ్యదలచుకున్న స్థలము. తెలపాలని కోరారు సంబంధిత అసిస్టెంట్ సెక్రటరీ కోచ్ పీడీ, పిఈటి ధ్రువీకరిస్తూ సంతకం చేయవలసి ఉంటుందని తెలిపారు.

ఆటో డ్రైవర్ల యూనియన్ నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-ఆలేరు టౌన్

మండల కేంద్రంలో మంగళవారం ఆటో డ్రైవర్ల యూనియన్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. నూతన కమిటీ అధ్యక్షులు నమిలే సామి, కార్యదర్శి వరదాస్ రాజు, సహాయ కార్యదర్శి దండు నర్సింలు, కమిటీ సభ్యులు రవి చంద్రయ్య ల తో పాటు కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్ , వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు చౌడబోయిన కనకయ్య తదితరులు హాజరయ్యారు.

తెలంగాణ అంటేనే కమ్యూనిస్టులు

సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదర్

నవతెలంగాణ-రామన్నపేట

తెలంగాణ ప్రాంతంలో భూమికోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం ఆయుధం పట్టి సాయుధ పోరాటం చేసి రజాకార్ల అరాచకాల నుండి నైజాం పాలన నుండి విముక్తి చేసిందే కమ్యూనిస్టులు తెలంగాణ అంటేనే కమ్యూనిస్టులు అని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదర్ అన్నారు. మంగళవారం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలలో భాగంగా కామ్రేడ్ బడుగు వెంకటయ్య స్తూపానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, జెండా ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా యువజన సంఘం నాయకులు ఎల్లంకి మహేందర్, సిపిఐ మండల కార్యదర్శి ఊట్కూరి నరసింహ, సహాయ కార్యదర్శి ఎర్ర రమేష్, పట్టణ కార్యదర్శి శివరాత్రి సమ్మయ్య, సీనియర్ కామ్రేడ్ బాలగోని మల్లయ్య, వీరమల్ల వెంకటయ్య, ఊట్కూరు బలవంత, వీరమల్ల ముత్తయ్య, గంగాపురం వెంకటయ్య, రచ్చ యాదగిరి, పల్లె మల్లేష్, ఉట్కూరు శంకర్, కడగంచి జగన్నాథం, కళ్యాణ్, రామ్ చందర్, యాదగిరి, దశరథ చల్ల నరసింహ, మీసం గాలయ్య, కర్రె మల్లయ్య, సిహెచ్ మల్లేశం, కళ్యాణ్, యాదగిరి, బడుగు సదానందం, రఘు, కోటయ్య చారి తదితరులు పాల్గొన్నారు.

రాజాపేట:బీజేపీ చరిత్రను వక్రీకరిస్తున్నదని సీపీఐ నేతలు ఆరోపించారు. మంగళవారం మండలంలోని రేణిగుంట గ్రామంలో తెలంగాణ సాయుధ పోరాట యోధుడు చింతలపూరి రాంరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం విముక్తి కోసం తెలంగాణ సాయుధ పోరాట యోధుడు చింతలపూరి రాంరెడ్డి ఆశయాలను కొనసాగించాలని సిపిఐ పార్టీ నాయకులు కోరారు. తెలంగాణ సాయుధ పోరాట యోధులు చింతలపూరి రాంరెడ్డి ఆశయాలను కొనసాగించాలని కోరుతూ చింతలపూరి రాంరెడ్డి స్థూపానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు కొల్లూరు రాజా,మండల కార్యదర్శి చిగుళ్ల లింగం, దయ్యాల సిద్ధులు రచ్చ నర్సింలు గొడుగు నరసింహులు జంగా అంజయ్య గంధ మల్ల రాజయ్య ఒగ్గు కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

పుస్తకాల పంపిణీ

నవ తెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా భువనగిరి మండలంలోని హనుమాపురం పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాలను పంపిణీ చేశారు. మంగళవారం బిజెపి గ్రామశాఖ ఆధ్వర్యంలో పాఠశాలలోని విద్యార్థులతో కేక్ కట్ చేపించి అనంతరం 200 మంది విద్యార్థులకు పుస్తకాలు పెన్నులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పన్నాల అనంత రెడ్డి, యువమోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి బూరుగు మణికంఠ గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు సాదినేని ఉపేందర్, మండల కార్యదర్శి తోటకూర వెంకటేష్, యువ మోర్చా మండల ఉపాధ్యక్షులు ఎర్రబోయిన జ్ఞానేశ్వర్, బూత్ అధ్యక్షులు గజ్జి నాగరాజు, ఎర్రబోయిన కొండల్, జమాల్పూర్ ప్రవీణ్, శ్రీరామ్, కార్యకర్తలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చేనేత కార్మిక సంఘం నూతన కమిటీ ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-భూదాన్ పోచంపల్లి

పురపాలక కేంద్రంలో ఆదివారం జరిగిన పద్మశాలి చేనేత కార్మిక సంఘం ఎన్నికల సోమవారం లెక్కింపులో అధ్యక్ష స్థానానికి పోటీ చేసిన అంకం పాండు 490 ఓట్ల మెజార్టీతో తన సమీప అభ్యర్థి అయిన సీత కృష్ణ పై ఘన విజయం సాధించాడు. ఈ నేపథ్యంలో మంగళవారం తనతో పాటు ఎన్నికైన పానల్ సభ్యులతో కలిసి పద్మశాలి ఆరాధ్య దైవమైన మద్దెలమ్మ దేవి ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. సందర్భంగా దేవాలయ చైర్మన్ నూతన అధ్యక్షుని ఘనంగా సన్మానించారు. ఇక వీరితో పాటు నూతన డైరెక్టర్లు భారత భూషణ్ బిట్ల గణేష్ రుద్ర సూర్యప్రకాష్ గుర్రం హేమలత ఆలయ ఉపాధ్యక్షుడు చింతకింది దామోదర్ ప్రధాన కార్యదర్శి కడవేరు రమేష్ కోశాధికారి తడక వెంకటేష్, సభ్యులు వనంకృష్ణ ఉన్నారు.

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జెండా ఆవిష్కరణ

నవతెలంగాణ-ఆలేరుటౌన్

మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య జెండా ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మదర్ డైరీ చైర్మన్ గూడపాటి మధుసూదన్ రెడ్డి ,టీపీసిసి సెక్రటరీ జనగామ ఉపేందర్ రెడ్డి, ఎంపీ ఎజాస్, కొండరాజు వెంకటేశ్వరరాజు, కానుక బాలరాజు, నీలం పద్మ, గంధమల అశోక్, నీలం వెంకటస్వామి, ఆరే ప్రశాంత్,ఎమ్ ఎస్ విజయకుమార్, శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎగ్గిడి యాదగిరి, సముద్రాల సత్యం చిలుకు కిష్టయ్య, చీర శ్రీశైలం, తుంగ కుమార్, చిక్క శ్రావణ్, భరత్ గౌడ్, , కుళ్ళ నరసింహులు, వల్లేపు ఉప్పలయ్య, మల్లెల శ్రీకాంత్, కుళ్ళ సిద్దులు, అంగిడి ఆంజనేయులు, జట్ట సిద్ధులు, ,బీజని భాస్కర్, కర్రే అజయ్, బర్రె రమేష్,ఉట్కూరి సురేష్, ప్రకాశ్ రెడ్డి, సుంకరి విక్రమ్, బీస కిరణ్ , కాసుల భాస్కర్, మెరుగు శ్రీధర్, దశరథ పాల్గొన్నారు.

అన్నదానం మహాపుణ్యం

విగ్రహ, అన్నప్రసాద వితరణ దాత తాళ్లపల్లి మధు

నవతెలంగాణ-పెన్ పహాడ్

అన్నదానంతో మహాపుణ్యం లభిస్తుందని విగ్రహ, అన్నప్రసాద వితరణ దాత తాళ్లపల్లి మధు అన్నారు. మండల పరిధిలోని లింగాల గ్రామంలో విఘ్నేశ్వర యూత్ సభ్యుల ఆధ్వర్యంలో నవరాత్రి ఉత్సవాల సందర్భంగా తన సహకారంతో ఏర్పాటు చేసిన ఏర్పాటు చేసిన అన్నదానాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన అన్నదానానికి రూ.5 వేలు విరాళం అందించిన వీర వెంకన్న, రమణ లను ఆయన అభినందించారు. అనంతరం యూత్ సభ్యులు ముందుకు వచ్చి ఇంత పెద్ద అన్నదాన కార్యక్రమం ఎటువంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించడం అభినందించదగ్గ విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు, గ్రామ పెద్దలు మాజీ సర్పంచ్ రణపంగ దుర్గయ్య, దాచేపల్లి సుధాకర్, గార్లపాటి సుధాకర్ రెడ్డి, రణపంగ పుల్లయ్య, రణపంగ దుర్గయ్య, రణపంగ సైదులు, కేసిరెడ్డి శోభారెడ్డి, మాజీ సర్పంచ్ మామిడి సోమయ్య, రణపంగ కాశయ్య, రణపంగ సాలయ్య, ఇంజమూరి వెంకన్న, రణపంగ శ్రవణ్, పాల్గొన్నారు.

గ్రంథాలయ విశ్రాంత అధికారి మృతి

నవతెలంగాణ-మునగాల

మండల కేంద్రానికి చెందిన మాజీ గ్రంథాలయ అధికారి గంధం వెంకటాద్రి(72) మంగళవారం గుండె పోటు తో మృతిచెందారు.ఆయ న దీర్ఘకాలికంగా మునగాల లో లైబ్రేరియన్ గా పనిచేసి మండల ప్రజలకు సుపరిచితులుగా వున్నా రు.ఇంకా పది సంవత్సరాల పా టు ఈనాడు దినపత్రిక లో మండ ల విలేకరిగా పనిచేశారు.ఆయన మృతికి కోదాడ ఎమ్మెల్యే నలమా ది పద్మావతి, కాంగ్రెస్ పార్టీ నాయ కులు నల్లపాటి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొప్పుల జైపాల్ రెడ్డి,కాసర్ల కోటేశ్వరరావు, సామాజిక కార్యకర్త గంధం సైదు లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు వు ప్పులు జానకి రెడ్డి,ఎలకా నరేంద ర్ రెడ్డి సంతాపం సానుభూ తెలి పారు.మృతునికి భార్య, ఇద్దరు కుమార్తెలు, కుమారుడు వున్నా రు.

గ్రామాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దాలి

నవతెలంగాణ- తుంగతుర్తి

పల్లెల్లో పట్టణాల్లో పారిశుద్ధ్యం మెరుగుపరిచేందుకు కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు,స్వచ్ఛభారత్ మిషన్ ఆధ్వర్యంలో స్వచ్ఛత హీ సేవా కార్యక్రమాలకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని పంచాయతీ కార్యదర్శి దుండి రమేష్ అన్నారు.మంగళవారం మండల పరిధిలోని అన్నారం గ్రామంలో స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటి మాట్లాడారు.గాంధీ జయంతిని పురస్కరించుకొని సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2వ తేదీ వరకు 15 రోజుల పాటు ఈ కార్యక్రమాల యొక్క కార్యచరణ రూపొందించినట్లు తెలిపారు. గ్రామాలను,పట్టణాలను, మున్సిపాలిటీలను పరిశుభ్రంగా తీర్చిదిద్దడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు. అన్ని వర్గాల ప్రజలను,ప్రజా ప్రతినిధులను,విద్యాసంస్థల భాగస్వామ్యంతో స్వచ్ఛత హీ సేవా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అందుకోసం ప్రతి ఒక్కరు సహకరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కారోబార్ అనిల్ గ్రామపంచాయతీ సిబ్బంది సత్యనారాయణ,బోస్, సోమలక్ష్మి రమ,ఫీల్డ్ అసిస్టెంట్ చంద్రకళ పాల్గొన్నారు.

జాతీయ మానవ హక్కుల, సామాజిక న్యాయ సంఘం జిల్లా సెక్రెటరీగా నవీన్ కుమార్

నవతెలంగాణ-అడ్డగూడూరు

జాతీయ మానవ హక్కులు మరియు సామాజిక న్యాయ సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా సెక్రటరీగా చౌళ్ళారామరం గ్రామానికి చెందిన తోట నవీన్ కుమార్‌ని నియమిస్తూ జాతీయ అధ్యక్షులు మహాతబ్ రాయ్ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు దానియల్, రాష్ట్ర చైర్మన్ సర్వేందర్, రంగారెడ్డి జిల్లా వైస్ చైర్మన్ జక్కిరెడ్డి మాధవ్ ఉత్తర్వులు జరిచేయడం జరిగిందనీ మంగళవారం మండల కేంద్రంలో విలేకర్ల సమావేశంలో తెలుపుతూ ముందుగా నాకు ఈ పదవి బాధ్యతను అప్పగించిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

బిజినెస్

ఎగుమతుల నేల చూపులు

- పెరిగిన దిగుమతులు
- 10 నెలల గరిష్టానికి వాణిజ్య లోటు




న్యూఢిల్లీ : భారత్ స్వయం సమృద్ధి సాధిస్తోందన్న మోడీ ప్రభుత్వ వర్గాల ప్రకటనలకు.. ఆచరణకు తీవ్ర అంతరం ఉంది. దేశ ఎగుమతులు నేల చూపులు చూస్తోంటే.. మరోవైపు దిగుమతులు ఎగిసిపడటమే ఇందుకు నిదర్శనం. ప్రపంచ మార్కెట్‌లో భారత ఉత్పత్తులకు డిమాండ్ సన్నగిల్లడంతో ప్రస్తుత ఏడాది ఆగస్టులో ఎగుమతులు 9.32 శాతం పతనమై 34.71 బిలియన్ డాలర్లకు క్షీణించాయి. కాగా.. సరుకుల దిగుమతులు మాత్రం 3.3 శాతం పెరిగి 64.36 బిలియన్ డాలర్లకు ఎగిశాయి. మంగళవారం కేంద్ర ఆర్థిక శాఖ వెల్లడించిన గణంకాల ప్రకారం.. ఎగమతులు తగ్గడం.. దిగుమతుల పెరగడంతో ఆగస్టులో దేశ వాణిజ్య లోటు 29.65 బిలియన్ డాలర్లకు పెరిగి.. 10 మాసాల గరిష్ట స్థాయికి చేరింది. దీంతో వరుసగా రెండో మాసంలోనూ అత్యధిక వాణిజ్య లోటు చోటు చేసుకున్నట్లయ్యింది. ఇది అధిక విదేశీ చెల్లింపులకు దారి తీయనుంది.

పసిడి దిగుమతులు రెట్టింపు..

"గడిచిన ఆగస్టులో బంగారం దిగుమతులు రెట్టింపై 10.06 బిలియన్ డాలర్లకు ఎగిశాయి. 2023 ఇదే మాసంలో 4.9 బిలియన్ డాలర్లుగా చోటు చేసుకున్నాయి. 2021 మార్చి తర్వాత తొలిసారి బంగారం దిగుమతులు అమాంతం పెరిగాయి. అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థకు వాణిజ్య లోటు పెద్ద విషయం కాదు. అభివృద్ధి చెందుతున్న భారత్ లాంటి దేశాలను అగ్ర దేశాలతో పోల్చలేము. విదేశీ మారకం సమస్యలేమీ లేము. ఇది పెద్ద విషయమేమీ కాదు." అని వాణిజ్య శాఖ సెక్రటరీ సునీల్ భర్త్వల్ పేర్కొన్నారు.

"ప్రపంచ వ్యాప్తంగా అనిశ్చితి మేఘాలు నెలకొన్నప్పటికీ రత్నాలు, ఆభరణాలు, పెట్రోలియంయేతర భారత ఎగుమతులు మెరుగ్గానే ఉన్నాయి. ఇది కొంత ఉపశమనం కలిగిస్తోంది. పెట్రోలియం ధరలలో క్షీణత చమురు దిగుమతి బిల్లుకు మంచిది. ఇది ఆగస్టులో 11.01 బిలియన్ డాలర్లుగా నమోదయ్యింది. అయితే.. ఇది పెట్రోలియం ఎగుమతుల విలువను దెబ్బతీస్తుంది" అని సునీల్ భర్త్వల్ పేర్కొన్నారు.

మహీంద్రా 'వార్షిక సార్థి అభియాన్'



పుణె: మహీంద్రా గ్రూప్లో భాగమైన మహీంద్రా ట్రక్ అండ్ బస్ డివిజన్, డ్రైవర్స్ డే 2024ని పురస్కరించుకుని తమ మహీంద్రా సార్థి అభియాన్ ద్వారా ట్రక్ డ్రైవర్ల కుమార్తెల కోసం స్కాలర్షిప్ పథకాన్ని ప్రకటించింది. ట్రక్ డ్రైవర్ల ప్రతిభావంతులైన కుమార్తెలు, పై చదువులు చదివేందుకు తోడ్పడటం ద్వారా వారి జీవితాల్లో పరివర్తన తెచ్చే దిశగా ఈ ప్రాజెక్టు ద్వారా కొంత సహాయం అందించేందుకు మహీంద్రా కట్టుబడి ఉంది. ఎంపికైన అభ్యర్థులకు గుర్తింపు సర్టిఫికెట్ ఇవ్వడంతోపాటు రూ.10,000 స్కాలర్షిప్తో సత్కరించే ఇటువంటి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన మొట్టమొదటి కమర్షియల్ వాహనాల తయారీ సంస్థ మహీంద్రా. 2014లో ప్రారంభమైన మహీంద్రా సార్థి అభియాన్ కింద ట్రక్ డ్రైవర్ల కమ్యూనిటీ శ్రేయస్సుకు తోడ్పడే దిశగా మహీంద్రా ట్రక్ అండ్ డివిజన్ చేస్తున్న కృషిలో ఇది మరొక మైలురాయి.

గ్రాసియాను వినియోగించిన 98% మిరప రైతులు

హైదరాబాద్: మిరప పంటల కోసం 98% మిరప రైతులు గ్రాసియాను ఉపయోగించారని, ఇది మిరప పంటలకు సమర్థవంతమైన



చీడ పీడల నివారిణి అని గోద్రెజ్ అగ్రోవెట్ లిమిటెడ్ (జీఏవీఎల్) వెల్లడించింది. దక్షిణాదిలోని మిరప మార్కెట్లలో నిర్వహించిన సర్వే ఫలితాలను విడుదల చేస్తూ, 57% మంది రైతులు 15-35 రోజులు మధ్య గ్రాసియాను ఉపయోగించారని కంపెనీ వెల్లడించింది. "మిరప పంటలో 15-25 రోజుల దశలో గ్రాసియా ను పిచికారీ చేస్తే తామర పురుగు (త్రిప్స్) నుంచి దీర్ఘకాలిక నియంత్రణను అందిస్తుంది, రైతులు గ్రాసియాను ముందుగానే ఉప యోగించడంలో విలువను కనుగొంటున్నట్లు పరిశోధ నలు స్పష్టంగా చూపిస్తు న్నాయి. అదనంగా, మేము సర్వే చేసిన రైతులులో 71% మంది గత సంవత్సరం 2 సార్లు కంటే ఎక్కువగా గోద్రెజ్ అగ్రోవెట్ వారి గ్రాసియాను ఉపయోగించారు. గ్రాసియా అనేది రైతులకు అత్యంత ప్రజాదరణ పొందిన, గో-టు-బ్రాండ్గా ఇది పునరు ద్ఘాటిస్తుంది" అని గోద్రెజ్ ఆగ్రోవెట్ క్రాప్ ప్రొటెక్షన్ బిజినెస్ సీఈఓ రాజవేలు ఎస్.కె అన్నారు.

'నా పాత్రకు మానస శర్మ ఒక సజీవ ఉదాహరణ'

హైదరాబాద్: సోనీ లివ్లో సరికొత్త విడుదల 'బెంచ్ లైఫ్' ఒక ఉద్యోగి కార్పొరేట్ జీవితాన్ని సరికొత్తగా చూపించేందుకు వాగ్దానం చేస్తోంది. ఇది ఏ యాక్టివ్ ప్రాజెక్ట్ లేని ఉద్యోగి బెంచ్గా పిలవబడే ఐటి ప్రపంచంలో అంతగా తెలియని వాస్తవాల కథనాన్ని అందిస్తుంది. దీంట్లో బాలు, మీనాక్షి, ఇషా, రవి ప్రతి ఒక్కరి పాత్ర కూడా తమ క్యారెక్టర్ మార్పు చెందే విధానంతో కథాంశానికి ప్రత్యేకతను తీసుకువస్తుంది. అలాంటి మార్పు మీనాక్షిని కూడా అనుసరిస్తుంది. ఆమె దర్శకురాలు కావాలనుకుంది, కానీ కార్పొరేట్ లూప్లో చిక్కుకుంది. ప్రతిభావంతులైన నటి రితికా సింగ్ ఈ పాత్రను పోషించారు. ఇటీవల తన పాత్ర వెనుక ఉన్న అసలు ప్రేరణను ఆమె వెల్లడించారు. "బెంచ్ లైఫ్లో నా పాత్ర పరివర్తన మా దర్శకురాలు మానసా శర్మ నిజ జీవిత కథ. ఆమె నా ముందు ప్రత్యక్ష ఉదాహరణ. ఆమె సాఫ్ట్వేర్ ఇంజనీర్ నుండి తన స్వంత సిరీస్కి దర్శ కత్వం వహించడం చాలా స్ఫూర్తిదాయకంగా ఉంది. సామాజిక నిబంధనలు, అంచనాలను ధిక్కరించడానికి, నిజంగా వారు ఉండాలనుకుం టున్నట్లుగా ఉండటానికి ఎంతో ధైర్యం కావాలి. బెంచ్ లైఫ్లో ఆ పాత్రను పోషించినందుకు నేను చాలా సంతోషించాను" అని అన్నారు.

కన్స్యూమర్ ఎడ్యుకేషన్ క్యాంపెయిన్ని లాంచ్ చేసిన ప్రపంచ అవకాడో సంస్థ

హైదరాబాద్: ప్రపంచ అవకాడో సంస్థ (డబ్ల్యూఏఓ) లాభాపేక్ష లేనటువంటి సంస్థ. ఇందులో ప్రపంచవ్యాప్తంగా ఉన్నటువంటి అవకాడో ఉత్పత్తిదారులు, ఎగుమతిదారులు, దిగుమతిదారులు ఉన్నారు. దీన్ని 2016లో ఏర్పాటు చేశారు. భారతదేశ మార్కెట్ లోకి దక్షిణాఫ్రికాలో పండించిన అవకాడోలను అనుమతించడం పట్ల సౌత్ ఆఫ్రికన్ అవకాడో గ్రోయర్స్ అసోసియేషన్ (ఎస్ఏఏజీ ఏ) సీఈఓ డెరెక్ డాన్ కిన్ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత చరిత్ర చూస్తే తమ దేశం నుంచి అవకాడోలు ప్రధానంగా యూరోప్ అండ్ యునైటెడ్ కింగ్ డమ్ లకు ఎక్కువగా ఎగుమతి అవుతాయన్నారు. ఇంకా చెప్పాలంటే మేం పండించే 95 శాతం పంట ఈ ప్రాంతాలకే ఎగుమతి అవుతుం దన్నారు. అయితే ఈ మధ్యకాలంలో తమ దిగుబడి బాగా పెరిగింది. దీంతో తాము తమ ఎగు మతిని భారతదేశానికి కూడా విస్తరించాలని అనుకుం టున్నామన్నారు. డబ్ల్యూఏఓ చైర్మన్ జాక్ బార్డ్ మాట్లా డుతూ... ప్రపంచ అవకాడో సంస్థ తమ ప్రచారాన్ని మరోసారి ముమ్మరంగా నిర్వహించేలా సిద్ధమైనందు కు తమకు చాలా ఆనందంగా ఉందన్నారు. 2023లో తాము ఇక్కడ నిర్వహించిన ప్రచారం తమకెంతో ఉత్సాహాన్ని ఇచ్చిందన్నారు. అన్నింటికి మించి తమ వ్యాపారం మరింత పెరిగేలా చేసిందన్నారు. తాము ఇక్కడ ఉన్నందుకు, తమ వ్యాపారాన్ని మరింతగా పెంచుకుంటున్నందనుకు చాలా సంతోషించాల్సిన సమయమన్నారు. సహజ పోషకాలు, ప్రతీ ఒక్కరూ తినగలిగినటువంటి పండు అయిన అవకాడో.. నేటి ప్రపంచంలో ప్రతీ ఒక్కరి ఆహారంలో భాగమయ్యా యన్నారు. తాము భారతదేశంలో అవకాడోకు పెరుగుతున్న డిమాండ్ ను ముందే గుర్తించామన్నారు.

చెప్పినట్టుగానే ఢిల్లీ ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసిన ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ ఇకపై ప్రజాక్షేత్రంలో అడుగు పెట్టబోతున్నారు. గతంలో మాదిరిగానే మరోసారి వారి ఆశీస్సులు తనకు లభిస్తాయని విశ్వసిస్తున్నారు. ప్రజలే అంతిమ నిర్ణేతలని భావిస్తున్న కేజ్రీవాల్ తనపై పడిన అవినీతి మరకను తుడిచేసుకోవాలని నిర్ణయించుకున్నారు. పనిలో పనిగా తన ప్రతిష్టను దెబ్బతీస్తున్న బీజేపీ దుష్ట పన్నాగాలను ఎండగట్టి రాబోయే శాసనసభ ఎన్నికల్లో ఆ పార్టీని చిత్తు చేయాలని కృతనిశ్చయంతో ఉన్నారు. తాను నిజాయితీపరుడినని నమ్మితేనే ఓటు వేసి ముఖ్యమంత్రి కుర్చీపై కూర్చోబెట్టాలని ప్రజలను కోరబోతున్నారు.

ప్రజా తీర్పే ఫైనల్



న్యూఢిల్లీ : ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ ఢిల్లీ ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయడం ఇది రెండోసారి. పదేండ్ల క్రితం... 2014 ఫిబ్రవరిలో కూడా ఆయన ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేశారు. అప్పుడు ఆప్ ప్రభుత్వం కేవలం 49 రోజులు మాత్రమే అధికారంలో ఉంది. మద్యం పాలసీ కేసులో సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేసిన కొద్ది రోజులకే కేజ్రీవాల్ ఇప్పుడు మరోసారి పదవిని త్యజించారు. ఢిల్లీ శాసనసభకు వచ్చే ఏడాది ఫిబ్రవరిలో ఎన్నికలు జరగాల్సి ఉంది. ఆప్ చేతిలో ఇప్పటికే రెండుసార్లు భంగపడిన బీజేపీ, ఈసారి ఎలాగైనా అధికారాన్ని కైవసం చేసుకోవాలని ఎత్తుగడలు పన్నుతోంది. అందులో భాగంగానే కేజ్రీవాల్‌పై పలు అవినీతి ఆరోపణలు చేసింది. కేజ్రీని అవినీతిపరుడిగా చిత్రీకరించి ఆయన ప్రతిష్టను దెబ్బతీయాలని చూస్తోంది.

కేజ్రీవాల్‌కు ఈడీ కోర్టు బెయిల్ మంజూరు చేసింది. దర్యాప్తు సంస్థ పక్షపాత పూరితంగా వ్యవహరిస్తోందని అక్షింతలు వేసింది. సుప్రీంకోర్టు కూడా ఆయనకు బెయిల్ ఇస్తూ పంజరంలో చిలుకలా వ్యవహరించవద్దని సీబీఐకి చురక వేసింది. 'కేజ్రీవాల్ డబ్బు సంపాదించడానికి రాజకీయాల్లోకి రాలేదు. ఆయన గౌరవం పొందారు' అని ఆప్ ప్రధాన జాతీయ సలహాదారు ప్రియాంక కక్కర్ వ్యాఖ్యానించారు. కేజ్రీవాల్ ఇమేజ్‌ను బీజేపీ దెబ్బతీస్తోందని, అందుకే తిరిగి ఢిల్లీ ప్రజల వద్దకు వెళ్లి తాను నిజాయితీపరుడిని అయితేనే తిరిగి ఎన్నుకోండని కోరతారని తెలిపారు.

నిజాయితీపరుడినని భావిస్తేనే...

సుప్రీంకోర్టు నుంచి బెయిల్ పొందిన తర్వాత కేజ్రీవాల్ పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగిస్తూ 'సుప్రీంకోర్టు విధించిన ఆంక్షల కారణంగా మనం పని చేయలేమని కొందరు వ్యక్తులు భావిస్తున్నారు. మనపై ఆంక్షలు పెట్టడానికి అందివచ్చిన ఏ అవకాశాన్నీ వారు వదలడం లేదు. నేను నిజాయితీపరుడినని మీరు అనుకుంటే పెద్ద సంఖ్యలో నాకు ఓటు వేయండి. ఎన్నికైన తర్వాతే ముఖ్యమంత్రి పీఠంపై కూర్చుంటాను' అని చెప్పారు. ఎన్నికలు ఫిబ్రవరిలో జరగాల్సి ఉన్నప్పటికీ మహారాష్ట్రతో పాటే నవంబరులో నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. ఆప్ రాజకీయ వ్యవహారాల కమిటీ సోమవారం సమావేశమై తదుపరి ముఖ్యమంత్రిని ఎన్నుకునే విషయంపై చర్చించింది. మంగళవారం జరిగిన ఆప్ శాసనసభాపక్షం సమావేశంలో విద్యాశాఖ మంత్రి అతిషిని ముఖ్యమంత్రిగా ఎన్నుకున్నారు.

ఒకే దెబ్బకు రెండు పిట్టలు

అవినీతికి వ్యతిరేకంగా ఉద్యమాన్ని నడిపిన తనకు, ఆప్‌కు కళంకాన్ని ఆపాదించి పార్టీ నేతలను జైలుకు పంపారని కేజ్రీవాల్ ప్రజలకు వివరించబోతున్నారు. రాబోయే శాసనసభ ఎన్నికలను ఆయన రిఫరెండంగా భావిస్తున్నారు. ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయడం వెనుక కేజ్రీవాల్ ద్విముఖ వ్యూహాన్ని అమలు చేస్తున్నారని పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు. ఒక వైపు బీజేపీ దాడిని తిప్పికొట్టడంతో పాటు మరోవైపు ఆ పార్టీ ఆరోపణలతో దెబ్బతిన్న తన ఇమేజ్‌ను పునరుద్ధరించుకోవడమే లక్ష్యంగా కేజ్రీవాల్ అడుగులు వేస్తున్నారు.

ఇక ప్రజాక్షేత్రంలో...

జైలులో ఉన్నప్పుడు కేజ్రీవాల్ రాజీనామా చేయాలని బీజేపీ పదే పదే డిమాండ్ చేసింది. అయినప్పటికీ ఆయన పదవిలో కొనసాగారు. జైలులో ఉన్నప్పుడు ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేస్తే ప్రజలకు తప్పుడు సంకేతాలు వెళతాయని ఆప్ అభిప్రాయపడింది. జైలులో ఉన్నప్పుడేమో రాజీనామా చేయాలని డిమాండ్ చేశారని,

బీజేపీ దాడిని తిప్పికొట్టడం... నిజాయితీ నిరూపించుకోవడం ఇదే కేజ్రీవాల్ ద్విముఖ వ్యూహం దశాబ్ద కాలంలో రెండోసారి సీఎం పదవికి రాజీనామా

ఇప్పుడు ఆ పని చేస్తే అదో స్టంట్ అంటున్నారని కక్కర్ మండిపడ్డారు. మద్యం పాలసీ కేసులో అరెస్టయిన మాజీ ఉప ముఖ్యమంత్రి మనీశ్ సిసోడియా ఇదివరకే బెయిల్ పొందారు. రాజ్యసభ ఎంపీ సంజయ్ సింగ్‌కు కూడా బెయిల్ వచ్చింది. ఇప్పుడు కేజ్రీవాల్ కూడా బయటకు రావడంతో ఆప్ నేతలంతా ప్రజల వద్దకు వెళ్లేందుకు సిద్ధపడుతున్నారు.

అగ్నిపరీక్షే

జన్ లోక్‌పాల్ బిల్లును ప్రవేశపెట్టలేకపోవడంతో 2014 ఫిబ్రవరిలో కేజ్రీవాల్ ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేశారు. అప్పుడు ఢిల్లీలో రాష్ట్రపతి పాలన విధించారు. 2015లో జరిగిన ఎన్నికల్లో ఆప్ అఖండ విజయం సాధించింది. శాసనసభలోని మొత్తం 70 స్థానాలలో ఏకంగా 67 సీట్లను గెలుచుకుంది. బీజేపీని చీపిరితో ఊడ్చిపారేసి కేవలం మూడు స్థానాలకే పరిమితం చేసింది. 2020లో జరిగిన ఎన్నికల్లోనూ ఆప్‌కు ప్రజలు బ్రహ్మరథం పట్టి 62 స్థానాలు అందించారు. బీజేపీకి మరోసారి నిరాశే ఎదురైంది. ఆ పార్టీ ఎనిమిది స్థానాలు మాత్రమే గెలుచుకోగలిగింది. ఇప్పుడు కేజ్రీవాల్, ఆయన ప్రభుత్వ పనితీరుపై ప్రజలు మరోసారి తీర్పు ఇవ్వబోతున్నారు. ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో ఆప్‌కు చేదు అనుభవాలు ఎదురయ్యాయి. మొత్తం ఏడు స్థానాలనూ బీజేపీ గెలుచుకుంది. ఈ నేపథ్యంలో రాబోయే శాసనసభ ఎన్నికలు ఆప్‌కు అగ్నిపరీక్షేనని చెప్పాలి.

బీజేపీని ఊరిస్తున్న అధికార పీఠం

బీజేపీ విషయానికి వస్తే.. మూడు దశాబ్దాలుగా రాజధానిలో ఆ పార్టీకి భంగపాటు తప్పడం లేదు. అధికారం అందని ద్రాక్షగానే ఊరిస్తోంది. లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ విజయాలు సాధిస్తున్నప్పటికీ శాసనసభ వద్దకు వచ్చేసరికి ప్రజలు ఆప్‌కే పట్టం కడుతున్నారు. తనపై పడిన అవినీతి మరకను చెరిపేసుకోవడానికి శాసనసభ ఎన్నికలను కేజ్రీవాల్ అవకాశంగా తీసుకుంటున్నారు. ముందుగానే ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేయడం ద్వారా తన విశ్వసనీయతను పునరుద్ధరించుకోవడానికి ఆయన మరోసారి ప్రజల వైపు చూస్తున్నారు.

గాజాలో 11 నెలల్లో 11వేల మంది విద్యార్థులు మృతి



గాజా : గత 11మాసాలకు పైగా గాజాలో, ఆక్రమిత వెస్ట్ బ్యాంక్‌లో ఇజ్రాయిల్ కొనసాగిస్తున్న ఊచకోతలో 11వేల మందికి పైగా విద్యార్థులు మరణించారని పాలస్తీనా విద్యా మంత్రిత్వశాఖ పేర్కొంది. ఉత్తర గాజాలో అనేక స్కూళ్లు నేలమట్టమయ్యాయి. వీటిలో ఐక్యరాజ్య సమితి నిర్వహిస్తున్న పాఠశాలలు అనేకం వున్నాయి. ఆ ప్రాంతంలో 9 స్కూళ్ళు పూర్తిగా ధ్వంసం కాగా, మరో మూడు స్కూళ్ళు పాక్షికంగా ధ్వంసమైనట్లు ఉపగ్రహ చిత్రాల ద్వారా వెల్లడైంది. ఈ స్కూళ్ళలో ఎక్కువగా శరణార్థులు తలదాచుకున్నారు. దాదాపు 600కి పైగా నిర్వాసిత కుటుంబాలు ఈ స్కూళ్ళలో జీవిస్తున్నాయి. సెంట్రల్ గాజాలోని బురెజి శరణార్థ శిబిరంపై ఇజ్రాయిల్ బలగాలు బాంబు దాడి జరపడంతో ఏడుగురు మరణించగా, అనేకమంది శిథిలాల్లో చిక్కుకుపోయారని సహాయక కార్యకర్తలు తెలిపారు. వెస్ట్ బ్యాంక్‌లో 30మంది పాలస్తీనియన్లను ఇజ్రాయిల్ బలగాలు అదుపులోకి తీసుకున్నాయి. అమెరికా విదేశాంగ మంత్రి ఆంటోనీ బ్లింకెన్ ఈజిప్ట్‌లో మూడు రోజుల పాటు పర్యటిస్తున్నారు. ఈ పర్యటనలో ఆయన గాజా కాల్పుల విరమణ ఒప్పందాన్ని కుదుర్చుకునేందుకు జరుగుతున్న కృషిని చర్చించనున్నారు. ఇప్పటివరకు గాజాలో 41,252మంది మరణించగా, 95,497మంది గాయపడ్డారు. గాజాలో కొనసాగుతున్న మారణహోమాన్ని అంతర్జాతీయ మీడియా దృష్టికి రానివ్వకుండా పూర్తిగా బహిష్కరించడంపై జర్మనీ తీవ్ర నిరసన వ్యక్తం చేసింది. ఇటీవలి చరిత్రలో ఇలాంటి ఉదంతాలు అనూహ్యమైనవని పేర్కొంది. గాజా నుండి రిపోర్టింగ్ చేయడానికి జర్మన్ మీడియాను అనుమతించాల్సిందిగాక ఓరింది. ఈ మేరకు పలు వార్తా పత్రికలు, సంస్థలు, బ్రాడ్‌కాస్టర్లు బహిరంగ లేఖ రాశాయి. రాఫా సరిహద్దు గుండా గాజాలోకి వెళ్లడానికి అనుమతించాల్సిందిగా ఈజిప్ట్‌ను కూడా వారు కోరారు.

బెంబేలెత్తిస్తున్న బియ్యం ధరలు

సన్న రకం క్వింటాలు రూ.5,300 పైనే • రెండు వారాల్లో రూ.200 పెరుగుదల



కృష్ణా : మార్కెట్లో బియ్యం ధర చూస్తే గుండె గుభిల్లుమంటోంది. సన్న బియ్యం ధర వారం రోజుల వ్యవధిలోనే అమాంతం పెరిగి క్వింటాలు ధర రూ.5,300కు చేరింది. ఆర్ఎస్ఆర్ ధాన్యం మార్కెట్లో అవసరమైన స్థాయిలో అందుబాటులో లేకపోవడం, వరదలు, భారీ వర్షాలకు వరి పంటకు నష్టం వాటిల్లిందనే సాకుతో హోల్‌సేల్ మార్కెట్లో ధరలు పెంచారని చిల్లర వర్తకులు చెబుతున్నారు. పెళ్లిళ్లు, ఇతర శుభకార్యాలులేని అన్ సీజన్లోనూ గతంలో ఎన్నడూ లేనివిధంగా బియ్యం ధరలు పెరగడం ఆందోళన కలిగిస్తోంది. ఈ ధరలు మరింతగా పెరిగే అవకాశం ఉందని వ్యాపారులు చెబుతున్నారు. మేలో కిలో బిపిటి బియ్యం రూ.45, ఆర్ఎస్ఆర్ రూ.46, హెచ్ఎంటి రూ.54లకు విక్రయించారు. మేతో పోలిస్తే బిపిటి, ఆర్ఎస్ఆర్ బియ్యం కిలో రూ.7, హెచ్ఎంటి రూ.14 పెరిగింది. సెప్టెంబర్ ఒకటో తేదీన బిపిటి 5204 (కర్నూలు సోనా, సాంబ మసూరి) క్వింటాలు బియ్యం ధర మార్కెట్లో రూ.5,100 ఉంది. ఏడో తేదీకి రూ.5,200కు, 15వ తేదీకి రూ.5,300కు చేరింది. ఆర్ఎస్ఆర్ రూ.5,300 నుంచి రూ.5,500కు పెరిగింది. హెచ్ఎంటి బియ్యాన్ని ఆగస్టు మొదటి వారంలో రిటైల్గా రూ.6,200కు విక్రయించారు. తాజాగా రూ.6,800 వరకు విక్రయిస్తున్నారు. ధరలు పెరగడం ద్వారా వ్యాపారులకు మాత్రమే ప్రయోజనం చేకూరింది. పెరిగిన ధర రైతులకు దక్కడం లేదు. గిట్టుబాటు ధర లభించక నష్టపోతున్నారు. ఆకాశాన్ని అంటుతున్న ధరల వల్ల వినియోగదారులపై మోయలేని భారం పడుతోంది. కేంద్రప్రభుత్వం 25 కిలోలలోపు బియ్యం సంచులపై జిఎస్‌టి విధించింది. ఈ నేపథ్యంలో మార్కెట్లో ఎక్కువగా 26 కిలోల బస్తాలను విక్రయిస్తున్నారు. చిన్న కుటుంబాలు గాయత్రి, లలిత తదితర కంపెనీల పది కిలోల సంచులకు కొనుగోలు చేస్తున్నాయి. అదనంగా రూ.35 జిఎస్‌టి చెల్లించాల్సి వస్తోంది.

కుటుంబాలపై భారం


కృష్ణా జిల్లాలో సగటున 3.50 లక్షల కుటుంబాలు సన్నబియ్యం వినియోగిస్తున్నాయి. రేషన్ దుకాణాల్లో ఇస్తున్న బియ్యాన్ని కొందరు దోసెలు, బియ్యపు పిండి వంటకాలకు వినియోగిస్తున్నారు. చుట్టాలొచ్చినప్పుడు లేదా పండగలు పబ్బాలు, ఫంక్షన్లకు మాత్రమే సన్నబియ్యాన్ని సామాన్యులు వాడుతుంటారు. వాటి ధరలు వీరికి అందుబాటులో లేవు. సెప్టెంబర్ మొదటి వారంతో పోలిస్తే పెరిగిన ధరలతో వినియోగదారులపై రూ.1.80 కోట్ల భారం అదనంగా పడింది.

బిపిటి ధాన్యానికి డిమాండ్

కృష్ణా జిల్లా కోడూరు, నాగాయలంక, అవనిగడ్డ, కృత్తివెన్ను, బంటుమిల్లి, పెడన, గూడూరు తదితర మండలాల్లో బిపిటి ఎక్కువ విస్తీర్ణంలో సాగు చేస్తున్నారు. రైతు సేవా కేంద్రాల్లో బిపిటిలను సేకరించడానికి అవకాశం కల్పించలేదు. ఈ తరహా ధాన్యానికి మద్దతు ధర కన్నా ఎక్కువగా ధర పలుకుతుంది. ఖరీఫ్ సీజన్ ప్రారంభానికి ముందు పంట పెట్టుబడి అవసరాలకు ఏప్రిల్, మేల్లో ఎక్కువమంది రైతులు బిపిటి ధాన్యం విక్రయించుకుంటారు. 75 కిలోల బస్తాను వ్యాపారులు సగటున రూ.1800కు కొనుగోలు చేశారు. మార్కెట్ యార్డు గొడౌన్లలో వ్యాపారులు లారీల కొద్దీ నిల్వ ఉంచారు. బిపిటి ధాన్యం నిల్వలు రైతుల దగ్గర పెద్దగా లేవు. తాజాగా బస్తా రూ.2,300కు ధర చేరుకుంది. రైతులకు ఒక్కో బస్తాపై సగటున రూ.500 వరకు నష్టపోయారు.

విశాఖ స్టీల్ ప్రయివేటుపరం కానివ్వం

- వేల కోట్లు నష్టాలు వస్తే ఎవరూ ఆదుకోరు: ముఖ్యమంత్రిచంద్రబాబునాయుడు



అమరావతి : విశాఖ స్టీలు ప్లాంటును ఎట్టి పరిస్థితుల్లో ప్రయివేటుపరం కాకుండా కాపాడుకుంటామని, ఉక్కుఫ్యాక్టరీ రాష్ట్రానికి సెంటిమెంటని, వాజ్‌పేయి హయాంలోనూ తాము అదనపు నిధులు ఇచ్చి ఆదుకున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తెలిపారు. మంగళవారం వెలగపూడి సచివాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన విశాఖ స్టీలుపై మాట్లాడారు. ఇటీవల కేంద్ర ఉక్కుశాఖ మంత్రితో దీనిపై సమావేశం జరిగిందని తెలిపారు. కొంత డబ్బు విడుదల చేసి ప్లాంటును నిర్వహించేం దుకు కేంద్ర స్టీలు మంత్రిత్వశాఖ ముందుకు పోతోందని తెలిపారు. శాశ్వతంగా దాన్ని లాభాల బాట పట్టించు కోవాల్సిన బాధ్యత రాష్ట్రంపై ఉందని, దీన్ని కూడా ఉద్యోగులు, ట్రేడ్ యూనియన్ నాయకులు ఆలోచించాలని సూచించారు. అదే సమయంలో దేశంలో ప్రయివేటు ప్లాంట్లు బాగున్నాయని, మంచి ప్లాంటయిన విశాఖ స్టీలు మాత్రం నష్టాల పాలవుతోందని, ఇలా ఎందుకు జరుగుతుందో యాజమాన్యం ఆలోచించు కోవాలని అన్నారు. ముఖ్యమంత్రిగా తాను కూడా దృష్టి సారిస్తానని పేర్కొన్నారు. అదే సమయంలో వేలకోట్లు నష్టం వస్తే ఎవరో ఒకరు ఆదుకుంటారంటే అది అవివేకమని తెలిపారు. లాభాల బాట పట్టించేందుకు కష్టపడాలని, తెలివి తేటలు ఉపయోగించాలని అన్నారు. "విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు" నినాదాన్ని నిలబెట్టాలంటే అందరిలోనూ మార్పు రావాలని తెలిపారు. ఆ ప్లాంటు రాష్ట్రంలోనే పెద్దదని, ఒక సెంటిమెంటని ముఖ్యమంత్రి అన్నారు. అలాగని ప్రతిరోజూ సెంటిమెంటు అని కూర్చుంటే సహకరించే వారు ఉండరని, ఒకటి, రెండుసార్లు అంటే ఫర్వాలేదని పేర్కొన్నారు. అనునిత్యం అదే మాట్లాడటం కరెక్టు కాదనీ సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ప్లాంటును ప్రయివేటుపరం కాకుండా కాపాడుకునేందుకు సర్వవిధాలా ప్రయత్నిస్తానని పేర్కొన్నారు. గత ఐదేళ్లలో ఒక్కసారి కూడా ప్రయివేటుపరం కాకుండా ఆపాలని కేంద్రాన్ని కోరని వైసిపి నాయకులు ఇప్పుడు రెచ్చగొట్టి శవాల ముందు చలికాచుకునే పని చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్లాంటు రక్షణ కోసం తాను ప్రతిపక్షంలో ఉండగా ఢిల్లీ వెళితూ రావాలని కోరితే ఎవరూ స్పందించలేదని తెలిపారు. ఏమి చెప్పినా ప్రజలు నమ్ముతారనే ఆలోచనతో వైసిపి నాయకులు ఉన్నారని, అటువంటి రోజులు పోయాయని తెలిపారు. మొన్నటి వరకూ అధికారంలో ఉండి ప్రజలను మభ్య పెట్టారని పేర్కొన్నారు. విశాఖపట్నం స్టీలు ప్లాంటును బాధ్యతో ఎలా కాపాడుకోవాలో అలా కాపాడుకుం టామని తెలిపారు. విశాఖ తెలుగుదేశం పార్టీకి ఎన్‌డిఎ కి గట్టి కేంద్రమనీ అన్నారు. అటువంటి చోట్ల ప్లాంటును కాపాడుకోవడం తమ బాధ్యతని వివరించారు.

ఆస్తులు ప్రకటించారు... కానీ డిక్లరేషన్లు లేవు

- 'స్వచ్ఛందం' అనే వెసులుబాటే కారణం
- 33 మంది జడ్జిల్లో సమాచారమిచ్చింది 27మందే

న్యూఢిల్లీ : సుప్రీంకోర్టులో ప్రస్తుతం 33 మంది న్యాయమూర్తులు ఉండగా వారిలో 27 మంది తమ ఆస్తులు, అప్పుల వివరాలను ప్రధాన న్యాయమూర్తికి అందజేశారు. ఆస్తుల వివరాలు వెల్లడించిన న్యాయమూర్తుల పేర్లను సుప్రీంకోర్టు అధికారిక వెబ్‌సైటులో విడుదల చేశారు. అయితే వారి డిక్లరేషన్లు మాత్రం అందులో లేవు. సుప్రీంకోర్టు, వివిధ హైకోర్టుల్లో పనిచేస్తున్న న్యాయమూర్తులు తమ ఆస్తులు, అప్పులను విధిగా వెల్లడించేలా ఓ చట్టం తీసుకురావాలని ఏడాది క్రితం సిబ్బంది, ప్రజా ఫిర్యాదులు, న్యాయం-చట్టంపై ఏర్పడిన పార్లమెంటరీ కమిటీ సిఫార్సు చేసింది.

సుప్రీంకోర్టు అధికారిక వెబ్‌సైటును గత నెలలో అప్‌డేట్ చేశారు. అందులో ఆస్తులను వెల్లడించిన న్యాయమూర్తుల సమాచారం ఉంది. కొన్ని నెలల క్రితం వరకూ సుప్రీంకోర్టుకు చెందిన 55 మంది మాజీ న్యాయమూర్తుల డిక్లరేషన్లు పబ్లిక్ డొమైన్‌లో అందుబాటులో ఉన్నాయి. అయితే సిట్టింగ్ న్యాయమూర్తులవి మాత్రం కన్పించలేదు. దీనిపై 'ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్' పత్రిక సుప్రీంకోర్టు అధికారిని సంప్రదించగా వెబ్‌సైటులో ఆగస్టు 7న మార్పులు చేశారని తెలిపారు. 'పదవి నుంచి వైదొలిగిన వారి పేర్లను తొలగించడం జరిగింది. ఎవరైనా న్యాయమూర్తి బాధ్యతలు స్వీకరిస్తే ఆస్తుల డిక్లరేషన్ తీసుకొని దానికి సంబంధించిన రికార్డును సుప్రీంకోర్టు కార్యాలయం నిర్వహిస్తుంది. అయితే వివరాలను ప్రజలకు అందుబాటులో ఉంచడం అనేది పూర్తిగా స్వచ్ఛందంగా జరిగే పని' అని వివరించారు.

ఆస్తులు ప్రకటించింది వీరే

సుప్రీంకోర్టు వెబ్‌సైట్ ప్రకారం ప్రధాన న్యాయమూర్తి డీవై చంద్రచూడ్, న్యాయమూర్తులు సంజీవ్ ఖన్నా, బీఆర్ గవాయ్, సూర్యకాంత్, హృషీకేశ్ రాయ్, అభయ్ ఎస్ ఓకా, విక్రమ్ నాథ్, జేకే మహేశ్వరి, బీవీ నాగరత్న, ఎంఎం సుంద్రేష్, బేలా ఎం త్రివేది, పీఎస్ నరసింహ, సుధాన్షు ధూలియా, జేబీ పార్దివాలా, దీపాంకర్ దత్తా, పంకజ్ మిట్టల్, సంజయ్ కరోల్, సంజయ్ కుమార్, అహ్సనుద్దీన్ అమానుల్లా, మనోజ్ మిశ్రా, అరవింద్ కుమార్, కేవీ విశ్వనాథన్, ఉజ్జల్ భూయాన్, ఎస్.వెంకటనారాయణ భట్టి, అగస్టీన్ జార్జ్ మసీ, సందీప్ మెహతా, ప్రసన్న బలచంద్ర వరాలే తమ ఆస్తులు ప్రకటించారు.

స్వచ్ఛందమే...

2022-24 కాలానికి ఆస్తులు ప్రకటించని న్యాయమూర్తుల వివరాలు అందజేయాలంటూ గతేడాది ఆగస్టు 28న 'ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్' పత్రిక ఆర్‌టీఐ ద్వారా దరఖాస్తు చేసింది. అయితే ఈ సమాచారానికి చట్టం కింద మినహాయింపు ఉన్నదని సమాధానం వచ్చింది. దీనిపై ఫస్ట్ అప్పీలెట్ అథారిటీలో అప్పీలు చేయగా సమాధానం సరిగానే ఉన్నదని రూలింగ్ ఇచ్చింది.

సుప్రీంకోర్టు న్యాయమూర్తులు స్వచ్ఛందంగా తమ ఆస్తుల వివరాలను కోర్టు వెబ్‌సైటులో ప్రకటించవచ్చునని 2009 సెప్టెంబర్ 9న ఫుల్ బెంచ్ రూలింగ్ ఇచ్చింది. దాని ప్రకారం కొందరు న్యాయమూర్తులు స్వచ్ఛందంగా తమ ఆస్తుల వివరాలను వెబ్‌సైటులో ఉంచారు. అయితే 2018 మార్చి 31 తర్వాత ఈ సంప్రదాయానికి స్వస్తి చెప్పారు.

సుప్రీంకోర్టు ఏం చెప్పింది?

ఎంపీలు, ఎమ్మెల్యేలు, అఖిల భారత సర్వీసు అధికారులు, సుప్రీంకోర్టు-హైకోర్టుల న్యాయమూర్తులు తమ ఆస్తులను విధిగా బహిర్గతం చేయాలని గతేడాది డిసెంబర్ 11న బీజేపీ ఎంపీ, పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ చైర్మన్ దివంగత సుశీల్ కుమార్ మోడీ చెప్పారు. 2019 నవంబర్ 13న సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం ఇచ్చిన తీర్పును ఇక్కడ ప్రస్తావించాల్సి ఉంది.

జస్టిస్ రంజన్ గొగోయ్ నేతృత్వంలోని ఆ బెంచ్‌లో ఎన్‌వీ రమణ, డీవై చంద్రచూడ్, దీపక్ గుప్తా, సంజయ్ ఖన్నా సభ్యులు. 'ఆర్‌టీఐ చట్టం ప్రకారం భారత ప్రధాన న్యాయమూర్తి కార్యాలయం పబ్లిక్ అథారిటీ, న్యాయ వ్యవస్థ సమర్థవంతంగా పనిచేయడానికి ఆ కార్యాలయాన్ని ఓ సాధనంగా ఉపయోగించుకోవడాన్ని అనుమతించకూడదు' అని సుప్రీంకోర్టు బెంచ్ స్పష్టం చేసింది.

హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో 1,031 మంది పోటీ

చండీగఢ్ : అక్టోబర్ 5న జరిగే హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో మొత్తం 1,031 మంది అభ్యర్థులు పోటీలో నిలిచారు. ఈ ఎన్నికల కోసం మొత్తం 1,559 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. అయితే పరిశీలన తరువాత వీటిలో 1,221 మంది నామినేషన్లు మాత్రమే చెల్లుబాటు అవుతాయని అధికారులు గుర్తించారు. అయితే సోమవారం ఉపసంహరణ గడువు పూర్తయ్యే నాటికి వీరిలో 190 మంది తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. హర్యానాలో ఈ నెల 5 నుంచి 12 వరకూ నామినేషన్లు దాఖలు చేయడానికి గడువు ఉండగా, 13వ తేదీన నామినేషన్లు పరిశీలించారు.